విరోధి - ఆశ్వయుజ విషయావళి సంపుటము - 8
సంచిక - 4,5

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౫. | చెన్నపురి: వికారి సంవత్సర ఆశ్వయుజ, కార్తిక మాసములు. | సంచిక 4, 5.

A PRAYER ADAPTED FROM "THE UNIVERSAL PRAYER" OF ALEXANDER POPE.

చ. తన నిరవద్యశుద్ధపరతత్త్వముగా నెఱుఁగంగలేనియీ
మనుజులవేఱుభాషలక్రమంబున నందఱ కన్నిరూపులై
చనుచు ననేకనామముల సర్వజనార్చ్యుల నందుచుండు నీ
యనుపమదివ్యతేజము ననార్నిశము న్మదిలోఁ దలంచెదన్. 1.

క. ఏయేవ్యాపారములు వి । ధేయము లని యంతరాత్మ దెల్పెడునో నా
కాయావ్యాపారంబులఁ । జేయఁగ నాసక్తి గలుగఁజేయవె దేవా. 2.

క. ఏయేకార్యంబుల న । న్యాయము లని తెల్పు నామనస్సాక్షి కరం
బాయాకార్యంబులఁ గడు । హేయం బని త్రోచిపుచ్చ నిచ్ఛ నొసఁగవే. 3.

క. నయవర్తఁ జరించెనే । నియుఁ దత్సన్మార్గమునసె నిశ్చలముగ న
న్నియ్యనుగ్రహించి నా క । క్షయపదవిం బ్రీతి మెయిఁ బ్రసాదింపఁగదే. 4.

క. నయపథము దప్పిచని దు । ర్ణయపరతఁ జరింతు నేని నా కది తొలఁగన్
దయసేసి నన్నుఁ బ్రీతి ని । రయముం బొరయంగ నీక రక్షింపఁగదే. 5.

తే. గీ. సంపదలుగల్గుతఱి నతిశయముదములఁ । గష్టములుగల్గునెడ నసంతుష్టిఖేద
ములను మామకహృదయంబు గలఁతనొంద । నీక బ్రోవఁగదే జగదేకవంద్య. 6.

క. పరులకుఁ గష్టము లొదవిన । దురటిల్లుచు నుండి సుఖము దోడ్పడు వెనుకం
బరమామోదము నొందెడు । పరహితమతి యొసఁగి నన్నుఁ బాలింపఁగదే. 7.

క. ఒరు లేమిచేసిన పగఁ । బొరపెడు నామనను వాని బుద్ధిఁ దెలిసి నే
నొరులకుఁ జేయకయుండం । బరఁగెడివివేక మొసఁగి పాలింపు దయన్. 8.

తే. గీ. పొట్టకై యనుదినమును బట్టెడన్న। మాత్మకును శాంతినొసఁగఁగ నాసపడుదు;
లాఁతికోర్కులఁ గల్గెడులాభనష్ట।ములను నీవయొసంగుదు; తెలఁప జేసు. 9.

A HYMN.

చ. సకలచరాచరాత్మకవిశాలజగద్రచనాద్భుతక్రియా
ప్రకటితశిల్పచాతురికిఁ బాత్ర మగారము విశ్వమే నిర
ర్థకములు సర్వకర్తకు ధర న్నరకల్పితదేవమందిర
ప్రకరము లన్నబుద్ధి మదిఁ బాదుకొనం దయసేయు మీశ్వరా! 1.

ఉ. నీలనభం బుడుప్రకరనిర్మలదీపసహస్రశోభితం
బాలయ మెన్న నీకు మఘవాశ్మవినిర్మిత మింద్రనీలశో
భాలలితామలాంబుధరపంక్తి తిరస్కరిణీచయంబు శం
పాలతికాళి తోరణపుఁబాళి మహీస్థలి పాదపీఠమున్. 2.

చ. అనుదినము న్వసుంధర సమర్హగతి న్ఫలపుష్పసంతతు
ల్గనరఁగ నిచ్చి నిచ్చలును దావకపావనపాదపంకజా
ర్చన మొనరించు కాలములు చాటెడు నీమహిమాదు లెల్ల నీ
యనుచరవర్గ మీపృథివియాదిగఁ గల్గినపంచభూతముల్. 3.

ఉ. ఏ నెటుగాంతు నేపగిది నేర్పడఁగ న్వినుతింతు నిన్నవా
ఙ్మానసగోచరుం బరము మానిదురాసదు నిత్యు నవ్యయున్
ఈనిఖిలప్రపంచమున నెయ్యెడఁజూచిన నీవిలాసము
ల్గానఁగ నౌనె కాని మఱి కానఁగ నేరను నిన్ను నెమ్మెయిన్. 4.

చ. వితతనభోంతరాళములు వేయియుగంబులు సొచ్చి చూడ నీ
యతులితనైజరూపలవమైన గ్రహింపఁగ నేర్చుటెట్లు శా
శ్వతుఁడ వనాదిమధ్యుఁడవు శక్యమె నిస్గుణకాలభాగని
శ్చితుఁగ నెఱుంగ నెవ్విధము శేముషిఁ గల్గినయట్టివానికిన్. 5.

ఉ. కావున దేవ నిన్నెఱుఁగఁగల్గుటకుం దగుసాధనంబులన్
నీవ యొసంగఁగావలయు నెమ్మి ననుగ్రహముంచి నాపయిం
గేవలమూఢుఁడ న్జడుఁడఁ గిల్బిషమగ్నుఁడ నిన్ను వేఁడెదం
గావుము కావు మోవరద కావు మనాథు నను న్దయానిధీ, 6.

Science Paper Series No. 13.
Land Drainage
పొలములకు మురుగు పోఁగొట్టవలసిన యావశ్యకము.

పొలములలోనుండి మురుగునీటిని బయటికి పోఁగొట్టినంగాని పంటలు బాగుగ పండఁజేరవు. పొలములలో నీరు నిలిచియుంచినపు డానీరు లోపల కింకి భూమి నంతయు సారవంతముగఁ జేయునని కొందరనుకొనియెదరు కాని యట్లు సంభవించుట దుర్లభము. ఏమాత్రముగాని నీరు నిలిచినపుడా భూభాగము నందలిరంధ్రములు కప్పఁబడి వర్షపు నీటినిలోపలఁ జొరనియ్యవు. ఇంతియగాక యది నిలిచిననీ రగుటచే భూభాగమునకు దానివలన ననేక కష్టములు సంభవించుచుండును. ఇట్లుగాక మురుగు నీరు లేక ఆరియుండుభూములలోనికి వర్షపునీరు అతి సూక్ష్మముగ ప్రవేశించి లోతట్టు భాగములనుగూడఁ దడిపి పొలములకు సారమును పుట్టించును.

నిలకనీటివలన పైభాగము ఉష్ణమును బోఁగొట్టుకొని శీతలమును చెందుచుండును. పయినున్న నీరు ఎల్లపుడును ఆవిరిగా మారుచుండుటచేత నది యాభూమి యొక్క యుష్ణమును గ్రహించుట తటస్థించును. అందువలన విరివిగ నీరునిలిచిన స్థలములలో భూమివేడిమి విస్తారముగ తగ్గుచునే యుండును. ఇది పంటల కొకగొప్ప యనర్థకము.

నీటి (Water is a bad conductor of heat)గుండ నుష్ణము త్వరలో ప్రసరించదు కావున సూర్యరశ్మివలన కలుగువేఁడిమిని పొలములు పొందఁజేరవు. ఈనీటివలన నున్నయుష్ణము పోవుటయేగాక పయినుండి యుష్ణముగూడ వచ్చుటకు వీలులేకున్నది. ఇదియుఁగూడ పంటల కనర్థకమే.

ఇదియునుంగాక నీరు చాలకాలమువరకు భూమిపై నిలిచినచో భూభాగమునకు సారముగూడ తగ్గుచున్నది. భూమియందు కాయగూర లభివృద్ధిచెందుటకు వీలగు ద్రవ్యవిశేషము లుండియుండును. వీనిని తగినట్లు కాపాడి యితరసాధనములచే వృద్ధిపొందించినంగాని పంటలుబాగుగ పండుచుండవు. నీరు నిలిచిన భూములలో నీద్రవ్యములు వృద్ధిపొందక పోవుట యటుండఁగా నవి నష్టమగుటగూడ తటస్థించును. ఈద్రవ్యవిశేషములు నిలిచిననీటిలో మిశ్రమమయి నీటిలో కలిసినపంచదారవలె నానీటిని నాశ్రయించి యుండును. కనుక నే యట్టినిలకడనీ రెప్పుడయిన భూమినుండి వెడలిపోయినప్పుడు యట్టిద్రవ్యవిశేషములుగూడ భూమినుండి యంతర్ధాన మగుచుండును. ఇందువలనఁ గూడ నిలుకడనీరు నష్టమును గలుగఁజేయునట్లు స్పష్టమగుచున్నది.

మురుగునీరు పోవుటకు సాధనము లేర్పరచినచో ననేకలాభములు కలుగుచున్నవి. వర్షపునీరు మిక్కిలి యుష్ణముగ నుండుటచే అది దానికంటె చల్లగ నుండు భూమిపైఁ బడినపుడు మొక్కలు మొదలగువానికి బలమును కలుగఁజేయును. మురుగు

లేకుండినపొలములలో వర్షపునీరు లోభాగములకుఁ ద్వరలోఁ బ్రవేశించి తాను వాయువులోనుండి గ్రహించి తీసికొనివచ్చిన కొన్నిద్రవ్యవిశేషముల నట్టిభూమికిచ్చుచుండును. ఇందులో ముఖ్యమయినవి (1) అంగారక్షారవాయువు (Carbon dioxide) (2) నవాసారము (Ammonia) (2) సూరేకారపుధృతి (Nitric acid) అయియున్నవి. ఈద్రవ్యవిశేషముల బలముచే లోనికి చొచ్చిననీరు భూమియందుండు పారవంత మగుద్రవ్యవిశేషములతోఁ గలసి మొలకలు మొదలగువానికి నాహారమును గల్పించుచుండును. వాననీటితో వచ్చి భూమియందు ప్రవేశించిన యాద్రవ్యవిశేషములు తమ మహిమచే భూమియందు పారజనకము (Nitrogen) నభివృద్ధి పొందించి పొలములను ఫలవంతములుగఁ జేయును.

నీటిలో మునిఁగియుండు బాడవనేలలు వేసవికాలమునందైనఁ బగులుట తటస్థించును. ఎండిననేల వేసవికాలమున విరివిగలిగినట్టి బీటలుగఁ దీసి బిగిసియుండును. ఇందువలన వర్షించినతోడనే భూమియందున్నరంధ్రము లన్నియు నీటిని నాలుగయిదడుగులలోతువరకు కూడ తీసికొనిపోవుట తటస్థించుచుండును. కనుకనే యట్టి భూములు వర్షజలమువలన లాభములు మెండుగ పొందుచున్నవి. లోనికి పోయిన వర్షజలము భూమి నంతయు తడిపి పిండిచేసి సస్యప్రారంభమునకు దానిని సిద్ధముగ చేయును. వర్షమువలన గరువుభూములలో నిట్టిలాభములు కలుగుచుండినను బాడవనేల లెంతమాత్రమును బాగుపడుచుండినటులఁ గావము.

వర్షపునీటివెంబడినే గరువుభూముల లోనికి రంధ్రములగుండ వాయువు ప్రవేశించుచున్నది. ఒక చదరపు టంగుళముపై 15 పౌనుల (15 Lbs) బరువుతో నణచఁగల యీవాయుశక్తి నీరువెళ్ళిన వెనుక భూమియందుండురంధ్రములగుండ సూక్ష్మముగఁ బ్రవేశించును. వాయువులో నున్నప్రాణవాయువు (Oxygen) భూమియందణగియుండునట్టియు హానికరమైనట్టియు పదార్థములను రూపుమాపి మొలకల యభివృద్ధి కనుగుణ్య మగుబొగ్గుపులుసువాయువు నవాసారము మొదలగు పారవంతద్రవ్యములను కలుగఁజేయును. ఈబొగ్గుపులుసువాయువు భూమియందుండుద్రవ్యములను మార్చి యాభూమిని సేవ్యయోగ్యమైనదానిగ నేర్పరచును. గరువుభూములలో సాధారణముగ నినుపత్రుప్పు (Iron oxide) కలసియుండును. గరువు భూములలోనికి వాయువు చొచ్చినపుడు దానిలో నుండుప్రాణవాయువు ఇనుపత్రుప్పులో నున్న ప్రాణవాయువు నభివృద్ధి పరచును. ఈద్రవ్యమువలన పొలమునకు వలయునపుడెల్ల ప్రాణవాయువు దొరకుటయు అందువలన శాకము లభివృద్ధియగుటయు తటస్థించును.

ఇంతవరకును భూములకు నిలకడనీటిని లేకుండచేసి వానిని గరువుభూము

లంగ మార్చినచోఁ గలుగులాభములను శాస్త్రరీతిని చర్చించితిమి. ఇఁకముందు స్వానుభవములలో వానివలనఁ గలుగులాభములను గొలఁదిగ వివరించెదము.

మురుగుపోవుటకు తగుసాధనముల నేర్పరచినపుడు భూములకు లాభము కలుగుచున్నది. ఉత్తరదేశములయం దిట్టిసాధనములవలన పంటలు త్వరగ పండుటయే గాక పూర్ణఫలము నిచ్చుటకూడ తటస్థించు చుండును. ఇట్టిపొలములలోని గోధుమసస్యములు ఎట్టిజాడ్యములకుఁ గాని లోఁబడక ప్రశస్తము లయినసరకులను జనులకు కల్పించు చుండును. ఇట్టిభూములలో ఒకవిధ మయినపంటయే గాక రాగి, జొన్న, గోధుమమొదలగు ధాన్యాదులను పండించుచున్నారు. ఈభూములను దున్నుట కూడ అతిసులభము. ఇట్టివానికి ఏమాత్రము మంచి గట్టించినను విస్తరించి మేలు కలుగు చుండును, కాని బాడవభూముల కిందలిలాభములలో నొక్కటియైన కలుగుచుండుట లేదు. ఇందువలన మురుగునీటిని పోఁగొట్టి భూమిని కొంత ఆరఁబెట్టి సేద్యముచేయు వాఁడే మిక్కిలి ప్రాజ్ఞుఁడని చెప్పుట కింతయును సందియములేదు. అట్లు చేసినంగాని వర్షజలమువలనను దున్నుట మొదలయిన యితరవ్యవసాయపుపనులవలనను ప్రయోజనము కలుగ నేరదు.

SCIENCE SERIES.

PLANTS.—వృక్షశాస్త్రము.

(INTRODUCTORY. అవతారిక.)

ప్రపంచమునందు వివిధములగు వృక్షజాతు లేరీతి నుత్పత్తియగుచున్నవో, ఉత్పత్తియయినవెనుక నవి ఎవ్విధంబున వృద్ధినొందుచున్నవో, ఆయావిషయముల గూర్చి క్లుప్తముగ నిందు వివరించుచున్నాము.

వృక్షములు జీవకోటిలోనివి. స్త్రీపురుష సంయోగమువలన నరు లెట్లు జన్మించు చుందురో యట్లనే స్త్రీపురుషవృక్షసంయోగమువలనఁ గలుగు విత్తులమూలమున నవియును గలుగుచుండును. మనవలెనె యవియు నాహారమును భుజించుచుండును. మన కుండినటులనె వానికిని నోళ్లును ఆహారకోశములును ఉండియున్నవి. ఆకులను నట్టినోళ్లచే వాయువునం దెల్లపుడును నిండియున్న యంగారక్షారవాయువు (Carbanic acid) ను వృక్షములు భుజించుచు వాయాకులయందుండు పెదవులచే అంగారక్షార వాయువును భుజించి యందలి బొగ్గుసారమును(Carbon) గ్రహించుచు ప్రాణవాయువును వదలుచుండును. మనవలెనె యవియును నీటిని త్రావి దప్పిని దీర్చుకొనుచుం

దును. భూమిలో నున్ననీటిని వృక్షములు తమ వ్రేళ్లలోనుండు నాళములగుండ గ్రహించి తమతమ శరీరములందంతట ప్రసరింపఁజేయుచుండును.

మనవలెనే వృక్షజాతులును వివాహసంబంధముల నేర్పరచికొని కుటుంబవృద్ధిని చేయుచుండును. వృక్షములలో స్త్రీపురుష భేదములు కలవు. స్త్రీపురుష జాతులు వేరువేరుగ నుండక ఒకకొమ్మయందే కలసి యుండును. ఒకానొకప్పుడు ఒక పుష్పమునందే యిట్టిభేదములు కలిగియుండుట తటస్థించును. వృక్షములకు పుష్పములు పునరుత్పత్తిస్థానములు(Reproductive parts). ఇక్కడనే విత్తులుద్భవిల్లి పండుచుండును. ఈపండినగింజలను బట్టి ఆయాజాతుల వృక్షములు శాశ్వతముగ భూమిపయి ప్రబలుచుండును. వృక్షములు జంతువులవలెఁ గాక పుట్టినచోటనే నిలిచియుండును. ఇందుమూలమున స్త్రీజాతులు పురుషజాతులకొఱకును పురుషజాతులు స్త్రీజాతులకొఱకును ఒకచోటినుండి మఱియొకచోటికిఁ బోవుటకు వీలు లేదు. అయినను స్త్రీజాతివృక్షములయొక్క పువ్వులయందుండు గర్భకేసరములకు (Pistil) పురుషజాతివృక్షముల పుష్పములయందుండు పుప్పొడిని (Pollen) వాయువు తీసికొని వచ్చును. ఒకప్పుడు యీపనినే క్రిమికీటకాదులు చేయుచుండును. పుష్పములయందుండు మధురద్రవమును గ్రహించుటకు వచ్చుజంతుజాలము స్త్రీపురుషజాతివృక్షముల కిట్టి సంయోగమును సంకల్పించుచుండును. ఇట్టిసంయోగానంతరము స్త్రీజాతిపుష్పములు సారవంతము లయి గర్భములు ధరించి విత్తులను కాలక్రమమున కలుగఁజేయును. ఈ విత్తులు పుష్పములనుండి గాలిచే ఒకచోటినుండి మఱియొకచోటికి మోసికొనిపోఁబడుటచేఁగాని, పుష్పములయందుండుమధురసమును గ్రహించుటకు వచ్చి యితరజంతువులీగింజలను వివిధస్థలములకుఁ గొనిపోవుటచేఁగాని తిరుగ భూమియందాజాతివృక్షములు పెరుగుచున్నవి.

వృక్షములలో ననేకభేదములు కలవు. వానివాని వృద్ధిభేదములనుబట్టి కొన్ని గొప్పజాతులును, కొన్ని కొద్దిజాతులును, మఱికొన్ని యల్పజీవులును, ఇంకను కొన్ని శాశ్వతజీవులును, కొన్ని భూమిపయి పెరుగునవియును, కొన్ని జలమునందుండునవియును, ఇట్లు వృక్షము లనేకవిధముల నుండియున్నవి. వృక్షజాతులలో భేదము లెట్లుగలుగుచున్నవో పలువిధము లైనవృక్షములు ఏరీతి నభివృద్ధి చెందుచున్నవో ఇంకను వీనిలో నితరభేదము లెట్లు కలుగుచున్నవో యీయంశములఁగూర్చి సమగ్రముగా నిఁకమీఁదట వ్రాయఁబోవు పాఠములలో చెప్ప నైయున్నాము.

37. ఈవిషయమును ముగింపకపూర్వము దీనిముఖ్యాంశములను గొన్నిటిని జర్చింప నగును. ఈసంస్థానము స్థాపించుట కనుకూల మయినవిషయములను గురించి వ్రాయఁబడును. ఉత్తరమున, ఢిల్లీపాదుషా అయినపిచ్చిమహమ్మదుటొగ్లాకు దుష్ప్రభుత్వమునంజేసి మాళవ, ఘూర్జర, ఖాందేషు రాజ్యములు స్వాతంత్ర్యము వహించుట యీరాజోత్పత్తికి మిగుల సహకారి కారణము. దక్షిణమునఁ గూడ నిరాతంకముగా నుండెను. దీనియంకురమును పెకలింప సమర్థ మయినభామినీరాజ్యము కూడ శైశవావస్థలో నుండెను. కాన నసమర్థ మయినయితరదేశములందుకూడ పరస్పర కలహము లుండుటంబట్టి యిది మొలకెత్తుటకు వీలిచ్చెను. భామినీరాజ్యము 15వ శతాబ్దాంతమునందు నశించి, తత్స్థానంబున బీజపురము, గోలకొండ, బెరారు, బీదరు, అహమదునగరము, అను నయిదు సంస్థానములుఁగ, పున రుద్భవింపఁగా నీయయిదు కలసి విజయనగరము నుక్కుమాడ్చి యుండనోపు. కాని వారిలో నైకమత్యము లేమింజేసి చాలకాలమువరకు బాటియిచ్చుకొనసాగక పోయెను. ఈసందు కనుపెట్టి యోచనపరులును దూరదృష్టులును, సమర్థులును, నగు విజయనగరాధీశులు తమరాజ్యమునుజాల వ్యాపింపఁజేసి తమప్రాభవమును బలపర్చుకొనిరి.

38. ప్రప్రథమమునసుండి విజయనగరపుహిందూరాజులకుఁ దురకసుల్తానులకు రాజ్యాతిశయముంగూర్చి కలహములు కలుగుచునె యున్నవి తుదకు హిందువులోడిపోయినను దాదాపుగా (300) మున్నూరేండ్లవరకు అట్టిదురవస్థ వారికి రానందున హిందూమతాచారములు, దేవబ్రాహ్మణాదాయములు వృద్ధి నొందెను. విజయనగర సంస్థానమే తురకలప్రాభవము నడ్డగింపక పోయినచో నీదక్షిణహిందూస్థాన చరిత్రము మారియుండెడిని. విజయనగరసంస్థానమే లేనియెడల హిందూమతాచార ప్రత్యభిజ్ఞ లెంతమాత్ర ముండ నేరనవి చెప్పుట యతిశయోక్తి కాదు. ఒకచేత ఖురానును మరియొకచేత ఖడ్గమును వహించి యుత్తరహిందూస్థానమును వ్యాపించినతురుష్కప్రభువులు దక్షిణదేశమునకుఁ గూడ రాజు లయినచో జితులయినవారు తమప్రాణము నయినను లేక మతము నయినను త్యజింపవలసి యుండెను. దక్షిణహిందూస్థానము నలంకరించుచు, నానాటను హెచ్చున్నతను బొందుచుండెడిదివ్యమహాస్థలము లీవరకే స్వరూపనాశనమును నొందియుండెడిని. సంస్కృతద్రవిడభాషలలో మతవిషయమయిన భాష్యవ్యాఖ్యానములు, శాస్త్రసాహిత్యగ్రంథములు, ఇతర విద్యాగోష్ఠి, మతాచారవ్యాపనములు లేకుండెడిని. దక్షిణహిందూదేశములో నుండెడు సంస్థానముల ముఖ్యముగా మైసూరుయొక్క ప్రస్తుత స్వాతంత్ర్యము చింత్యమై యుండనోపు. విజయనగరప్రాభవమే లేనిచో దక్షిణహిందూస్థాన మిప్పటివలె నుండ నేరదు.

సన్నిహితు లయినట్టి బలవంతు లయినతురుష్కులవశముగాక కొంతకాలమయినను,

ఉండుటకు విజయనగరసంస్థానీకులజనసమ్మతప్రభుత్వము, అభ్యుదయము కారణములు.

39. ప్రతిప్రభువు ప్రజలసౌఖ్యముకొఱకు, ఎడతెగక పాటుపడుటచేతను, ఆప్రభువులలోని గొప్పవారలను కొందఱు మతదురభిమానము లేక సర్వమతస్థులను సమముగా చూచుటచేతను, ఆరాజులు ప్రజారంజకులును జనసమ్మతులును నయిరి. వివిధ మతాచారములకుఁ బరస్పరవైషమ్యము లేక ఆనుకూల్యము కలిగింప వలెనని చేసిన యీప్రభువుల విశ్వప్రయత్నములు మాత్రము నిష్ఫల మయ్యెను. కాని ప్రజ లేమతస్థు లయినను ఏకచ్ఛత్రప్రభువయిన యొకరాజు యేలుబడికి లోనగువా రగుటంజేసి వారివారి యిష్టదైవమును స్వేచ్ఛతోఁ గొలుచుచు, నొకరినొకరి నిబ్బంది పెట్టక స్నేహముతో నుండిరి.

40. విజయనగరప్రాభవమునకు రెండవ కారణ మైహికాభ్యుదయము. అందులకు మూలకారణము వ్యవసాయముయొక్కయు, స్వదేశవర్తకముయొక్కయు, ఇతరదేశములతోడి వ్యాపారములయొక్కయు, వృద్ధియెగద. పదునేను పదునాఱు శతాబ్దములలో మనదేశమును జూడవచ్చిన వివిధయాత్రికులు వ్రాసినవానిని జూడఁగా విజయనగరపుసంస్థానమునకు పశ్చిమసముద్రపుటొడ్డున గొప్ప రేవుపట్టణము లున్నటుల గనుపడు. ఢిల్లీ బాదుషా యయిన మొగలాయీ ప్రభువుల సర్వోత్కృష్టదశలోఁ గూడ వారికి నిట్టిభాగ్యము లే కుండెను. దేశమంతట సిరి, సంపద, కలహాభావము, ఉండుటంజేసి జనులకు తృప్తి, సౌఖ్యము, ఉండెను కాని ప్రజలకు ప్రభువులకు, ప్రాణభయ రాహిత్యము, స్వాస్థ్యవృద్ధికాఁగాఁ జురుకుతనము, ఆందోళనము సహజముగఁ దగ్గి, బద్ధకము, సుఖేచ్ఛ బలిసెను. అందువలనఁ బ్రజలకు బలము న్యాయము తగ్గి రానురాను, మెల్లమెల్లన రాజ్యపటిమయుఁ దగ్గెను. ఈసౌఖ్యకాలములోనే దేశభాషాభివృద్ధి యయ్యెను. కృష్ణరాయనికాలములో నాంధ్రభాష వృద్ధియగుటంజేసి యతనిని, ఆంధ్రభోజుఁ డనందగు. ఇతని సాహాయ్యముచే పాండిత్యము కవిత్వము ప్రబలిప్రబలి యుద్ధవిజ్ఞానము కొంతవరకు తగ్గెను. తిరిగి నేర్చుకొను నావశ్యకత గలుగువరకు ననమర్థత హెచ్చయ్యెను. చుట్టుపట్ల నున్న తురకరాజులు మతాంతరులయిన సన్నిహితహిందూప్రభువులు నవ్వునటులఁ దమలోఁ దాము పోరాడి పోరాడి తుదకుఁ గన్నువిచ్చి తమపిచ్చి తెలిసికొని, అందఱు కలిసి తటాలున నొక్కమాటుగా విజయనగరముపై దండెత్తి వచ్చిరి. అదివరకే యాంతరబాహ్యములఁగూడఁ గృశించుచు నచ్చి జీర్ణావస్థ నొందినహిందూసంస్థానము వారికి సులభముగఁ బట్టుపడెను. వారియుద్యమము క్రీ.శ. 1565వ సంవత్సరములో తేలకోటయుద్ధమున నీడేరెను. విజయనగరభాస్కరుఁ డస్తమించెను. సంఘే శక్తిః కలౌయుగే అను న్యాయము దార్ష్టాంతీకృతమయ్యెను.

నారాయణ దేవరకొరి. వావిలాల వేంకటశివావధాని. బీ.ఏ.

అశోకమహారాజు, భోజ విక్రమార్కాది చక్రవర్తులు, అక్బరుబాదుషా మొదలైన ప్రజాపూజ్యు లగురాజులరాజ్యములోను గూడ మంత్రులును, అధికారులును, ఉండిరి; గనుక వారికీర్తికి భంగము గలుగునా యేమి? వారి రాజ్యములో జరిగినసత్కృత్యముల శ్రేయస్సంతయు వారి యుద్యోగస్థులకేనా! రామ యుధిష్ఠిరు లెన్నఁడును, స్వయముగా కాఁపువానివద్ద నుండి కిస్తు వసూలు చేయలేదని యందఱును వారి యశోకీర్తనము నేటినుండి యాపవలెనా? ఇట్లు స్త్రీలకీర్తిని మలినము చేయవలయునని ప్రతిపక్షులు చెప్పినయుక్తి, నిజ మని యొప్పుకొనినయెడల సకలపురుషపుంగవులయొక్క కీర్తికి నాశము గలుగుచున్నది. కనుక నిది కువాదమనియు లేక వితండావాదమనియుఁ జెప్పవలసి యున్నది. ఇట్లు వాదించెడివారికి రాజ్యముచేయుట యన నేమో తెలియదనియే చెప్పవలయును. రాజ్యముయొక్క ప్రతిసంగతి స్వయముగాఁ జేయుట రాజుపని కాదు. ఇటులఁ జేయుటయు నసంభవమే. రాజులు మంత్రులనెడి నేత్రముల సకలరాజ్యమును చూచుచుండవలయును. కనుక యోగ్యులైనమంత్రుల నేర్పఱచుటయు, తగిన యుద్యోగస్థులను గుర్తెఱింగి వారిని ప్రోత్సాహపఱచి, వారిచే యోగ్యమైనపనులను జేయించుకొనుటయే యోగ్యముగా రాజ్యశకటము నడుపుట. ఈసంగతి ప్రతిపక్షు లెట్లుమఱచెదరో తెలియ కున్నది. బుద్ధిమంతు లైనట్టియు, రాజకార్యధురంధరు లైనట్టియు, ప్రజాహితదక్షు లైనట్టియు సేవకులనుపరీక్షించి, వారినేమంత్రులఁగాను, గొప్పగొప్ప యధికారులఁగాను, నియమించి, అయోగ్యులను దీసివేయుట సద్రాజలక్షణము. ఇంతచేసిన రాజు స్వయముగా రాజ్యములోనిపనులను జేయవక్కఱలేదు. సుసేవకుల మంచియాలోచనలను వినునంతబుద్ధి యాతని కుండినఁ జాలును. అతఁడు నియమించిన సేవకగణము రాజ్య హితముకొఱకై చేసెడి సత్కృత్యముల యశస్సంతయు నతనిదే. ఇటులనే రాజ్యము చేసెడి స్త్రీలవిషయమై చెప్పవచ్చును. రాజ్యములోని మంచి యధికారులు పురుషు లైనప్పటికిని, వీరికి నధికార మిచ్చుటయందుఁ జూపినగుణగ్రాహకత్వము రాణిగారిదే గనుక, ఆమెరాజ్యమునందుఁ గలిగిన దేశోన్నతివలనఁ గలుగుకీర్తికి నామెయే సర్వథాపాత్రురాలు. ఈసంగతి లక్ష్మీబాయిగారి చరిత్రమువలన స్పష్టమగును. ఆమెరాజ్యమునందుఁ బ్రజల కేలసౌఖ్యము గలిగెను? ఈ ప్రశ్నకు మాప్రతిపక్షులు, మెకాలే మొదలైన పురుషుల యత్నములచే సౌఖ్యము గలిగెనుగాని రాణిగారియత్నముచేతఁ గలుగలేదు, అని జవాబుచెప్పెదరు. ఇందుపై నీపురుషులు రాణిగారిమాఱు రాజ్యము చేయునప్పు డేలలేకపోయిరి యని యడిగెదము. ఇందుకు, ఆయన యిట్టి మంచియధికారులను నేర్పఱచక, అయోగ్యులైనవారిని అధికారులనుగా నేర్పఱిచెనని చెప్పవలసి వచ్చును. అనఁగా, వీరు యోగ్యు లైనసేవకులు,

వీరు అయోగ్యులైనసేవకు లన్న తారతమ్యజ్ఞానము రాణిగారి కుండెను; ఈజ్ఞానము రాణిగారి మామగారికి లేకపోయెను. ఇదే మంచిసింహాసనాధిపతికిని, చెడ్డసింహాసనాధిపతికిని గలభేదము.

కనుక, రాజ్యకార్యములందు స్త్రీలు పురుషులతో సమానమైనసామర్థ్యంబును జూపినారని వెనుకఁ జేసినసిద్ధాంతమే మరల స్థిరపడుచున్నది. నడుమ ప్రతిపక్షులు చేసినపూర్వపక్షము ఖండిత మగుచున్నది. ఇంతవ్రాసి యీమహాసాధ్వీచరిత్రను ముగించుచున్నాను.

శికందరు బేగం.

“సుచింత్యచోక్తం సువిచార్య యత్కృతం।
సుదీర్ఘకాలేపి నయాతి విక్రియాం॥”

(చక్కఁగా యోచించి చెప్పినమాటయు, చక్కఁగా విచారించి చేసినపనియు దీర్ఘకాలమునకును విఫలములు కానేరవు.)

ఇదివఱ కీచరిత్రమాలయందు వర్ణింపఁబడిన ముగ్గురు స్త్రీలు హిందూనారీమణులే గనుక మేము కేవలము హిందూస్త్రీల పక్షపాతుల మని కొందఱనుకొనఁ గలరు. అటులగాక మేము సకలస్త్రీవర్గపక్షపాతుల మని తెలుపుట కిచ్చట నొక యవనస్త్రీచరిత్రమును వ్రాయుచున్నాము.

నర్మదానదికి నుత్తరమున మధ్యహిందూస్థానములో భోపాళ్ మనుసంస్థాన మొకటి కలదు. ఇంగ్లీసర్కారు వారి గ్వాలేరుసంస్థాన మీసంస్థానమున కుత్తరభాగముగా నుండును. ఈసంస్థానముయొక్క వైశాల్యము రమారమి యేడువేలచదరపుమైళ్లుండును. సంవత్సరమున కీసంస్థానముయొక్క యాదాయము ౪౦ లక్షల రూపాయిలు. కథానాయిక యగుశికందరుబేగ మీరాజ్యమునకు రాణిగా నుండెను.

పదియేడవ (౧౭) శతాబ్దముయొక్క యంత్యమునందు ఢిల్లీలో రాజ్యముఁజేసిన యౌరంగజేబుబాదుషహావద్ద సర్దారుగా నున్నదోస్తమహమ్మదను తురుష్కునిచే నీరాజ్యము సంపాదింపఁబడెను. ఈయఫగాణ సర్దారుఁడు, శూరుఁడనియు, సాహసియనియు బుద్ధిమంతుఁడనియు విని యతనికి నౌరంగజేబుబాదషహా మొట్టమొదట సైన్యములో నొక చిన్న యధికార మిచ్చెను. తదనంతర మొకపర్యాయము దోస్తమహమ్మదు సైన్యములోఁగూడ రాజకార్యమునకై మాళవ ప్రాంతమునకుఁ

పోయెను. ఇతని ధైర్యాదిగుణములఁ జూచి, యచ్చట సుబేదా రితనియం దనుగ్రహము గలవాఁడై, బాదుషాగారితోఁ జెప్పి, యితనిని భైరసియాప్రాంతమునకు సుబేదారుగా నేర్పరచెను. అచ్చట నుండు కాలములోఁ దన చాతుర్యమువలనఁ దాను సుబేదారుగా నున్నప్రాంత మంతయుఁ దనచేతికిఁ జిక్కించుకొని, ఔరంగజేబు మరణానంతర మీతఁడు స్వతంత్రరాజై, భోపాళు అనుపట్టణమును తన రాజధానిగా నేర్పరచుకొనెను. కనుక బేగముగారివంశమున కీతఁడు మూలపురుషుఁ డని చెప్పవచ్చును.

దోస్తమహమ్మదఖాన్ ౧౭౨౮వ సంవత్సరమున మృతుఁ డయ్యెను. ఇతనిమరణానంతరము భోపాలురాజ్యమును గురించి యనేకకలహములు జరిగెను. కాని తుదకు సులతానుమహమ్మదు, యారమహమ్మదు, యాసీనమహమ్మదు, హయాతమహమ్మదులు క్రమముగా రాజ్యారూఢు లైరి. వీరిలో నాలుగవాఁ డగునవాబు హయాతుమహమ్మదు ౨౯ సంవత్సరములు రాజ్యము చేసెను. ఇతనిరాజ్యములోనే మరాఠావారితో ననేక ఘోర మైనయుద్ధములు జరిగినవి. ఇతఁడు కాలముచేసిన తరువాత నితనికుమారుఁ డగు గోసమహమ్మదు రాజ్యస్థుఁ డాయెను. ఈగోసుమహమ్మదు పేరుకు రాజుగా నుండినను నితని పినతండ్రికుమారుఁ డగువజీరుమహమ్మదు రాజ్యమును జరుపుచుండెను. ఈవజీరు మహమ్మదు ధైర్యస్థైర్యములు గలపురుషుఁడు గావున నాభోపాలదేశముపైవచ్చినసంకటముల నన్నిటిని నివారించి, దండెత్తి వచ్చినపరరాజుల నోడించి రాజ్యమును రక్షించెను. ఈవజీరుమహమ్మదు ౧౮౧౬వ సంవత్సరమున గతించెను. తరువాత నాయన కుమారుఁ డగునజరుమహమ్మదు రాజాయెను. ఇతఁడుతండ్రివలెనే బహుగుణసంపన్నుఁడై ప్రజలను సుఖపెట్టెను. ఈనవాబు కొమార్తెయే శికందరుబేగం. హిందూదేశపుచరిత్రములో భోపాలబేగ మనిప్రసిద్ధిగాంచిన నారీరత్నమీమెయే. నజరుమహమ్మ దొకదినము తనకొమార్తెను ముద్దాడి యాడించుచుండఁగా, అతని బావమఱఁదియగు, ఎనిమిదిసంవత్సరములవయస్సుగల ఫౌజదారుఖాన్ అచ్చటనే యొకచిన్నతుపాకిఁ దీసికొని యాడుకొనుచుండ నందులోనిగుండు అకస్మాత్తుగా నెగిరి, నవాబునకుఁ దగిలి యతనిని గతప్రాణుని చేసెను!

నజరుమహమ్మదునకుఁ బుత్రు లెవరును లేకపోయిరి; శికందరుబేగ మనుకొమార్తె మాత్ర ముండెను. కాని యామె చిన్నదైనందువలన నీమెకు రాజ్యము కట్టుటకు వీలు లేకపోయెను. అప్పు డచ్చటియధికారు లందఱును కంపనీవారి యనుమతిఁ బుచ్చుకొని, నజరుమహమ్మదుకు నన్నకుమారుఁ డైనమునీరమహమ్మదఖానునకు శికందరబేగమును పెండ్లిచేసి యతనిని నవాబుగాఁ జేయవలయుననియు, వివాహ మగువఱకు నజరుమహమ్మదుభార్య యగుకుదసియాబేగము రాజ్యము చేయవలయుననియు నిర్ణయించిరి. అటు

లనే శికందరు బేగముతల్లియగు కుదషియా బేగము రాజ్యాధికారిణి యాయెను. చేతికి సంపూర్ణముగా సత్తావచ్చినతోడనే యామె చక్కఁగా రాజ్యము చేయసాగెను. రాజ్యసుఖము బహుదినములవఱకు ననుభవింపవలయు నన్నయిచ్ఛ గలదై కుదషియా బేగము తనకొమార్తెకుఁ ద్వరగా వివాహము చేయక పోయెను. త్వరగా వివాహమైన యెడలఁ దనకు రాజ్యము రాఁగలదని, మునీరమహమ్మదుఖాను వివాహోత్సుకుఁడై తనకు వివాహము త్వరగాఁ జేయుమని యత్తఁడు కుదషియా బేగమును పోరసాగెను. ఇందుచే వీ రిద్దఱికి వైరము సంప్రాప్త మాయెను. కాని రాజ్యములోని సామంతులు, ఉద్యోగస్థులు మొదలైనవా రందఱును కుదషియా బేగముపక్షమువారైనందువలన, పూర్వము చేసిననిబంధనను కొట్టివేసి, మునీరుఖానుకు ౧౦౦౦౦ రూపాయ లిచ్చి, వారి తంటా తీర్చి, కుదషియా బేగమే రాజ్యము చేయవచ్చునని నిర్ణయించిరి. మునీరుఖానుకును శికందరు బేగముకును వివాహము చేయవలయు నన్నయేర్పాటు మిఱిఁనతరువాత, జహంగీరనువానితో శికందరు బేగముగారి వివాహముఁ జేయవలయునని నిర్ణయించిరి. ఈ జహంగీరుగూడ శికందరు బేగముయొక్క పెత్తండ్రికుమారుఁడే. ఇచ్చట హిందూచదువరులు మహమ్మదీయులలోఁ గలయొకరూఢిని జ్ఞాపక ముంచుకొనవలయును. మనలో మేనమామకూఁతురుని వివాహ మాడుట సశాస్త్రీయ మైనట్లు, తురకలలోఁ బినతండ్రి పెత్తండ్రుల కొమార్తెలతోఁ బెండ్లియాడుట సశాస్త్రీయము. ఇది మనకు వింతగాఁ గానుపించునుగాని, తురకలలో సామాన్యమైనరూఢి.

కుదశియా బేగము సంపూర్ణముగా రాజ్యలోభగ్రస్త యైనందువలనఁ దనబిడ్డను జహంగిరున కిచ్చి వివాహము చేసెదనని కాలము గడపుచుండెనేగాని, త్వరగా వివాహము చేసినదిగాదు. ఐనను శికందరు బేగము పవరయైనందువలన ౧౮౩౫ వ సంవత్సరమున నామెవివాహము జరిగెను. ఈవివాహసమారంభము బహుగొప్పగా జరగెనఁట. వివాహము జరగినతోడనే జహంగీరు తాను 'నవాబు' అను బిరుదును వహించి, రాజ్యముచేయ యత్నించెను. తన చేతిలోనిరాజ్యసత్తా వదలఁగూడ దని కుదషియా బేగము నిశ్చయించెను. ఇట్లు రాజ్యలోభముచే, అత్తగారును, అల్లుఁడును పరస్పర వైరు లైరి. ఇట్లు కొంత కాలము జరగిన తరువాత, నొకరితో నొకరు యుద్ధముఁ జేయుటకై వా రిద్దఱును సైన్యములను పోగుచేసిరి. కుదశియా బేగమునుబట్టి కారాగృహమునం దుంచుటకై జహంగీరుఖాఁ యత్నించెను. కాని యతనికిఁ జాలునంత స్థైర్యము లేనందువలన నతఁ డీయత్నమునందు విఫలుఁ డయ్యెను. ఇట్టియత్నము జరగినతరువాత బేగముగారు అత్యంతక్రోధాన్వితురాలై, యుద్ధమునకు సన్నద్ధురా లాయెను. ఇద్దఱికిని ఘోరయుద్ధము జరిగి యందు జహంగీరు పరాజితుఁ డయ్యెను. అందువలన నతనికి మూడు

మాసములవఱకు కారాగృహవాసము చేయవలసి వచ్చెను. కాని యింతలో ఇంగ్లీషువారును, మఱికొందఱును, మధ్యస్థులై, ఆయనను విడిపించి, ౧౮౩౭ వ సంవత్సరమున రాజ్యాభిషిక్తుని జేసిరి. కుదశియాబేగముగారికి ౨౦౦౦౦ రూపాయీల స్వతంత్ర జమీన్‌దారి యిచ్చిరి. అప్పటినుండి యామె భోపాలరాజ్యవిషయమైనసంగతుల లోనికి రాఁగూడదని కట్టుదిట్టములు చేసికొనిరి.

జహంగీరు రాజ్యముఁ జేయుటయందు దక్షుఁడు కానందువలన లోకప్రియుఁడు గాకపోయెను. స్వభావమునందు దుష్టుఁడైనందువలన భార్యను తిన్నగాఁ జూడకుండెను. సదా వ్యసనాసక్తుఁడై యున్నందువలన భార్యాభర్తల కనుకూలత లేకపోయెను. సదా కలహములే జరుగుచుండెను. కాని శికందరుబేగం సద్గుణవతిగనుక, ఆదాంపత్య కలహము చాలరోజులవఱకు జరిగినది కాదు. పెనిమిటికి నీతైనంతవఱకు బుద్ధి చెప్పి చూచి లాభము లేదని తెలిసికొని, కలహము లాపుటకొఱకై తల్లివద్దికి వెళ్లి యుండుచు వచ్చెను. జహంగీరుఖాన్ దుర్మార్గుఁడై, యత్యంతవ్యసనాసక్తుఁడైనందువలనఁ దొమ్మిది సంవత్సరములే రాజ్యముచేసి ౧౮౪౪ వ సంవత్సరమున మృతుఁడయ్యెను. ఇతనికి దస్తగీరను దాసీపుత్రుఁ డొకఁ డుండెను. జహంగీరు మృతుఁడయినప్పు డీదాసీపుత్రునకు రాజ్య మియ్యవలసిన దని మృత్యుపత్రమునందు వ్రాసెను. కాని యీమృత్యుపత్రము నెవరును ఒప్పుకొనినవారు కారు. శికందరుబేగమునకు శహాజహా ననుఅల్పవయస్కురా లగుకూఁతు రొకతె యుండెను. ఈమె రాజ్యమున కధికారిణిగనుక నీమె పెద్దదియగువఱకు నీమెపేరిట శికందరుబేగముగారు రాజ్యపరిపాలనము చేయవలయు నని యింగ్లీషువారు నిర్ణయించిరి.

శికందరుబేగం మొదలే బుద్ధికుశలతకై విఖ్యాతిఁ జెందియుండెను. అందులో నింతగొప్పరాజ్యమునకు స్వామిని యైనందువలన నామెకు బుద్ధివికాసముఁ జూపుటకు మఱింత యవకాశము గలిగెను. వర్షోదయమువలన చాతకములకును, క్షీరపానమువలన హంసపక్షులకును, చంద్రోదయమువలన చకోరములకును, అత్యంతానందము గలిగినటుల, శికందరుబేగం రాజ్యాధికారమును వహించఁగానే ప్రజాజనుల కమితప్రమోదము గలిగెను. ఈమె సింహాసనారూఢ కాఁగానే సంస్థానమునందంతటను గొప్పయానందఘోషమునకుఁ బ్రారంభ మాయెను. రాజ్యమునం దనేకోత్సవములు జరిగెను.

ఈమె రాజ్యకార్యధురంధరత్వమును సవిస్తరముగా వర్ణింపఁబూనిన నొకగొప్ప స్వతంత్రగ్రంథ మగును. కనుక నటులచేయక యీమెవిషయమై యొక గ్రంథకారుఁడు సంక్షేపముగా వ్రాసియున్నసంగతులనే యిచ్చట భాషాంతరీకరించి వ్రాసెద

“శికందరుబేగమునకు రాజ్యాధికారము సంప్రాప్తమైనందువలన, ఆమెబుద్ధి ప్రకాశము ప్రసరించుట కత్యంతవిశాలమైనస్థలము దొరకెను. ఆమె కర్తృత్వసామర్థ్యములను గుణించి లోకులకుఁ గలనమ్మకము నిజమని యామె తనకృతితో స్థిరపరచెను. రాజ్యమునకుఁగల ఋణ మంతయు నామె యాఱుసంవత్సరములలోఁ దీర్చివేసెను. గ్రామములు, తహస్సీల్లు నగరాలు మక్తా కిచ్చెడిపూర్వపురీతిఁ దీసివేసి, సొంతముగా గ్రామాధిపతులవద్ద నుండి తానే పన్నులఁ బుచ్చుకొనసాగెను. కొన్నిపదార్థములఁ గొందఱు వ్యాపారులే యమ్మవలయునని గలనిర్బంధములఁ దీసివేసి, ఆపదార్థము లందఱు అమ్మవచ్చు నని యేర్పాటు చేసెను. ఇట్లు వ్యాపారవృద్ధికిఁ దాను ముఖ్యకారణ మాయెను. టంకశాలయొక్క బందోబస్తు సొంతముగా నామె చూచుకొనెను. సంరక్షకభటుల ననేకులఁ గ్రొత్తగా నేర్పరచి, వారు దేశమునకు నష్టము చేయకుండ క్షేమమే చేయునటులె బందోబస్తు చేసెను. ఇట్లు రాజ్యములో ననేకసంస్కరణ లాచరించెను. ఆమె ధైర్యముతో, సతతప్రయత్నముతో, బుద్ధికుశలతతోఁ బ్రజలహితముకొఱకు రాజ్యమునందుఁ జేసినసంస్కరణములు, అనుభవము గలిగినట్టియు, రాజ్యకార్యధురంధరుఁడగునట్టియుఁ బురుషునకుఁగూడ భూషణాస్పదంబులు.” ఈగ్రంథకారుని వాక్యములవలన శికందరుబేగ మెంతరాజధర్మనిపుణ యైనది తేటపడుచున్నది. ఈమెయందుఁ గలముఖ్యగుణము వత్సలత; అనఁగా ప్రజలను వత్సములఁగాఁ జూచుకొని ప్రేమించుట. ఇందువిషయమై భర్తృహరి తననీతిశతకమునం దిట్లు వ్రాసియున్నాఁడు:—

రాజన్ దుధుక్షసి యది క్షితిధేను మేనాం
తేనాద్య వత్స మివ లోకమముం పుషాణ
యస్మింశ్చ సమ్యగనిశం పరితుష్యమాణే।
నానాఫలైః ఫలతి కల్పలతేవ భూమిః. *

ఇట్లు బేగంగారు లోకులయెడ వాత్సల్య ముంచుటవలన, వారు సకలజనులకుఁ బూజ్యులై, పృథ్విని కల్పవృక్షము గావించి, స్వేప్సితఫలములను గైకొనిరి! బేగంగారివలెఁ బ్రజావాత్సల్యమే పరమధర్మమని సకలరాజులు తలంచి, అటుల వర్తించుటకు యత్నించిన పక్షమున, లోకములోనిజను లందఱు సుఖింతురుగదా ! జితశేతలలోని వైర ముడుగునుగదా !

* “తే॥ గీ॥ ధరణిధేనువుఁ బిదుకంగఁ దలఁచితేని
జనులఁ బోషింపు మధిప వత్సములమాడ్కి
జనులు పోషింపఁబడుచుండ జగతి కల్ప
లత తెఱంగున సకలఫలంబు లొసఁగు.”

రాణీగారు తురుష్కురాలైనను, తమరాజ్యములోని హిందూప్రజాజనులను దయతోఁ జూచు చుండిరి. నిరపరాధులగు హిందువుల ననేకులను తురుష్కరాజులు పశువులవలె వధికి జేసిరని యితిహాస ప్రసిద్ధమే. కనుక బేగంగారియందుఁగల సమత విశేష ప్రశంసనీయము.

బేగంషహాజహానుకు, అనఁగా బేగంగారి కొమార్తెకుఁ బదునెనిమిదిసంవత్సరముల ప్రాయము వచ్చువఱకు బేగముగారు రాజ్యము చేయవలయు నని యింగ్లీషువారు సిద్ధాంతముఁ జేసిరని వెనుక వ్రాసియుంటిని. ఇంత కొద్దికాలములోనే బేగమువారు తన సంస్థానమును ఒక యద్వితీయ మైనట్టియు ననుకరణీయ మైనట్టియు సంస్థానముగాఁ జేసిరి. అకబరుబాదుషా తరువాత జన్మించి రాజ్యపరిపాలనముఁ జేసినతురుష్కులలో నీమె యుత్తమప్రభ్వియని చెప్పుటకు సందేహములేదు. అకబరుయందుండిన సద్గుణములలోని యనేకసద్గుణము లీమెయందు వాసముచేయుచుండెను. కంపనీవారి ప్రభుత్వములోని గొప్పగొప్పయధికారు లీమెరాజ్యవ్యవస్థను జూచిసానందాశ్చర్యమును బొందు చుండిరి. రాజ్యములోనిప్రజ లందఱును సదా సంతోషముతో "మాపురాకృత పుణ్యమువలన మాకీశికందరుబేగముగారు రాణీగా లభించిరి" అని కొనియాడుచుండిరి.

ఇట్లు బేగముగారు సకలవందితలై రాజ్యముఁ జేయుచుండ, ఆమె కూఁతురగు బేగంషహాజహాను ఉపవర యయ్యెను. అప్పుడు బేగముగారీచిన్నదానికి, బఖ్షీబాకరమహమ్మదఖా ననువరుని దెచ్చి, వివాహముఁ జేసిరి. అప్పటికి బేగముగారు బిడ్డకు రాజ్య మిచ్చుటకు మూడుసంవత్సరముల వ్యవధియుండెను. కాని బేగముగారి మనమున నంత్యకాలమువఱకుఁ దాము రాజ్యముచేయవలయు నన్నయిచ్ఛ యుండెను. బేగముగారియిచ్ఛ త్వరలోనే సిద్ధించెను.

౧౮౫౭ వ సంవత్సరమున ఉత్తరహిందూస్థానమునందలి పటాలములోని శిపాయిలు తిరుగఁబడినందున ఇంగ్లీషువారికి గొప్పసంకటము సంభవించెనని, హిందూదేశచరిత్రము చదివినవారి కందఱికిని తెలిసినవిషయమే. ఆసంకటసమయమున, దయార్ద్రహృదయయగుబేగముగారు ఇంగ్లీషువారి కనేకరీతుల సహాయముఁజేసి, ఇంగ్లీషువారు సూర్యచంద్రాదు లుండువఱకు మరవఁగూడనియంతయుపకారముఁ జేసినది. సంకటసమయమున నింగ్లీషువారికి నుత్తరహిందూస్థానమునందు శిందేహోళకరులును, మధ్యహిందూస్థానమునందు భోపాలుబేగంగారును, దక్షిణమున నైజామును, సహాయముఁజేసినందువలననే యీదేశమునం దాంగ్లేయు లుండఁగలిగిరేమో. అనఁగా మనమిప్పు డింగ్లీషురాజ్యమువలన ననుభవించుచున్న శాంతత, నాగరికత, విద్యాభివృద్ధి మొదలగు

సౌఖ్యములకు అంతట సికందరు బేగముగారు కారణభూతురా లని నిర్ణయముగాఁ జెప్పవచ్చును. ఈమె రాజ్యములోని యనేకజనులును, సొంతముగా నీమె తల్లియు, నింగ్లీషువారిపైఁ దిరుగఁబడిరి; కాని యీమె వారందఱిని నివారించి, మృత్యుముఖమునఁ బడనున్న యనేకాంగ్లేయుల యొక్క స్త్రీపురుషులతో నింగ్లీషుసైన్య ముండిన హుషంగాబాదుపట్టణమునకు సురక్షితముగాఁ జేర్చుటయందు బేగముగారు చూపినధైర్య మత్యంత ప్రశంసనీయము! ఇట్లనేకరీతుల బేగంగారు ఇంగ్లీషువారికి సహాయముచేసి అంతట శాంతి పడినతరువాత నింగ్లీషువారి రాజ్యము స్థిరపడుటకును అనేకరీతులసహాయముచేసెను. ఈప్రకారముగా నీమె యింగ్లీషువారిని కృతజ్ఞతాబద్ధులను జేసినందువలన, వారీమెను చాలసన్మానించి, అదివఱకుఁ దీసికొనిన బైరసియాప్రాంత మామె కిచ్చివేసిరి! ౧౮౫౭వ సంవత్సరమున నింగ్లీషువారు, సికందరుబేగం భోపాలసంస్థానమునకు స్వామిని యనియు, మరణకాలమువఱ కీమెయే రాజ్యము చేయవలయుననియు, ఈమె మరణానంతర మామెకొమార్తెకు రాజ్యము దొరకుననియు నేర్పాటు చేసిరి. ఇట్లు బేగముగారియిచ్ఛ సిద్ధించెను. ఇంగ్లీషువారు కృతజ్ఞతాబుద్ధితో నామెకు నాలుగుతోపులు బహుమాన మొసంగిరి. తరువాత ౧౮౬౧వ సంవత్సరమున గొప్ప దర్బారుచేసి బేగంగారికి 'స్టార్ ఆఫ్ ఇండియా' అనఁగా హిందూదేశముయొక్క నక్షత్ర మనుబిరుదు నొసంగిరి. ఇట్లు బహువిధముల నింగ్లీషు ప్రభువు లీమెను సన్మానించిరి.

సికందరుబేగ మిట్లు రాజ్యకార్యదక్షతనుగుఱించి కీర్తిని సంపాదించి, యింగ్లీషువారియెడ రాజనిష్ఠతను జూపి, వారిచే ననేకసన్మానములను బడసి, ప్రజలప్రీతికిఁ బాత్రురాలై యైహికసుఖముల ననంతముగాననుభవించుచుండెను. కాని సౌఖ్యములలో నామె పారమార్థికవిచారమును మఱచినది కాదు. ఆమె బీదలయందధికదయగలదై వారి దుఃఖనివారణమున కనేకోపాయములను జేసెను. ఈమె స్త్రీలకు స్వాభావికము లయిన యనేకధర్మకృత్యములను జేసియున్నది. తురుష్కుల ధర్మశాస్త్రప్రకార మామె ప్రతిదినమును మూడుఘాటలఁ దప్పక ఈశ్వరప్రార్థన చేయుచుండెను. ౧౮౬౩వ సంవత్సరమున, ఆమె రాజ్యమంతయు బిడ్డ కప్పగించి, ఆరాజ్యమును కాపాడవలయునని యింగ్లీషుప్రభుత్వమువారికి విన్నవించి, తాను మక్కాయాత్రకు వెళ్ళెను. మన హిందువులకుఁ గాశీ యెటులనో, తురుష్కులకు మక్కా అటుల నని చదువరులు గ్రహింపఁగలరు. యాత్ర చేసికొని, అచ్చట ననేక దానధర్మములుచేసి, దానశూరురాలని కీర్తిని జెందెను. అచ్చటినుండి తిరిగి తన రాజ్యమునకువచ్చి, ౧౮౬౪వ సంవత్సరము వఱకుఁ బరమార్థవిచారములో సుఖముగాఁ గాలము గడిపెను. ౧౮౬౮వ సంవత్సరమున నీమెకు నొకవ్యాధి కలిగి, అక్టోబరునెల ౩౦ వ తేదిని ఈమె కాలధర్మమును జెందెను. అప్పు డీమెప్రజలును, ఇంగ్లీషువారును దుఃఖితులైరి.

ఈమె కాలము చేసిన తరువాత నీమె కూఁతురు రసుపహాజహాన్ బేగము సింహాసన మెక్కి, మిక్కిలి న్యాయముతో రాజ్యము చేయుచున్నది. తల్లివలె నీమె ప్రజావాత్సల్యతయందును, ఇంగ్లీషువారియెడ రాజభక్తిదృఢముగాఁ జూపుటయందును మిక్కిలి ఖ్యాతిని గన్నది. ఈమెసుగుణములను దర్బారునందు నింగ్లీషువారు పొగడి యీమెకు జీ. సీ. యస్. ఐ. అన్న పదవిని ఇచ్చిరి.

లార్డులాన్స్‌డౌన్ గారి ప్రభుత్వ సమయమునం దాయన భోపాలుసంస్థానముఁ జూచుటకు వెళ్ళి, యిచ్చటి ప్రభుత్వమును జూచి మెచ్చి యీసంస్థానమునుగుఱించి యిట్లు వ్రాసియున్నాఁడు:—

“భోపాలసంస్థానాధీశ్వరు లెప్పుడును రాజ్యకార్య ధురంధరత్వమునుగుఱించియుఁ రాజభక్తినిగుఱించియు, ఔదార్యమునుగుఱించియుఁ బ్రఖ్యాతులై యున్నారు. ప్రస్తుతపు సింహాసనాధీశ్వరి యొక్క తల్లిగారగు శికందరు బేగముగారు ౧౮౫౭వ సంవత్సరమున బ్రిటిషువారికి (ఇంగ్లీషువారికి)ఁ జేసినసహాయ మెప్పుడును మరవఁదగినది కాదు. ఇప్పటిబేగముగారు తల్లిగారిరాజ్యము గ్రహించినటులనే ఆమెసద్గుణములనుగూడ గ్రహించినది. ఈమె, సారాసారవిచారముగలిగినట్టియు, బుద్ధివైభవముగలిగినట్టియు, రాజ్యకర్త్రియని పేరొందినది; ఈమె లోకోపకారప్రదములైన యనేక కార్యములకొఱ కత్యంత ధనమును వ్యయపరచినది. ఆమె రైల్వేకట్టుటకు సహాయముఁ జేసినది; భోపాలులోని లోకులకొఱకు నద్వితీయ మయినజలము దెప్పించినది. తాను కొన్నిదినములక్రిందట తన సైన్యములలోనుండి యిచ్చెదనన్న సైన్యమును బ్రిటిషువారు తీసికొన వచ్చుననియు, ఆసైన్యముహింద్వాదేశసంరక్షణార్థ ముపయోగింప వలసినదనియు, నీమె నాకు నేఁడు తెలియఁజేసినది.”

ఈవంశస్థు లిటు లనేకకీర్తిని జెంది, శికందరు బేగమువంటి యనేక బేగములచే భూషితు లగుదురుగాక యని యీశ్వరుని ప్రార్థించి, యీచరిత్రము సమాప్తి చేయుచున్నాను.

మైనాబాయీ పోవారీణ్.

“ధైర్యసాహసములచేతఁ గార్యమగును.”

ఈమె ధారానగర సంస్థానికుఁ డగు ఆనందరావుపోవారుగారి ధర్మపత్ని. ‘పోవారీణ్’ అను శబ్దము ‘పోవారు’ అన్న శబ్దముయొక్క మహత్త్వార్థకరూపము. స్త్రీ

నామ ముచ్చరించునప్పుడు మహారాష్ట్ర భాషయందు నింటిపేరుయొక్క మహాత్మ్యర్థక రూపమును వికల్పముగాఁ బ్రయోగించెదరు. కనుక మైనాబాయి పోవారు అని వ్రాయుటకు బదులుగా పోవారీ అనివ్రాసియున్నాను. అటులనే అహల్యాబాయి హోళకరీణ్ అని వ్రాయవచ్చును.

మైనాబాయిగారి మామగారగు ఖండేరావుగారు బడోదాసంస్థానాధీశ్వరుఁడగుగోవిందరావుగాయకవారిపుత్రికను వివాహమాడిరి. ఆచిన్నది గర్భిణిగా నున్న కాలమున ఖండేరావు పరలోకగతుఁ డయ్యెను. అప్పు డాయనభార్య, రాజ్యభార మంతయుఁ బ్రధానిపైనుంచి, పుట్టినింటికి వెళ్ళి, మగశిశువుని గని, మృతిఁజెందెను. తరువాత ఆపిల్లవాఁడు ఇరువదిసంవత్సరముల వాఁడై తనరాజ్యమునకు వెళ్ళఁగా నచ్చటి మంత్ర్యాదులు రాజ్యలోభముచే నాపిల్లవానికి నేమియునీయక వెడలఁగొట్టించ యత్నించిరి. వారిలో రంగరావుఓరేకర ననుదివాన్ ప్రముఖుఁడై యుండెను. కాని మంత్ర్యాదులు తప్ప రాజ్యములోనిప్రజ లందఱును రాజపక్షమువారే యైనందున నాతఁడు మంత్ర్యాదుల నోడించి తనరాజ్యమును సంపాదించెను. కాని యితఁడు రాజ్యము చేసినంతకాలము రాజ్యమున కనేకులవలన ననేకసంకటములు సంప్రాప్తించి, రాజ్యము కాపాడుకొనుటయే కష్టతర మాయెను. ఈసంస్థానమును బాధించువారిలో శిందేహోళకరులు ప్రముఖులై యుండిరి. వీరివలన నీరాజ్యమున కత్యంతనష్టము గలిగెను. ఇట్టి సంకటసమయమున ఆనందరావు ఆకస్మికముగా నేదో వ్యాధివలన మృతిఁజెందెను. అప్పుడు రాజ్యభార మంతయు నతనిభార్యయు గర్భవతియు నగుమైనాబాయిగారిపైఁ బడెను. అప్పుడు, స్త్రీయని యీమెను ధిక్కరించి, వీరివంశస్థుఁ డగుమురారీరావను నతఁడు రాజ్య మంతయు నాక్రమించుకొనెను. అత్యంతక్రూరుఁడైన మురారీరావు లంచము లిచ్చి రాజ్యములోని యధికారుల ననేకులఁ దనకు వశపరుచుకొనినందున, దీర్ఘాలోచనగల మైనాబాయి ప్రసవసమయమునందు ధారానగరములో నుండుట మంచిది కాదని తలఁచి, అచ్చటినుండి బయలుదేఱి ఇందూరు పట్టణమునకు వెళ్ళి యచ్చటనే మగచిన్నవాని ప్రసవించెను. పిల్లవానికి రామచంద్రరావని పేరు పెట్టిరి. మగశిశువు గలిగినందున మైనాబాయిగారి కత్యంత ధైర్యస్థైర్యములు గలిగి యామె మురారీరావు నెదిరించి, కుమారునకు రాజ్యము సంపాదింప నిశ్చయించెను. ఇంతలో ధారాసంస్థానములోని కిల్లేదారుఁ డనఁగా కోటమీఁది యధికారి మైనాబాయిపక్షము నవలంబించి క్రొత్తగాఁబుట్టిన యజమానునిపేరిట కోటను సంరక్షించుఁ దొడఁగెను. ఇట్లు కొద్దిదినములలో మైనాబాయిగారిపక్షము ప్రబలము కాఁగానే మురారీరావు భయపడి కపటము చేయసాగెను. కొందఱు మధ్యస్థుల నేర్పరచి, వారిద్వారా “నేను మీయాజ్ఞప్రకా

రమే నడుచుకొనఁగలను" అని, కపటరహితయైన మైనాబాయిని నమ్మించి, యామెను ధారానగరమునకు రమ్మని విన్నవించెను. ఆమాటలు నమ్మి, ఇందూరునుండి యామె ధారా పట్టణమునకు బయలుదేఱెను. త్రోవలో మురారీరావు పక్షమువారనేకు లామె కెదురై పుత్రజన్మమునకై యామె నభినందించి, హితులవలె మాటలాడి యటులనే నటించి యామెను వెంబడించి, ధారాపట్టణమునకు వచ్చిరి. అచ్చట నామె నొకగృహమునం దుంచి, వెంటనే యాగృహముచుట్టు విచ్చుకత్తులు ధరించినభటుల నుంచిరి. ఇంతలో సంతుష్టిఁజెందక వా రాయింటికి నిప్పుముట్టించ యత్నించిరి! ఆహా! రాజ్యలోభము వలన మనుజుఁడెంతెంత దుష్కృత్యములను జేయునో చూడుఁడి!

ఈసంగతి మైనాబాయిగారిసేవకులకుఁ దెలియఁగానే, వారు రోదనము చేయుచు యజమానురాలివద్దికి వెళ్ళి, మురారీరావుచేసిన మోసమును దెలిపి, "మగవేషముతో మీ రిచ్చటికైన పారిపోయి ప్రాణములఁ దక్కించుకొనుఁడి" యని వేఁడుకొనసాగిరి. కాని యాశూరనారి వారితో నిట్లనియె. "మీరు నాహితముగోరి యిట్లు చెప్పితిరిగాని యటులఁ జేయుట నాకు యుక్తముగాఁ దోచలేదు. పగరకు వెన్నుఁడును వెన్నియ్యని రాజవంశమునఁబుట్టి యట్టివంశముననే పడినందువలనఁ జాతిపోవుట నాకు యుక్తము కాదు. ఇట్టి కృత్యమునకు నే నెట్లు సాహసింతును? నా కర్హము కానిస్థలమునకుఁ బోవనొల్ల. ధర్మము దప్పక నా కర్హమైన స్థలమునం దుండినప్పుడు నాకు మరణము సంప్రాప్తించినను సంతోషమే. ఇట్లు మృతిఁజెందినయెడల సహగమనముచేసినవారి పదమునకు నేను బోఁగలను." ఈవీరరసయుక్తమైన సంభాషణము చదివినప్పు డీక్రింది భర్తృహరిశ్లోకము జ్ఞప్తికి రాకమానదు:—

సంపత్సు మహతాంచిత్తం భవే దుత్పలకోమలం
ఆపత్సుచ మహాశైలశిలాసంఘాతకర్కశమ్.*

*"తే. గీ. సంపదలు గల్గుతఱి మహాజనులహృదయ
మభినవోత్పలకోమలం బగుచు వెలయు
నాపదలు వొందునపుడు మహామహీధ
రాశ్మసంఘాతకర్కశం బై తనర్చు."

ఇట్లు మైనాబాయి కఠినహృదయయై, ధైర్యము నవలంబించి యచ్చటనే నిలుచుటకు నిశ్చయించెను. ఇంతలో నామెవద్ద నుండుపరిచారికాగణములోని యొక స్త్రీ తన కొమారుని మైనాబాయికిచ్చి, రాజ్యమున కధిపతియైనయామెకుమారునితానుతీసికొని యెటులనో తప్పించుకొని యాగృహమువెడలి, రాణీగారిపక్షమువారిచే సంరక్షింపఁబడిన కోటలోనికిఁ జొచ్చి సురక్షితముగా నుండెను. ప్రభువు ప్రాణములు దక్కించుట

కయి తనసొంతకుమారుని సమర్పించిన యీదాసీరత్నముయొక్క స్వామిభక్తిని గొనియాడుట తరమా ! ఇట్లు మహోన్నతసుగుణసంపదలు నీచజాతిస్త్రీలలోఁ గూడఁ గానుపించుచుండఁగా స్త్రీలు దుర్గుణస్వభావము గలవారని చెప్పుటయన్యాయము కాదా? తమ దేహములను, తమ పుత్రదేహములను పరోపకారార్థమై సమర్పించువారు పురుషులైనను, స్త్రీలైనను వంద్యులేగాని నింద్యు లెట్లగుదురు !

ఇట్లర్భకుఁడును, రాజ్యమునకు నధిపతియు నైనతనకుమారుని సురక్షితస్థలమునకుఁ బంపి, మైనాబాయి, రాఁగలసంకటముల నన్నిటిని ధైర్యముతో నెదిరించుటకు సన్నద్ధ యయ్యెను. తనవద్ద నున్నమితపరివారమునకు ధైర్యము పుట్టునటుల మాటలుచెప్పి, శత్రువులు తమమీఁదికి వచ్చినపక్షమున వారిని భయములేక యెదిరించుఁడనియు, మనసంఖ్య తక్కువగా నున్నను సత్యము మనవైపునను, అసత్యము శత్రువులవైపునను నున్నందున 'సత్యమేవజయతే' యనియున్నదిగనుక మనకే జయము కలుగుననియు, నామహాధైర్యశాలిని యగుమైనాబాయి తన పరివారమునకు బోధించెను ! ఇట్లు బోధింపఁబడినవీరులసంఖ్య బహుస్వల్పమైనను వారు ఖడ్గములను ధరించి తమ యజమానురాలికి నేమియుమోసము రాకుండ, స్వప్రాణముల కాశపడక రక్షించుచుండిరి; తా నిట్టిసంకటములలో నున్నాననియుఁ దనకు సహాయము చేయవలసినదనియు శిందెసర్కారువారివద్దకు గుప్తముగా మైనాబాయిగారు మనుష్యుని బంపెను. ఇటులనే యింగ్లీషువారిసహాయ మడుగుటకై వారివద్దకుఁగూడ గుప్తముగా పరిచారకునిఁ బంపెను. కాని యీచిక్కులలోఁ బడినందువలనఁ దమ కేమినష్టము గలుగునో యన్నభీతిచేత వా రెవరును ఆమెకు సహాయము చేయుటకునై రాకపోయిరి. గొప్పదై యుండినపక్షమున ధనాశకు సంకటముల నైన నోర్చుకొని వీరిలో నెవ రైన మైనాబాయిగారికి సహాయముచేసియే యుందురు. ఈసంగతు లన్నియు మురారీరావుకుఁ దెలియఁగానే యతఁడు కోపావేశపరవశుఁడై యామె నిప్పుడే నేల వైచి కాల రాచెదననితలఁచి, యాప్రయత్నములో నుండెను. కాని మైనాబాయి యెంతమాత్రము జడియక మురారీరావున కిట్లు వర్తమానము చెప్పెను. "నీవెన్ని కుయుక్తులఁ బన్నినను, రాజ్యాధికారి యగునాకుమారుఁడు నీచేతఁ జిక్కనేరఁడు. నన్ను నీ వేమిచేసినను చింతలేదు; కాని నేను వీరపత్నిని అన్నమాటమాత్రము మఱవకుము." ఈమాటలువిని యాగ్రహపడి మాలేరావు మైనాబాయిని జంప యత్నించుచుండఁగా, బరోడాసంస్థానమంత్రియొక్క తమ్ముఁ డగుసఖారాంచిమణాజీ గుజరాతుదేశమునుండి, గొప్పసైన్యముతో రాణిగారికి సహాయము చేయుటకయి వచ్చుచున్నాఁ డని విని యాతఁడు ధారానగరము వదలి పలాయనముఁ జేసెను. అప్పుడు రాణిగారు బంధవిముక్తయై కుమా

రునిపేట రాజ్యతంత్రము లన్నియుఁ జూడసాగెను. బరోడానుండి వచ్చినసైన్యాధిపతికి, రాణిగారు స్వయముగా రాజ్యముఁజేయుట సమ్మతము లేకపోయెను. ఎందుకనఁగా తాను చేయుసహాయమువలనఁ దన కేమయినలాభము కలుగవలయు ననియు, తన యజమానుఁడయినబరోడారాజున కేమయినలాభము కలుఁగవలయు ననియు నతని యభిప్రాయ ముండెను. కాని మైనాబాయిగారి బుద్ధికుశలతవలన నీరెంటిలో నేదియు సిద్ధించినది కాదు. ఇట్లు రాజ్యముసంపాదించుకొనుట శక్యము కాదని తెలియఁగా నేసఖారాంచిమణాజీ రాణిగారివద్ద మంత్రిగా నుండి కార్యములను జూచుటకు సమ్మతించెను. పైనివర్ణించిన సంకటములవలన సంస్థానమునకు నప్పు చాల పెరిగెను. ఈయప్పంతయుఁ దీర్చుటకు మంత్రిగారి సహాయముచే రాణిగా రనేకోపాయములను బన్నిరి. కాని సఖారాం చిమణాజీ త్వరలోనే కాలధర్మము నొందెను. తరువాత నతనికిఁ బ్రియుఁడగు బాపూరఘునాథరావుగారు దివా నయిరి. ఇతని చాతుర్యమువలనను, పరిశ్రమమువలనను, మైనాబాయిగారి స్థైర్యసాహసములవలనను ధారాసంస్థాన మనేక సంకటములనుండి రక్షింపఁబడినది. పరదేశములపయి పలుసారులు దండయాత్రకు వెడలి, ధన మార్జించి మైనాబాయిగా రప్పంతయుఁ దీర్చిరి. తరువాత నీసంస్థాన మనేక సంకటములలోఁ జిక్కి తుదకుఁబరకీయులగు హూణప్రభువుల సహాయముచే సురక్షితంబయ్యెను. కాని యీకథాభాగముతో మనకుఁ బ్రయోజనము లేదు. మైనాబాయిగారు రాజ్య మత్యంతస్థైర్యముతోను, న్యాయముతోను నడిపెను గాన నిప్పటికి నామెను ఆదేశస్థు లనేకముగాఁ బొగడుదురు. ధారాసంస్థానచరిత్రమునం దీమెను చరిత్రకారుఁడు బహు నుతించినాఁడు. ఇందూరు సంస్థానమున కెటుల అహల్యాబాయిగారు భూషణప్రదులో యటులనే ధారాసంస్థానమునకు మైనాబాయిగారుభూషణప్రదు లని చెప్పవచ్చును. ఒకకవి యిటుల వ్రాసియున్నాఁడు:—

చ. సతు లగుచు న్మహోన్నతిఁ దనర్చుచు నన్యగుణోక్తిచే గుణో
న్నతిఁ బ్రకటించుచున్ బరజనప్రియకార్యసమర్థతన్ సమం
చితనిజకార్యసంగ్రహము చేయుచు నిష్ఠురవాదులన్ క్షమా
దృతి నిరసించుచున్ బరఁగుధీరులు పూజ్యలుఁగారె యేరికిన్.

ఈపద్యమునందు వర్ణించిన గుణము లన్నియు మైనాబాయిగారియం దుండినవి గావున నామె యందఱికిఁ బూజ్య యని చెప్పుటకుసందేహము లేదు.

వీరమతి.

స్త్రియ స్తథా పాఠనీయా యథా తాః కార్యవస్తుని ।
పుంవత్ ప్రవృత్తి మాధాయ సాధయేయు రనాకులాః.*

సంసారరూప మయినరథమునకు స్త్రీపురుషులు రెండుచక్రము లని యందఱికిని తెలిసినవిషయమే. ఈరెండు చక్రములు సమానముగా నుండినఁగాని సంసారరథము తిన్నగా నడవదు. రెండుచక్రములలో నెంతెంతభేద ముండునో యంతంతకష్టముగా రథము నడచును. పురుషుఁడు జ్ఞానవంతుఁడును, స్త్రీ యజ్ఞానాంధకారమగ్నయు నైనయెడలఁ గుటుంబములోఁ గొంతమాత్ర మైనను సౌఖ్య ముండ నేరదని మనలోని యనేకోదాహరణములవలన స్పష్ట మగుచున్నది. భార్యాభర్తృరూపమయిన రెండు గిఱ్ఱలు విద్యాబుద్ధులయందు సమానముగా నుండినపక్షమున సంసారశకటము బహు సులభముగా నడచు ననియు, నడుమ నెన్ని సంకటములు వచ్చినను అగక, చక్రద్వయ సహాయముచే సులభముగాఁ గదలు ననియు, తుద కానందముగా నీప్సితస్థలమునకు రథము చేరుననియుఁ, జూపుటకు వీరమతిచరిత్ర మత్యంతోపయోగకర మయినది. కాన చదువరులు దీనిని విశేష శ్రద్ధతోఁ జదువవలయును.

శాలివాహనశకాబ్ద మందలి రెండవశతాబ్దముననో లేక మూడవశతాబ్దముననో గుజరాతుదేశమున చావడావంశస్థుఁడగు బిరజాఁ డనురాజు, టుకటోడాయను గ్రామమును రాజధానిగా నేర్పరచుకొని ప్రజాపాలనముఁ జేయుచుండెను. ఇతనితండ్రి బ్రతికియున్నను, అతఁడతివృద్ధుఁ డయినందువలన, బిరజాఁడే ప్రజాపరిపాలనము చేయుచుండెను. వృద్ధరాజునకు బిరజాఁడుగాక వేఱుసంతాన ముండెను. వారందఱిలోఁ గడగొట్టుకూఁతురిపేరు వీరమతి. ఈమె యందఱికంటెఁ జిన్నదయినందునఁ గడు గారాబముగాఁ బెరుగుచుండెను. చిన్ననాటినుండియు రాజపుత్రులతోఁ గలసి మెలసి యుండుటవలన నామె రాజపుత్రులు నేర్చుకొనువిద్య లన్నియు నేర్చుకొనెను. కావ్య వ్యాకరణాదులయందు నామె కృషిచేసినదో లేదో తెలియదుగాని, చక్కఁగ వ్రాయుట, చదువుట, లెక్కలు మొదలయినవానిలో నామె ప్రవీణత సంపాదించిన దని చరిత్రమువలనఁ దెలియవచ్చుచున్నది. ఇదియునుగాక అశ్వారోహణము, గజారోహణము, సాముచేయుట, గదద్రిప్పుట, యుద్ధములో వింట నం బుపయోగించుట

* ,,పురుషులవలె ధైర్యము నవలంబించి, భీతిం జెందక సర్వకార్యములను నిర్వహించునటుల స్త్రీలకు విద్య నేర్పవలయును.''

మొదలైన రాజపుత్రుల కత్యంతావశ్యక మైనధనుర్విద్యలును ఆమె నేర్చుకొనెను. ఇట్లు యుక్తవయస్సు వచ్చువఱకు వీరమతి, స్త్రీలకు స్వాభావికము లగు సౌందర్యగాంభీర్యవినయాది సుగుణములను విడువక యే 'పుంవత్ప్రగల్భ' యయ్యెను.

వీరమతి దినదినప్రవృద్ధమాన యయి పదునారుసంవత్సరంబులది కాఁగానే, యామె వివాహయోగ్య యైన దని తలఁచి అప్పుడుగల యత్యంతశ్లాఘనీయ మయిన స్వయంవర పద్ధతిననుసరించి యామెవివాహము చేయ నిశ్చయించి, ఆమె యన్నగారగు భిరజమహారాజు దేశదేశములకు విప్రుల నంపి, అచ్చటచ్చటి రాజపుత్రుల లక్షణము లరసి వారిపటములను తెండని చెప్పెను. విప్రు లాప్రకారమే దేశదేశములకు వెళ్లి, యనేక రాజపుత్రుల స్వరూపపటములను దెచ్చి వీరమతికిఁ జూపి, యాయా రాజపుత్రుల స్వభావపటములను నోటితో వర్ణనచేసిరి. వారిలో, ధారానగరములో రాజ్యము చేయుచున్న ఉదయాదిత్యమహారాజుగారి కుమారుఁడగు జగదేవుఁ డనురాజపుత్రుని సద్గుణములను వినియు, నతనిసుందరరూపమును జూచియుఁ దా నాతనిఁదప్ప మఱి యొకరిని వరింప నని వీరమతి నిశ్చయించుకొనెను. ఈసంగతి యామె యన్నగారికిఁ దెలుపఁగా నతఁడు 'నా చెల్లె లగు వీరమతిని మీకుమారుఁ డగు జగదేవున కిచ్చెదము' అని ఉదయాదిత్యునకు శుభలేఖ పంపెను.

ఉదయాదిత్యుఁడు సూర్యవంశపురాజు; విక్రమాదిత్యుని వంశములోని ౮-వ పురుషుఁడు. ఈయన మాలవదేశములోని ధారానగరమును తన రాజధానిగాఁ జేసికొని యనేకసామంతులకుఁ జక్రవర్తిగా నుండెను. చావడావంశస్థుఁ డగుభిరజరా జతనికి సామంతుఁడుగానే యుండెను. ఉదయాదిత్యుఁ డత్యంత శౌర్యవంతుఁ డని ప్రఖ్యాతిని జెందినవాఁడు. ఇతనికి భార్య లిద్దఱుండిరి. ఈరాణీలనామములు తెలియకపోయినను, పెద్దభార్య వాఘేలీవంశములోని దనియును, రెండవభార్య సోళంకవంశములోని దనియును దెలియుచున్నది. వాఘేలీరాణికి రణధవలుఁడనియు, సోళంకీరాణికి జగదేవుఁ డనియుఁ బుత్రులుగలిగిరి.

వాఘేలీ సోళంకీరాణులు సవతు లయినందున నొండొరు లొండొరులపయి నత్యంతమత్సరముతోఁ బ్రవర్తించు చుండిరి. బహుపత్నీత్వదోష మీదేశమునందు ననేకకాలము నుండి, శిష్టాచారముగా నడుచుచున్నందున ననేకకుటుంబముల గృహసౌఖ్యము నాశన మగుచున్న దని సకలజనములకుఁ దెలిసినవిషయమే. ఒక స్త్రీని వివాహమాడి, యామె తన సహధర్మచారిణియనియు, నర్ధాంగియనియు, 'నాతిచరామి' యని వివాహమునందు నామెకు వచన మిచ్చితిననియు మఱచి, రెండవభార్యను వివాహమాడి, మొదటిభార్యయందలి ప్రేమను విభజించుట గొప్పయన్యాయమని చెప్పవలెనా? ఏకపతి

వ్రతమును, ఏకపత్నీవ్రతమును, ఉత్తమనాగరికతయొక్క ద్యోతకములని పెద్దలు చెప్పెదరు. మనసమాజములో స్త్రీలపయి జరగెడి యన్యాయంబులలో బహుపత్నీకత్వమొక గొప్పయన్యాయము. సవతిపోరు స్వర్గమునందయిన నక్కఱలేదన్న సామెతవలననే యీబహుపత్నీకత్వమువలన సమాజమునందుఁ గలిగెడి కల్లోలములు వ్యక్తము కాఁగలవు. కావున కుటుంబదుఃఖమునకుఁ గారణమైన యీబహుపత్నీకత్వమును మాన్పి, యనాదికాలము నుండి యీదేశమున నడుచుచున్న యేకపత్నీవ్రతమువలెనే, యేకపత్నీవ్రతమును దేశాభిమానులు స్థాపించెదరని నమ్ముచున్నాను.

ఉదయాదిత్యమహారాజు వాఘేలిరాణియందు బద్ధానురాగుఁడయి, సోళంకిరాణిని దాసివలెఁ జూచుచుండెను. కొంతకాలమునకు సవతిమత్సరమధికమయి, వాఘేలిరాణి సోళంకిరాణిని ఇల్లు వెడలఁగొట్టించెను. కాని మంత్ర్యాదులు మధ్యస్థులయి, సోళంకిరాణియొక్కయు నామె కుమారునియొక్కయు నవరనిర్వాహకమునకు రెండుగ్రామముల నిప్పించి, వాసముచేయుటకయి యూరిబైట నొక్క గృహము నిప్పించిరి. సోళంకిరాణి విచారశీల గావున, సంప్రాప్తమయిన దుస్స్థితియందుఁగూడ తనకుమారునకు విద్యాబుద్ధులు చెప్పించుటకు మఱచినది కాదు. ఇతర వ్యయములన్నియుఁ దగ్గించి, మిగిలిన ధనముతోఁ గుమారునకు రాజయోగ్యమైనవిద్య లన్నియుఁ జెప్పించెను. ఇట్లు జగదేవుఁడు కొన్నిదినములలో రణధవలునికంటె నధికశూరుఁడని విఖ్యాతిని జెందెను. ఇందుచే రాజ్యమునందలి లోకులందఱును, జగదేవునియందే బద్ధానురాగులయియుండిరి. రాజుగూడ జగదేవుని శౌర్యసాహసముల విని సంతోషించుచుండెను. కాని వాఘేలిరాణికిఁ గోపము వచ్చునేమోయని రాజు తనకు జగదేవునియందుఁ గల ప్రేమ స్పష్టపఱుచుటకు వెఱచుచుండెను. ఇట్లు కొంతకాలము జరిగినతరువాతఁ బైని వర్ణింపఁబడిన విరజరాజాగా రంపినశుభలేఖను తీసికొని కొందఱుబ్రాహ్మణు లుదయాదిత్యుని సభకు వచ్చిరి. ఆశుభపత్రికలను జూచి, రాజు ఆనందభరితుఁడాయెను; గాని రణధవలుని వివాహము కానందున వాఘేలిరాణి జగదేవుని వివాహమున కనుజ్ఞ యిచ్చునో లేదోయని సంశయించెను. కాని జగదేవుని యదృష్టమువలన రాజుగారు వాఘేలిని త్వరలోనే సమాధానపఱుపఁ గలిగిరి.

ఇట్లు పెద్దభార్యయనుజ్ఞ పుచ్చుకొని ఉదయాదిత్యుఁడు టుకటోడా గ్రామమునకుఁ దరలివెళ్ళి, కుమారుఁడగు జగదేవునకు వివాహముఁ జేసి కోడలగు వీరమతిని వెంబడిఁ దీసికొని, ధారానగరమునకు వచ్చెను. జగదేవుని వివాహ మయినప్పటినుండియు, సోళంకిరాణియు, జగదేవుఁడును, పూర్వగృహమునం దుండక రాజగృహమునందే యుండిరి. కొన్నిరోజు లత్తవారియింట నుండి, వీరమతి పుట్టి నింటికి వెళ్ళెను.

శంకరా—కన్నా! ఈరోజుతో నాకిచటఁ గచేరీపని చెల్లినది. తీరికగనున్నది. ఏటియొడ్డున షికారీకిఁ బోదమా?

మాధ—తప్పకుండఁ బోదము. నేను నీతో ననవలెనని యనుకొనుచున్నాను.

శంకరా—గుఱ్ఱములకై కబురంపుదువా?

మాధవ—గుఱ్ఱములును వద్దు ఏమియును వద్దు. కాల్నడకనే.

శంకరాజీ—సరే; అయితే, దుస్తులను ధరించుదమా?

మాధవ—మఱి యిఁక నభ్యంతర మేమి!

వారివేషము లారోజున సాధారణముగనే యుండెను. ఏటియొడ్డున కోటీశ్వర స్వామి యాలయమునొద్ద నారంభించి తిన్నగా దక్షిణదిశగా నొకయరకోసుదూరము నడుచువఱకు వెలుఁగున్నది. ఇంకను జీకటి గ్రమ్మలేదు. అచట విశాలముగాఁ గానవచ్చుచుండిన పీలాస్ఫీతోటలోఁ బ్రవేశించిరి. ఆతోట పెద్దపెద్దపుట్టలచేతను పురాతనములైనపాడుగోడలచేతను పాడునూతులచేతను దట్టమయినత్రుప్పలచేతను బట్టపగటనైన సెట్టివారును సందేహింపఁ దగియుండుటచేత నచ్చట నుండి వారు మఱలఁబోయి దుఃఖముతోఁ గూడినమనుష్యారవ మేదో వారిచెవుల సోకఁగానే వారి యుద్యమము మాని ముందుకుఁగాని వెనకకుఁగాని యడుగిడక వినుచు నిట్లు మెల్లగ మాటాడ సాగిరి.

శంకరాజీ—కన్నా! పాపం! ఏదో స్త్రీకంఠరవమువలెఁ దోచుచున్నది.

మాధవరావు—ఎవరో యిద్దఱేడ్చుచున్నట్లు వినఁబడుచున్నది.

శంకరా—చీకటి పడినయెడల మనము దీనిలో నడుగు పెట్టలేము. మన మేమయిన నాయనాథల కుపకారము సేయునెడ ముందుకు నడతము రండు.

మాధ—దురుద్దేశముతో నెట్టిదుష్కృతిసృష్టులుఁ స్త్రీల నిచటికిఁ దెచ్చిరో. నిరాయుధులమై మన మేమిచేయఁగలము?

శంక—మనచేతికఱ్ఱలు మన కాయుధములు కావా? అట్టిదురవస్థలో నున్న స్త్రీలను మనము విడిచిపోవుట న్యాయము కాదు.

వా రంతట మాటాడుట మాని యాధ్వనిచొప్పు నరసి యేగి ఖిలమై యున్న యొక గోడని సమీపించఁగానే వారు వినుచుండిన యార్తరవ మించుక స్పష్టమై పడిపోఁగా మిగిలినగోడచాటున నుండినపాడునూతియొడ్డున నుండి యిట్లు వినఁబడసాగెను.

"అమ్మా! మనము ప్రాణములను బోఁగొట్టుకోలేక యెందు కిక్కడ నేడ్చుట? ఈయడవిలో మనయేడ్పేల? గట్టిగ నడుము గట్టుకొన్నాము. రే యీనూతిలో దుముకుదము."

"కూతురా! పసుపాలు గేండ్లు పెంచి నిన్నీ నూతికే ఒప్పగించుట? చేతులార ఒక్క నాఁడైన నిన్ను కౌఁగిలించుకోలేకే. ముచ్చటదీర ఒక్క నాఁడైన నిన్ను ముస్తాబు చేయలేదు. నిన్ను విడవలేక విడవలేక విడిచిపోయిన మీయప్పగారికంటెఁ బడలేక పోతివి! ఒక మాఱు నాయొడిలోఁ గూర్చో. తరువాత నూతిలో నురుకుదము."

ఇంతవరకు వారిరోదనముతో మిశ్రమమైనధ్వని యర్థయుక్తమై వినఁబడియెను. పిమ్మట వెక్కియేడ్పును పెదబొబ్బలును దప్ప మఱియేమియును లేదు. ఇఁకఁ దడసినయెడ వారు దప్పకుండ నూత నురుకుదురని నిశ్చయించి యామాణవకు లిరువురును నాపాడు గోడమలుపు దిరిగి యరిగి, యాయేడ్చు చుండిన స్త్రీస్వరూపములయెదుట నిలువ వారు త్రుళ్ళిపడి మఱియొకమాఱు గొల్లు పెట్టునఁ గాద్గదిక స్వరముతో నరచి నిశ్చేష్టలై శవాకృతులైరి. అందొకతె పసుపాలుగేడుల ప్రాయమునను౦డెను. తక్కిన యామె ముప్పదికి మించని యీడున నుండెను. వారికంఠములను కరములను పదములను క్రొత్తగ విడిచినయాభరణముల తెల్లనిజాడ లింకను బూడలేదు. ఇట్టి స్థితి నున్నవారి మీద దగ్గర నున్న నూతి నుండి చెంబుతో జలములు దీసి యామాణవకులు చిలకరింప కొంత సేపటికిఁ దెలివి వచ్చినవారై చిక్కుపడి నింకను వారనికన్నీళ్ళను పీడి పీఁపున చిందరవందరలైన కేశములను గలవారై లేచి లజ్జాభరంబున వంచినమోమును మఱి యెత్తలేక వాల్చి పెదవులను మఱి కదల్పలేక మెల్లమెల్లన నిలిచి యొకగోడమఱుఁగునకు సరిగిరి. బ్రతుకువం దంతరోతపుట్టిన యాయువ్వ లచట నేమిఘోర మొనరించుకొందురో యని వారి యడుగుల నడుగు లిడుచు విడువక నడిచి వారిమౌనముద్రల నిట్లు సడల్పసాగిరి.

శంక—అక్కలారా! ప్రాణములను విడుచు నంతసాహసమునకు మీకుఁ బనియేమి? మీయాకారమును మీమార్దవమును జూడ మీ రొకరియెడ నపరాధు లని నే మూహింపము. అయ్యో! ఏక్రూరుఁడు మీకు అపరాధమును చేసినాఁడు? మావల్లనైనయుపకారమును మేము చేయుటకు వెనుకదీయము. కోరవలెను. అంతియె కాని నిండుప్రాణమును పోఁగొట్టుకొందు రన్న మేము చూచుచు నిరాకరించి యూరకుండలేము.

మాధవరావు—మానవతులారా! మిమ్ము మేము చెల్లెండ్రఁగా భావించి మీసంగతిని దెలిసికొనుటకు వచ్చినాముకదా! మాయొద్ద సిగ్గేల? మీ కిపుడు వచ్చినయుపద్రవ మేమో తెలుప రేమి? మీయొడలవగ లన్నియు నిన్ననే డొలఁగఁబడిన ట్లున్నవి. మిమ్ము నిక్కడకు బలాత్కారమునఁ దీసికొనివచ్చి యేదుర్మార్గుఁడయిన బంగారమంతను ఒలుచుకొనిపోయినాఁడేమి? అట్టియవజ్ఞను అత్తవర్గమున కెదుటఁబడలేకున్నారాయేమి? మీవంటి శోభనాకారుల నెడసి మీయిండ్లవద్ద మీవా రెంతకలవలపడుచున్నారో

కదా! బ్రతుకునందు రోయునంతటియవజ్ఞ మీ కేమి సంభవించినది? మిమ్మును గాంచి నంతటనుండియు నామనస్సులు మనస్సులలాగున నున్నవి కావు. అట్టి యవజ్ఞల కంత దలంకం బనిలేదు. మీమనస్సాక్షిచేత సాహించికొన్నయెడల మీయెడ దోష మున్నదో లేదో మీకుఁ దేటపడును.

ఏదో యొకవిధమున సమాధాన పఱచినంగాని యాగోపాంద్రుడు దమ్ము విడువ రని నిశ్చయించి యందు వయోధిక యైనదాన త్రపాభారము నించుకచులకఁ బెట్టుకొని మానముద్ర నించుకసడల్చికొని కన్నీరు విడిచికొని విడి పర్యాకులము లైనకేశముల ముడిపెట్టుకొని యిట్లు మాటాడ నారంభించెను.

“అన్నలారా! మీపరోపకారబుద్ధికి చాల సంతోషించినాము. సర్వమును చాలించుకొనిన మాకు మీ యుపకారము లేల? మాకర్మమున మమ్మును వదిలినయెడల ననేకము లైనయుపకారములుగా భావించుకొందుము. ఈలోకమున మాబ్రతు కిఁక రోతల కెల్ల రోత. మాదారికిపుడు మీరడ్డమువచ్చినయెడల నీగడియతో మే మంతము చేసికొనఁదలంచిన మాబాధలకు మఱల మమ్ము తార్చినవా రగుదురు. అప్పుడె చీకటి వ్యాపించుచున్నది. మమ్మిక్కడ వదిలి వేగముదయచేయుండు. మాకేమి? మే మట్టికి నాలుగుచేరులను దిగఁగోసికొనియున్నాము. ఈస్థలము పట్టపవలె భయంకరమయినదని మీకుఁ దెలిసిన సంగతియేకదా!

శంక—తొందరపడకుం డమ్మా! మీ రుద్దేశించికొనినపనికి మీ కెంతసేపు కావలెను! మేము చెప్పినసంగతుల నొక్కమాటు వినరాదా!

స్త్రీ—మాబ్రతుకునందు మాకు రోత పుట్టినప్పుడు మా కేమాటలు రుచించును!

మాధవరావు—మీకు బ్రతుకునం దంతరోత పుట్టుటకు నవివేకు లైనమీయత్తల వల్ల సహించలేని కోడఱికము ననుభవించుచున్నారా?

స్త్రీ—“తండ్రులారా! మీ కెందుకు! మీగడ్డమును బట్టుకొని బ్రతిమాలు కొందుము. మాదారిని మమ్ము పోనిండు. మీపనిమీఁద మీరు దయచేయరా! మాకు బ్రతు కిఁక నిమిష మొకయేడులాగున గనఁబడుచున్నది. మీకు నమస్కారములు”. అని లేచి తక్కిన బాలిక చేయిం దనచేతఁబట్టుకొని మఱి మాటాడలేక వెక్కి వెక్కి యేడ్చుచుఁ దటాలున మాతివంకకుఁ బో నుంకించెను.

మాధవరావును శంకరాజీయును నొక్క మొగి “తల్లులారా! ఇంతసాహసము కూడదు. నీటిబుగ్గవంటి ప్రాణమును దొలఁగించుట కెంతప్రయత్నము కావలెను! క్షణము పట్టదు. నామాట సాంతముగా విని నేచెప్పిన యంశములు నహేతుకములుగా నుండనియెడల మీయిష్టము వచ్చినట్లు చేయవచ్చును. ఆపదలు కాపుర ముండవు.

ఇట్టి సమయములయందు ధైర్య మవలంబించి చిక్కులనుండి తొలంగుట నేర్పుగాని యాత్మహత్య కార్యముకాదు. విచారింపక యేకార్యమును తొందరపాటుతో చేయకూడదు. మామాట నొక్కమాఱు సావధానముగాఁ గూర్చుండివిని మఱియు మీరు చేయఁబూనినపనిఁ జేయవచ్చును." అని పలుకఁగా వా రిరువురును వంతవఱకును వంచిన మోముల నప్పు డెత్తి ముందు కడుగిడక మఱలి వారివంక వీక్షించి వారిదగ్గఱకు రాఁగా వా రిట్లు మఱల మాటాడ నారంభించిరి.

శంక—మన మిట్టిపాడుతోటలోనుండి సావధానముగా మాటాడలేము. అప్పుడే చీకటి వ్యాపించినది.

మాధవ—అవును. ఈతోట కీవల నాలుగడుగులు దాటఁగానె యొక బయలున్నది. అచటఁ గూరుచుండి యొకగడియ మాటాడి పోవచ్చును.

స్త్రీ—అయ్యో! మమ్ము నిక్కడనుండి మఱల నెందుకు కదల్చెదరు? ఎంతో కష్టపడి యెవరికంటనుపడక యీపాడుతోటలోఁ బ్రవేశించినాము.

శంక—మామాటలు మీపేరులం గోరనపుడు మీపనికి మీ రుద్దేశించికొనిన స్థానమునం జేర్చుటకు మేముభయులము వాగ్దానము చేసినాము. మామాట నమ్ముఁడు.

ఈమాటలపై నాబోటు లిరువురు నాపురుషులు యోగ్యులనియు నవ్యాజపరోపకారబుద్ధిచే వచ్చినవా రనియు బుద్ధిశాలు లగుటచే వారి మాటలు పాటింపఁదగినవనియు దమ సాహసబుద్ధి నించుక మళ్లించుకొని వారితోఁగూడ నాతోట వెడలి వారు చూపిన తావునఁ గూరుచుండ నిట్టిమాటలు జరిగెను:—

"మమ్మును మీసోదరులఁగా భావించుకొని దాచక మీ రెవరో నిజముగాఁ జెప్పుఁడు" అని మాధవరాయఁ డడిగెను.

"మీయుభయులకును మాకష్టసుఖముల నేకరువుపెట్టిరి మాప్రాణముల విడిచెదము. నాయనలారా! పాన్నాడలో మండవారి నెఱుఁగుదురా—" అని యా స్త్రీలలో వయోధిక పలుక నారంభింప నామెమాటల కడ్డువచ్చి శంకరాజీ "ఓహో! తల్లి! నీవా! మండవిశ్వంభరశాస్త్రిగారి కోడలవా? నీయందు దోష మేదీ? ఒక్కపాన్నాడయువిధేయులు మిమ్ము నింతబాధించినారుకాని నీయోగ్యత లోక మెఱుఁగును. ఈపిల్ల నీకూఁతురా! విన్నదానికిని చూచినదానికిని సరిపడినది. మీమామగారు చనిపోయినపిమ్మట మీభర్తగారు జగన్మిత్రశాస్త్రిగారు విదేశమున కరిగినప్పటి నుండియు మిమ్ము నందరానిబాధలం బెట్టుచున్నదుర్మార్గుని నే నెఱుఁగుదును. ఆదుర్మార్గునికిఁ దగిన శిక్షను సంవత్సరములో నేను జేయించలేనియెడల నాపేరు శంకరాజీ కాదు." అని పలుకఁగానే యా స్త్రీ వెండియు "మీ రెవరు?" అనియడిగెను. అపుడు శంకరాజీ "నాపేరు

కలబరిగి శంకరాజీ; ఈయన మాపినతండ్రి మాధవరావుగారు." అని పలికెను.

"మీరా! మీ తెలుఁగనివా రెవరున్నారు! మీ రన్నపనిని జేయఁగలరని నాకు నమ్మకము గలదు. మాసంగతి బాగా మీకుఁ దెలియునుగనుక మా బ్రతుకు మా కిఁక కేవల మసహ్యకర మని వేఱె మేము మనవిచేయ నక్కఱలేదు. మన కులాచారధర్మములు మీ రెఱుఁగనివి యేమున్నవి! ఇఁక మాకు సెలవిండు. మేముద్దేశించుకొనినపనికి ఆలస్య మయినది. మా కపకృతి చేసినవానింగూర్చి మీవాగ్దానముమాత్రము మఱవకుండు. పౌన్నాడలోను ఆదుర్మార్గుని లోకువయినచుట్టుపట్టులను నక్కడక్కడ వానికెఱుకపడక యొక్కొక మంచియిల్లా లయిన నెక్కడనయిన నుండవచ్చును. అట్టివారికి మీచేయు పని యుపకారము." అనుచు హైమవతి కూఁతుతోఁగూడ లేవఁ బోయెను. అపుడు, "అమ్మా! హైమవతిగారు! కులాచారవిరుద్ధముగా జరిగిన సంగతి కేమి! తరువాత నాలో చింతము కాని మీ విరోధికి నాచేయించు శిక్షను చూచి మఱియు మీరుద్దేశించికొనిన పనిని జేయవచ్చును. ఇచట నాయుద్యోగమును విడిచి గొప్పజీతముమీఁద గోలకొండకు రమ్మని నాకు సుల్తానుగారి యుత్తరు వయినది. నేను వేగమె ప్రయాణమగుచున్నాను. గడువు సంవత్సర ముంచినాను కాని నాలుగుమాసములకులోపుననే యతనికి మీరు గోరినశిక్షను ఘర్మానాను బంపించఁగలను. నామాటయొక్క విలువను జూడుఁడు." అని శంకరాజీ పలుకఁగానె తల్లియును గూఁతురును మఱలఁగూరుచుండి శంకరాజీయొక్క యేర్పాటున కియ్యకొనినట్లు ముఖచర్యలవల్లఁ జూపించిరి. పిమ్మట వారి నాయిరువురుపురుషులును మఱికొంతసేపు బోధించి ప్రచ్ఛన్నముగా బసకుఁ దోడ్కొని వారిసంగతి తమ కిరువురకును దప్ప మఱియొకరికిం దెలియకుండునటుల వారి భోజనాదిక్రియ లారు లెఱుఁగకుండ జరుగునటుల నేర్పాటు గావించిరి.

నాటిరాత్రి భోజన మయినపిమ్మట శంకరాజీగారును మాధవరాయుండును రహస్యముగా హైమవతీ లలితలనుబిలిచి వారికి భోజనాదివిధులు క్రమముగా జరిగిన సంగతిఁ దెలిసికొనిరి. మఱి కొంతసేపటికి హైమవతితో శంకరాజీ యిట్లు సభాషింపఁ గడంగెను.

శంక—మీలలితాంబ కన్నియగానుండి కులాచారవిరుద్ధముగాఁ బెద్దపడుచయినదికదా! అందుచేత నా మీప్రాణములను విడువ యత్నించుచున్నారు!

హైమ—కాదు, కాదు. మాలలిత రజస్వలయై నాలుగుమాసము లయినది. మా లలితను నారాయణభట్టనుబాలున కిచ్చి వివాహ మొనరించుటకు నిశ్చయించినాను. అవిద్యార్థి యందుకు సమాధానపడినాఁడు. మమ్మునుకులబాహ్యులఁగా మనవారు చేసినను నే నావివాహము చేయుటకే నిశ్చయించినాను. దుర్మార్గుఁ డైనకాంభుక్త అవిద్యార్థి

డైన నారాయణభట్టును రహస్యముగాఁ జంపించుటకును మాలలితను ఇక్కడ నవాబు గారి బంధువుఁడైన యమీరాఫ్ఖానునకు భోగినిగా సమర్పించుటకును ప్రయత్నించుచున్నట్లు విన్నాను. ఆనారాయణభట్టు ఆదుర్మార్గుని యుద్దేశముచొప్పున వానికిఁ జిక్కినట్లు విన్నాను. ఇఁక మనబ్రాహ్మణులలో నారాయణభట్టువంటి యోగ్యుఁడు మఱియొకం డున్నను నతఁడు పూర్వాచారముల నతిక్రమించి లలితను వివాహ మవుటకు సాహసింపఁజాలఁడు.

శంకరా—నారాయణభట్టు ఆదుర్మార్గునికిఁ జిక్కలేదు.

హైమ—మీ కెట్లు తెలిసినది ?

శంక—తన్నుఁజంపుటకుఁ బంపఁబడిన బ్రాహ్మణులు కనికరించి యతనిని విడిచినారట. నాకు నారాయణభట్టు కనపడినాఁడు. మిమ్మును కాశికిఁ దీసికొనిపోవుటకు నిశ్చయించినాఁడు. అతఁ డిప్పుడు పొందూరులో నున్నాఁడు. మీరు అక్కడనుందురని యతఁ డూహించి యచ్చటికి వెళ్లినాఁడు. నాకతఁ డాశ్రితుఁడు. శాంభుక్తగారిని శిక్షించుటకు మీకన్నఁ బూర్వమే యతఁడు నాతో మాటాడినాఁడు. మీలలితను వివాహమాడుటవిషయమై యతనికి నేను మఱి యింతమట్టుకు ప్రోత్సాహపఱిచినాను. నా మాటయందు నమ్మక మున్నదా ?

హైమ—మీమాటలలో నొక్కటయిన కల్లకాదు. నేను పొందూరులోనుండ వచ్చునని యతఁ డూహింప వచ్చును. కారణ మున్నది.

శంక— శాంభుక్త కగుశిక్షను జూచువఱకును నతఁ డీప్రాంతముననే యుండును.

హైమ—ఆదుర్మార్గుని కేమిశిక్ష కావలయునని నారాయణభట్టు మిమ్మును ప్రార్థించినాఁడు!

శంక—ఆదుర్మార్గుఁ డన్యాయముగా మిమ్మును కులమునుండి బహిష్కరించుట చేతను అతనికృత్రిమము నెఱిఁగియు మిమ్ము నధర్మముగా పౌన్నాడబ్రాహ్మణ్యము బాధించుటచేతను, పౌన్నాడబ్రాహ్మణుల నందఱను కులబాహ్యులఁగాఁ జేయించుమని కోరినాఁడు.

హైమ—సరె; తగినశిక్ష.

శంకరా—హైమవతికి వివాహము శ్రీకూర్మములో జరుగుటకు నిర్ణయించినాము. ఆవివాహమునాటికి నేను శ్రీకూర్మమునకు వచ్చెదను. అనందమును విశ్వేశమును గూడ నారాయణభట్టు అచటికిఁ దీసికొనివచ్చును. మీకోసర మతఁడు వెదకుచుండును కాఁబట్టి మీరు వేగము పొందూరునకు నరుగవలయును.

అనిపలికి యాస్త్రీలకుఁ జెప్పవలసినసంగతులను జెప్పి తెల్లవారుజామున నెవరును లేవకమున్నె వారు లేచి రేఁగవలసినమార్గములను సటస్థై వారు చేయవలసిన ప్రయత్నములను వారి కేర్పాటుగాఁ బలికి శంకరాజీ తన పినతండ్రితోఁ గూడ శయ్యాభిముఖుఁ డయ్యెను. ఆస్త్రీలును నెవరును లేవకమున్నె లేచి తెల్లవారకమునుపే పశ్చిమమార్గమున బయలుదేరి శ్రీకాకుళమును విడిచిరి.

ఏడవ ప్రకరణము.

మఱునాఁడు తెల్లవాఱినది. కాంభుక్తదౌర్జన్యమును వలని దుష్ప్రయత్నములను బూర్తిగ నెఱిఁగినవాఁడు గనుక శంకరాజీగారు హైమవతీలలితలయొక్క చరిత్రమును సమగ్రముగ నెఱిఁగినవాఁడె కాని మాధవరావునకుమాత్ర మావృత్తాంతము గొంత తెలిసినట్లును గొంత దెలియనట్లును నుండుటంబట్టి దానిం బూర్తిగ నెఱుఁగుట కైన యాతనియాత్రము ఆతనిం బాధింపసాగెను. ఆతని కావృత్తాంత మెఱిఁగింప నాత్రము శంకరాజీనిగూడ వట్టె యొనరింపఁ గడంగెను. కాఁబట్టి నాటియుదయమునఁ గలిగిన మొదటియవకాశమె వారి నిట్లు ముచ్చటింపఁ దార్కొలిపెను:—

„శంకరాజీ! నిన్నటి స్త్రీలయొక్క చరిత్రము కొంతమట్టుకుఁ దెలిసినది. తెలిసినంతమట్టుకు జాలిఁ బుట్టించుచున్నది."

„వారి కపకారి యైనకాంభుక్తదౌర్జన్యమును వారినిర్దోషత్వమును దెలిసిన యెడ నాదుశ్శీలునియం దసహ్యమును నానిర్దోషిణులయెడఁ గనికరమును నెవరికి పొడమదు?"

„కాంభుక్త యెవరు? అట్టి సౌశీల్యాదిగుణములు గలమానవతుల కేల యా దుశ్చరిత్రుఁ డపకార మొనరించెను?"

„పౌన్నాడాగ్రహాధిపతి. కాంభుక్తగారు ఈప్రాంతమున ప్రసిద్ధికెక్కిన క్రూరుఁడు, నిష్ఠాగరిష్ఠునివలెఁ గానఁబడును. ప్రతిగ్రామమునకు నీప్రాంతమున నతని నామోచ్చారణ భయము పుట్టించును. ఉత్తమస్త్రీలప్రవర్తనను జెరుప నెనకొల్పుట యం దితనిచతురోపాయములను నుపయోగపడుచుండును."

„రంగరంగ! ఇదా యాదుర్మార్గుని కాయుత్తమస్త్రీలవృత్తాంతమునఁ గల సంబంధము?"

„అవ్యాజశీలము గలయాయబలలయొక్క సౌందర్యమును బరికించినారుకదా!

„అవును; అట్టి దురవస్థలోనుగూడ నది శ్లాఘింపఁ దగియేయున్నది.

„హైమవతి పెనిమిటి పండితుఁడు, విద్యావ్యాసంగమున వారణాశి నవద్వీపము మొదలయిన దేశముల కరిగి రెండుసంవత్సరముల యినవి రాలేదు. ఆమెభర్త విదేశమున నున్నప్పటినుండియు నామెయొక్క శీలమును చెరుపుటకీపాపాత్ముఁడు ప్రయత్నించుచుండెనట. ఆసంగతి నాకుఁ దెలియుటకు కారణముఁగలదు."

„ఏమిటి ఆకారణము?"

„ఇచట పౌంజుదారునకు దగ్గిరబంధువుఁడు అమీరాఫీఖా యను మ్లేచ్ఛప్రముఖుఁడు గలఁడు. సర్కారులో వతనిమాట బాగుగా చెల్లుచున్నది. ఈపాపిష్ఠికాంభుక్త నామ్లేచ్ఛుఁడు చేరఁదీసినాఁడు. అట్టి పరమనీచుని జేరదీసినవాఁడు ఎట్టివ్యాపారము గలవాఁడో నేను వేఱె చెప్పనక్కరలేదు. హైమవతివిషయ మాదుర్మార్గపుభుక్తకుఁ గలిగిన దురుద్దేశ మటుండ యౌవనప్రాదుర్భావమున మెఱుఁగునందినమోహనాకారముగల లలితాంబ నామ్లేచ్ఛునకు సమర్పించి యతని యనుగ్రహము నంది యించుకైన నడ్డు లేకుండఁ దనదుర్వ్యాపారము లుపయోగించుచుఁ బ్రజలను వేచఁ దలంచినాఁడు. ఎంత ప్రయాసపడినను వాని యాటలు సాగలేదు."

„పాపము! దుర్మార్గుఁడు రత్నమువంటిపిల్లబ్రతుకు పాడుచేసినాఁడు. అంత లక్షణవతియైనకన్యక పరిగ్రహణయోగ్యరాలు కాదయ్యె! దేవయాన మొదలయిన బ్రాహ్మణకన్యలు వరింపఁబడిన నాటిచక్కనియాచారము లేమయినవో. అట్టియాచారమును మఱల స్థాపించుకులాభిమాని యెవఁడైన నుండిన బాగుండును. ఎన్నిశతాబ్దముల నుండియో మానుకొనినయాచారము నవలంబించుసాహసుఁడు లేఁడు"

„లేకపోలేదు. ధర్మశాస్త్రముఁ జదివి మంచిసాహిత్యము గలిగిన యొకతర్క విద్యార్థి యామెను వరించును."

„ఎవ రావిద్యార్థి? ఢిల్లీలో నున్న జగన్నాథమార్తాండపండితరాయని వంటివాఁడు."

„చిరకాలమునుండి మన పెద్దలచే క్రమముగా నీయాచార మేకారణమున నిషేధింపఁబడినదో కాని యిప్పు డవలంబించుట కర్హమైనదని మనకు దోఁచుచున్నది కదా!"

„శంకరాజీ! అవును. భోగ్యప్రాయమునఁ గూర్పఁబడినదాంపత్యము యుక్తమయినదే. సంఘము హర్షించదు."

„కక్కా! మన మిప్పుడు నూతనముగ వాడుకలోకిఁ దెచ్చుచున్నయాచారములను హర్షించునా! మనము మనతాతలవలె నీరుకావియంగవస్త్రములను ధరించి లేడి

డెక్కంతపిలకనుంచుకొని మైనిండ బూడిద పలదుకొని కొబ్బరియాకులచాపల మీఁదఁ గూరుచుండి వేదము వల్లించుటమాని తలనిండ గిరజా లుంచుకొని షరాయి అంగర్కాతొడుగుధరించి సేవావృత్తిచే మ్లేచ్ఛులలో మ్లేచ్ఛులవలెఁ దిరుగుచుండుటకు సంఘమేమి మనలంగూర్చి రోచించునో, అందు కేలవిచారింపఁగూడదు?"

"అవును. ఇపుడు సంఘాంగీకార మెంతవేగ మెట్లు గలుగును? లలిత వినయమయి వరుని ప్రోత్సాహింప వలెను."

ఇట్లెత్తికొనినయంశమునుగూర్చి మఱికొంతసేపు చర్చించి యంతట నిలుపుచేసి భోజనములకు లేచిరి. కావలసినసన్నాహము నొనరించి శంకరాజీ యాసాయంకాలమునందె తన పినతండ్రిని ఢిల్లీకిఁ బంపెను. మాధవరావు తన భ్రాతృపుత్రునియెడఁ గల బంధుప్రీతిచేత నతనికి ఢిల్లీయందె మంచియుద్యోగము సమర్చుటకు నతనితో నాలోచించెను. శంకరాజీ యాయాలోచనకు మిక్కిలి సంతోషముతో నంగీకరించి కాశీయాత్రకై తాను బయలుదేరినపుడు, ఆమార్గమున ఢిల్లీకి వచ్చి యాప్రయత్నమును జేయుటకు నిర్ణయించుకొనియెను. అనేకప్రియవచనములతో శంకరాజీ యతనినికొంత దూరము సాగ నంపుచుఁ గొంతసేపు పరస్పరాలింగనాదుల సంతోషించి యొకరినొకరు విడలలేక యుండ నెట్టకేలకు మాధవరాయఁ డతనికి నింటికి మరల ననుజ్ఞనిచ్చెను.

ఈప్రకారము తన పినతండ్రిని దిగఁబెట్టివచ్చి శంకరాజీ యొకమంచముమీఁద నాయాసముతో నొఱఁగెను. అతని యాయాసము తీరకమునుపె యొకభటుఁడు వీధిద్వారమునొద్దనుండి వచ్చి యెవరో యతనిదర్శనముకొఱకు దేవిడియం దిరువురు బ్రాహ్మణులు నిరీక్షించియుండిరని చెప్పఁగా నతఁడు వారిని తనయొద్దకుఁ దీసికొని రమ్మని యనుజ్ఞనిచ్చెను. రెండునిమిషములలో నాబ్రాహ్మణులు శంకరాజీపంతులుగారి సమీపమున నిలిచిరి. శాంభుక్తగారిని, అతఁడు దన దౌర్జన్యమునకై కూర్చిన యతనిసామాజికమును, నెఱుఁగనివా రాప్రాంతమున లేరు. ఈబ్రాహ్మణు లాసమాజములో ముఖ్యులు గనుక శంకరాజీగారు వారిని జూచినవెంటనె గుఱుతుపట్టి యిట్లు పలుకరించెను :—

శంకరాజీ—అయ్యలారా. మీరు శాంభుక్తగారి యాశ్రితులుగా నున్నారు.

బ్రాహ్మణులు—చిత్తము. ఇదివఱకు తమరు సెలవిచ్చినట్లు.

శంకరాజీ—మీముఖపరిచయ మున్నదికాని మీపేరుల నెఱుఁగను.

ఒక బ్రాహ్మణుఁడు—నాపే రానంద మందురు. ఇతనిపేరు విశ్వేశము.

శంకరాజీ—ఏమి మీవాక్యధ్వనివలన శంభుక్తగారి యనుగ్రహము మీయందుఁ దప్పినట్లున్నది?

విశ్వే—పూర్తిగాఁ దప్పినది. అప్పు డప్పుడు మావలన పద్దులఁ గట్టుకొని భక్త గారు మాకు బదులురూపముగా కొంతద్రవ్యము నిచ్చినారు. తరువాత మే మతనికార్యములలో చూపిననమ్మకమునకు మా కది బహుమానముగా విడిచిపెట్టినట్లు అనేక మాఱులు నిశ్చయముగాఁ జెప్పినారు. ఇప్పు డాయన యాఖరారుల నన్నిటిని దప్పి యా ద్రవ్యము నంతను మావలన జమ చేయుటకు మమ్మును బాధించుచున్నాఁడు. మాకు గ్రామములో నిలుచుటకు అవకాశము లేదు.

శంకరాజీ—మీపై నతనియాగ్రహమునకు కారణము నెఱుఁగుదును. మీ రతని కేపాటి బాకీ యున్నారు!

ఆనందము—ఇద్దఱమును జేఱి నూఱురూకలకును నతని పేర పద్దులు వ్రాసినాము. బదు లనుకయును నుచిత మనుకయును మఱికొంతద్రవ్య మప్పుడప్పు డిద్దరకును నిచ్చుచుండెను. దాని కేమిచిక్కు దెచ్చునో.

శంకరాజీ—మీహస్తాక్షరములతో వ్రాసినపద్దులను దీర్చుటకు మీవద్ద ద్రవ్య మున్నదా?

ఆనందము—నగదురూప మయినద్రవ్యము లేదు. పిత్రియమైనభూమి కొంచెము ఇద్దరికిని ఆగ్రామములో నున్నది. అభూములు వాని పేర క్రయచీటి వ్రాసియిచ్చి యా గ్రామమును విడిచి పోవలెనని నిశ్చయించుకొన్నాము. ఇఁక నాయనవలన మే మార్జించుకొనిన పాపసంగ్రహమె కాని ధనసంగ్రహ మేమియు నుండదు.

శంకరాజీ—బాగున్నది. మీ రిప్పు డేమిపనిమీఁద వచ్చినారు?

ఆనందము—నారాయణభట్టునకు హైమవతీ లలితలు పొందూరున కరుగుచు దారిలో గనఁబడినారు. సాయంకాలమునకు వారు ముగ్గురును గూఢాకృతులతో మా గ్రామముప్రవేశించి మాయింటిలోఁ బ్రచ్ఛన్నముగా నున్నారు. రేపు రాత్రి శ్రీహర్మ్యములో లలితాంబయొక్క హస్తమును రహస్యముగ నారాయణభట్టు గ్రహించును. ఆసంగతి మీకుఁ దెలియఁజేయుమని నారాయణభట్టు మమ్మును బుచ్చెను.

శంకరాజీ—సరె. నేను రేపు అచ్చటికి వచ్చుచున్నాను.

విశ్వే—ఇఁక ముందు మాజీవనమునకు మంచియాధార మేదైన తమవలనఁ గలుగునని యాశించుకొని యున్నాము.

శంక—ఇదివఱకు మీవృత్తి యేమి?

ఆనం—ఇదివఱకు మాకువృత్తి యేమని మనవిచేతుము? దుర్వృత్తిలో భక్త గారు బాగుగా మమ్ము నార్చి తేర్చినారు. అది బ్రహ్మహత్యవఱకును మమ్ము నడిపించినది. ఏమి మనవిచేతుము తమయెదుట? సిగ్గు తెనుగు బాగాచదువఁగలము వ్రాయఁగలము.

అమర్యాదగల మహమ్మదీయమానవకులయొక్క పరిచయము మాభుక్తగారివలన మాకుఁ గలిగినది గనుక కొంచెము హిందూస్తానీ మాటాడఁగలము.

శంక—మీకుఁ దగినవ్యాపారమును గల్పించెదను. నారాయణభట్టు ఆ స్త్రీలతోఁ గూడ కాశీకి ప్రయాణమగువఱకును మీరతనిని జాగ్రతగా కాపాడవలెను. ఆప్రయాణములలో స్త్రీలతోఁగూడ నతనిని కటకమువఱకును దిగఁబెట్టుఁడు.

ఉభయులును—చిత్తము. తమసెలవునకు మా కభ్యంతర మేమి?

శంక—మీ కిపుడు నే నొకయుత్తరమును వ్రాసియిచ్చెదను. మీకు నేను నియమించినపని యైనతరువాత నాయుత్తరమును ఇక్కడ శిరస్తాదారుగానున్న వీరకాయల బాలాజీపంతులగారికిఁ జూపుఁడు. మీరు నన్ను కోరినసదుపాయము మీ కగును. ఇఁక మీపనిమీఁద మీరు పొండు.

అనిపలికి లేచి యొకయుత్తరము వ్రాసి యానందముచేత నంచి యతఁడు వారిని పుచ్చెను. మఱునాఁడు లలితయొక్క పాణిగ్రహణము రహస్యముగా శ్రీకూర్మములో శంకరాజీ ఆనందము విశ్వేశము ఈముగ్గురియెదుటను ఏకరాత్రి దీక్షగా జరిగినది. శంకరాజీ నారాయణభట్టునకు హైమవతికిని లలితకును చెప్పవలసినసంగతులను చెప్పి వారి నచట విడిచి శ్రీకాకుళమున కరిగి తానునిర్ణయించుకొనినదినమున గోలకొండకు పయనమయి సకుటుంబముగా మార్గస్థుఁ డయ్యెను. ఆనందమును విశ్వేశమును నారాయణభట్టునకు నాయుంగవలతోఁగూడ సురక్షితముగానుండుటకుఁ దగినరహస్యస్థలమును నియోగించి యచటికిఁ దాము తరుచుగా వచ్చుచు వారి యోగక్షేమములను జూచుచుండుటకు వాగ్దానము చేసి పొన్నాడ కరిగిరి.

ఎనిమిదవ ప్రకరణము.

శ్రీకూర్మమునంగాని పొన్నాడలోఁగాని యానందమునకును విశ్వేశమునకును దక్క తక్కిన యందరకును, నారాయణభట్టు కాంభుక్తగారి ప్రోత్సాహమువలనఁ బరిమార్పంబడినట్టు లోకప్రతీతి వ్యాపించినది. హైమవతీ లలితలుగూడ నాత్మహత్య గావించుకొన్నట్టు లందరకు నమ్మకము గలిగినది. నాటిరాత్రి శ్రీకూర్మమునుండి నారాయణభట్టును సాగనంపి ఆనందమును విశ్వేశము నేగి భుక్తగారికిఁ జెప్పిన సంగతులవలన హైమవతీ లలితలవిషయ మతనికి నిస్సందేహముగ నిరాశ గలిగెను. బహిష్కారము నందినయాముప్పురిసంగతియును నాలుగునెలలకు నెక్కడనో యెవ్వరోకాని తెచ్చుట లేదు. ఇట్లాసంగతి చాలమట్టుకుఁ బ్రాత యైనది.

ఆ కాలమున పొన్నాడ శ్రీకాకుళమునకు సమీపమున నించుమించుగ నూఱు గడపలుగల నాలుగు బ్రాహ్మణవీధులును మఱి నాలుగువందల యితరజాతివారియిండ్లును గల యొక యగ్రహారము. భయముచేతనో ధనాశచేతనో బ్రాహ్మణు లా గ్రామమున నానా శాఖలవారయ్యు నందరును శాంభుక్తగారిమాట దాటక యెల్లప్పుడును మంచిదిరైనను చెడ్డదైనను, వతనియాజ్ఞను శిరసా వహించుచుండిరి. తెల్లవారకమునుపె కాకివలె మునిఁగివచ్చుచు నెత్తెదుబూడిద మైనిండ నలఁదుకొని ముక్కును గన్నులును మూసి కొని పెదవులఁ గదలించుచుఁ జేత భారెడురుద్రాక్షమాలం గ్రహించి త్రిప్పుచు జాము ప్రొద్దువరకును గూరుచుండి సమయము తటస్థించినపు డెట్టిపాపధనమున కైనను జే పాచుచు నేమాలతగవులంజూచినం దామెరైయె న్యాయము నన్యాయముగాను నన్యా యము న్యాయముగాను మార్ప నఘుటనఘుటనాసామర్థ్యము గలవారై తమ యిట్టిరహస్య కృత్యములఁబొడమదోసము దొలంగించుకొను నుద్దేశముననో లేక లోకము దమ్ము మెచ్చుటకో యఖండాన్నప్రదాన మొనరించువారై నేటి కాలమందును నక్కడక్కడ మనకుఁ గానవచ్చు ఖ్యాతిపురుషులవలెనె యీవిప్రముఖ్యుఁడును దనంత నిష్పాపరుఁడు లేఁడని మెచ్చుకొన నెన్నెన్ని బాహ్యచిహ్నములుగలవో యన్నిటిని నేమఱక నెలకు మూఁడింటికిఁ దక్కువగాకుండ విశేషాడంబరముతో బ్రాహ్మణసమారాధనలం జేయు వాడుక గలవాఁడై యుండెను.

మన మిప్పు డెందుకొనిన నాటి హాత్రీఃకాలమున శాంభుక్తగారి లోగిటిలో మిక్కిలి సందడిగా నుండెను. వారిగుమ్మములో డించఁబడిన గుమ్మడిపండ్లకును నరటి గెలలకును దక్కిన కూరగాయలకును మితిలేదు. ,,ఏకార్యం చేసినా శాంభుకత బాబె సెయ్యాల పెదారోదాలివాల'' అని వాపోవుచు నొక్కొక చేల చల్లపిడతనో నేతికుండనో పట్టుకొని తక్కినచేతఁ జింపిరితలల బరుకుకొంచుఁ దెల్లవారకమునుపు మండియు వారియింటికి హాళికాంగనలు రాకపోకలం గావించుచుండిరి. పెద్దగిండ్లచే మూడుబండ్లు నింపి మిక్కిలి కండపుష్టిగల పదుగురు బ్రాహ్మణులు జలార్థమై కొలను వంకఁ బోవసాగిరి. ఇట్టి సందడి కొంతమట్టుకు తగ్గఁగా సూర్యోదయ మగునంతకు నొక వెండి కుడకలో నక్షతలు గలిపి పట్టుకొని కుంకుమబరిణెఁ జేల నిడుకొని తన చిన్న భార్య తనవెంట రాఁగా భుక్తగారు గుమ్మము డిగి యావీథిఁ దన యెదుటిబారున మొదటి గడప నెక్కి తలుపు దట్టి గట్టిగా ,,ఆనందం'' అని పిలిచి లోపలనుండి మఱి మాఱు పలుకు లేక యుచటు వాసి దానితరువాత గుమ్మము నెక్కి యంతకన్న గట్టిగా దట్టుచు ,,విస్సా' విస్సా!'' అని రెండుమాఱులు పిలిచి యుచటను దొంటిభంగినే కాఁగా మూఁడవ యింటిద్వారము బయలయి యుండ నాయింటిలోపల కరిగెను. వెంటనె యిరువదిరై

డేడులప్రాయము గలపురుషుఁడు భుక్తకును నంతకు రెండుమూఁడేడులు దక్కువ యీడు గలచేడియ భుక్తగారి భార్యకును నెదు రైరి. భుక్తగారిభార్య తనకేల నున్న బరణి తెఱచి యింతకుంకుమ దీసి తన కెదు రైన కాంతనుదుట బొట్టిడిన వెంటనే యా యిరువురు స్త్రీలును నేదో ముచ్చటించుచు లోపల నొకగదిలో కరిగిరి. భుక్తగారి కెదు రయిన పురుషుఁడు అతని కేల నున్నకుడుకలోఁ దనతర్జని న్ముంచి నుదుటఁ జుక్కనిడి కొని లోపలివాకిట నతని కెదుట నతినిధివినయములతోఁ జేతులు జోడించి నిలువ వారి కిట్లు సంభాషణ యారంభమయినది:—

కాంభుక్త—ఔరా! గోపిగా! మీయన్నలుఁ ఆనందగాఁడు బిస్సిగాఁడు ఎక్కడకుఁ బోయినారురా? ఏమిరా మనయూరులోన నాయకత్వము! మాయింట సమారాధన యున్న సంగతి వారికిఁ దెలియలే దటరా! తలుపు గట్టిపెట్టుకొని యింటియిం టెటు పోయినారు! చూడు వీరికి వచ్చినయాగడము! అయినను, వీ రిద్దరును పూర్వము నా పనియంటే యెంత నడుముగట్టుకొని తిరుగుచు నుండువారో నాలుగయిదుమాసముల నుండి యంత నిర్లక్ష్యముగా తిరుగుచున్నారు. పోనీ, పోనీ, చిన్నప్పటినుండియు మనదగ్గిర మసలుచున్నారు అని యూరకొను చుంటే, చూడు వీరికి వచ్చిన యున్మాదము! ఇల్లు చోరఁబడిన వాసాలు లెక్కపెట్టువారు కదా వీ రిద్దరును. ఈభడవా కాలము మంచికి పనికిరాదు. గ్రామమర్యాద విచారించి కాని వీరిపని చిటికలో జాగ్రత పెట్టఁగలను. అయినను వచ్చినతరువాత మోకాలుమీఁద బుఱ్ఱఁబెట్టుకొని విచారించుకొమ్మని చెప్పు. కన్నులఁ గానకుండ నున్నారు.

గోపాలస్వామి—లేదులేదు. ఎంతమాట! తమ కాగ్రహము వచ్చిన నిలువఁ గలమా! పిచ్చుకమీఁదనా చంద్రాయుధము? గుండెలు దీసినపని! మాయన్నలు మీయాజ్ఞ నతిక్రమించి యేచెరువునీరు త్రాగఁగలరు! నిన్నరాత్రి బండితో మా యింటికి ముగ్గురు మాపడమటిచుట్టాలు వచ్చినారు. వారి కేదో శ్రీకూర్మములో మ్రొక్కుబడి యున్నది. ఏదో మా వదినెగార్లకుఁ గూడ మ్రొక్కుబడి యున్నది. వీ రందరును గలసి రాత్రి శ్రీకూర్మమునకు వెళ్ళిరి. అంతియకాని తమరు అలాగున సెల విచ్చుట ధర్మమా?

భుక్త—భడవా! నీవు వారికన్నను టక్కరివి. మీకు పడమటను నే నెఱుఁగనిచుట్టా లెవరురా?

గోపాలస్వామి—(జన్నిదము చేతఁబట్టి) గాయత్రిసాక్షి. నామాట అబద్ధము కాదు. జామురాత్రి కిద్ద రాడుపడుచులును ఒక కుఱ్ఱవాఁడును బండితో మాయింటికి వచ్చి నారు. మాయమ్మ నాముసలమ్మ నడుగవచ్చును. వా రెక్కడనో పడమట కశింకోట

లో నున్నారని నే ననుకొనుచు కాని వారిని మాయమ్మయును మాయన్నలును విడిచి నే నెప్పుడును బాయలేదు. నామాట చెప్ప నేమున్నది? నే నెప్పుడును శ్రీకూర్మపు పేరు దాటి యవతలకు వెళ్ళినవాఁడను గాను.

భక్త—(మనస్సులో) అన్నా! రాత్రి వీరియింటికి వచ్చినముండ లిరువురును హైమవతీ లలితలే యేమో. ముండ లిరువురును బ్రతికియే యున్నారా! కానీ బ్రతికి యున్న చెప్పకు. ఎప్పటి కయిన నాకోరిక ఫలించును. భట్టుగాని విషయ మాదగా ఖోర్లు ఆనందంగాడు విస్సడు చెప్పినసంగతులు నిజమని యశ్రద్ధ చేసినాను. అయినను, వానిం గడతేర్పక యీ కడతేర్చినట్లు వారు నాయొద్ద బొంకఁగలరా! అప్పటికి వారికీపోఁగాలపుబుద్ధి నాయొద్ద పుట్టలేదే. ఆముండలను మతి యే బ్రహ్మచారిముండ కొడుకు కాశ్రయించినాఁడో. నాలుగుగోడలనడుమ నున్నంతసేపే కాని యొంతినడుము గట్టినయాడుఁబడుచు లైనను వీధిఁ బడినతరువాత వారి యట్టికట్టు నిలుచునా! బంధువులు గనుక గాలను గడుపును బట్టుకొన్న నెంత విధము చెడినను నుపేక్షించలేక యానందముగాఁడును విస్సఁడును ఆముండల కేదో సహాయమున కీపాకు పన్ని శ్రీకూర్మమునకుఁ బోయినారు. ఈ పోలిముండకొడుకులను మన ప్రక్కనుండి తూలగొట్టుకొనకూడదు. వారి నిప్పుడు బాకీలవసూలుకై యంత బాధించుట నాది పొరపాటే. తెల్లవారినవెనుక నయిన నాకీముండగొడుకులె నడుము గట్టి నిలువవలెను గాని యీ యగ్రహారములో వీరిని మించినసాహసులు లేరు. కానీ, ఇంతలో నేమిచేదును! భోజన మయినతరువాత శ్రీకూర్మమున కేగి యచటి సమాచారమును దెలిసికొని యానందుగాడిని విస్సిగానిని నయమునను భయమునను గూకలు వైచి వారిచేతులలో నాలుగేసివరహా లుంచెదను. (ప్రకాశముగా) గోపిగా! అందరమును, అగ్రహారములో నేకకుటుంబములాగున నున్నాము. మనవారిద్దరును వచ్చినతరువాత చెప్పు. ప్రొద్దెక్కుచున్నది తరువాత మాటాడుదము. ఈరోజున నెవరియింటను వేరే యగ్నిహోత్రము చేయవద్దని నాయభిప్రాయము. మాయింట నేశాఖవారి కాశాఖబ్రాహ్మణుఁడు వండుచున్నాఁడు.

ఇట్లు పలికి భక్త భార్యాసమేతుఁడై యాగృహము వెడలి గుమ్మము గుమ్మము నెక్కి దిగుచు గానవచ్చినపురుషు నెల్ల నెదుట బొట్టుంచితానని గానవచ్చినదాని నెల్ల కాటుక బొట్టునుంచి తన భార్యయు గ్రామములో బ్రాహ్మణుల నందరను దమయింటికి భోజనమున కాహ్వానము చేసి జాముప్రొద్దెక్కినంతకు నింటికివచ్చెను. ఇట్టి సందడి రోజులలోఁ దప్ప తక్కినపు డెల్ల భక్తగారి చంపకాసవమున భవనదాసితో నైన నిలిచి యొకనిముస మైన మాటాడుటకు స్వేచ్ఛలేక వంటయింటిగుమ్మము దాటుటకు వాటము

గాక యుండు వాడుకగలభుక్తగారిచిన్నభార్య యారోజున జనసంకులం బయిన వారి యిల్లంతట చకచక స్వేచ్ఛగాఁ గెలలాడసాగెను. రెండుజాములకు వంటలైనవి. తత్ప్రభృతి భుక్తగారినియోగమున బ్రాహ్మణుల స్నానములకు నిమంత్రణము సేయువారు కొందఱును బ్రాహ్మణుల భోజనములకు రండని వేగిరించువారు గొందఱును నై భుక్తగారి కార్యనిర్వాహకులు ఇంటింటను జాముపఱకును గగ్గోలు పుట్టించిరి. అయినను భుక్తగారియింటి కందఱును వచ్చునఱకు వండినపదార్థము లన్నియు చల్లారి బారులు దీర్చి విస్తరంటలు వైచి వడ్డించునంతకుఁ బడమట నాలుగుగడియలప్రొద్దుమాత్రమె యున్నది. పిమ్మట భుక్తగారు ప్రతిపఙ్క్తిని బరికించి ప్రతిపురుషుఁడును వచ్చెనో లేదో యని తిరుగుటయందు మఱియొకగడియ పట్టినది. నాఁడిట్లు గ్రామమునఁ గలనివాసులు వితంతువులు తరుణులు వృద్ధులు బాలురు బాలికలు ప్రతిస్త్రీయును ప్రతిపురుషుఁడును నొక్కఁడైన నుండిపోక యెల్లశాఖలవారును నత్యుత్సాహముతో భుక్తగారి లోగిట భుజించుచుండ గ్రామమున నేదో గొప్పసందడి యగుచుండి నట్లు తోచెను. అంతవఱకును భుక్తగారు భోజనమునకుఁ గూర్చుండ లేదు. అట్టి యాకస్మికమయినయల్లరిచే నచట నుండినయందఱును గ్రామమునకు నగ్గి తగిలెనో లేక మఱియేమి యుపద్రవము సంభవించెనో యని గుండె లదర తొందరపడి లేవఁబోవుచుండ భుక్తగారు "తొందరపడకుండు. లేవవద్దు. కారణముఁ దెలిసికొని వచ్చెదను" అని పెద్ద ధ్వనితో నరచుచుఁ బరుగెత్తి వీధితలుపు దెఱచిచూచి మఱల తలుపువైచి భోజనస్థానములకడకు వచ్చి "మఱియేమియులేదు. భయ పడవద్దు తొందరపడవద్దు. ఎవరో శూద్రులు జగడ మాడుచున్నారు" అని పలికి వారి కందరికిని గొంతమట్టుకు నిబ్బరము గలుగఁజేసెను గాని యంతకంత కాయల్లరి సమీపించుచు తుదకు గుజ్జుపుదాడియని స్పష్టమయి భుక్తగారితలుపునఁ దలుపు బ్రద్ద లయినంత గొప్పచప్పు డయినది. అప్పుడేమిచేయుటకును దోచక యెటు పారుటకును వీలు పడక యుత్తరాపోశనముల మఱచియే లేచువారు కొందఱును, బుడిసెడు నుదకముం గ్రోలి లేచి విస్తరంటలం ద్రొక్కుకొనుచుఁ బార నుంకించువారు గొందఱును, జితచిత భుక్తశేషము లయినపదార్థము మట్టిపైచుచు వెఱ్ఱియెత్తి నట్టులు తొట్రుపాటుతో నాలుగువంకల నక్కడక్కడ నే గ్రుస్సువారు గొందఱును బెద్దపెద్ద కూకలువేయువారు కొందఱును లేవలేక గోడల నొఱఁగి నిర్జీవప్రతిమలవలెఁ జాపట్టువారు గొందఱును నై స్త్రీలు పురుషులు బాలురు వృద్ధులు నొకరినొకరు రాసికొనుచుఁ బారఁ దమకించుచుండ నా డాస్థలం బల్లకల్లోలమై యుండె. తలుపులు వీడినవి. నలువదిమందికిఁ దక్కువగాని నడుప్రాయపువారైనముష్కరతురుష్కాశ్వికులు గుఱ్ఱముల బైట నుంచి భుక్తగారి లోగిలి ప్రవేశించిరి.


తక్కిన మఱి నలువంద్రు ప్రతివిప్రగృహమునను దామెఱయి నాలుగుగడియలు చిందులు ద్రొక్కిరి.

గ్రామముననెల్ల నింతభయోద్రేక మొందిన నంత యాకస్మికముగా బ్రాహ్మణ వీధుల నన్నిటిని జుట్టుముట్టిన యాయాశ్వికులు ధనవంతులయిండ్లను దోఁచికొనిరా? వా రొకసురకాని నైనఁ గైకొని పోలేదు. అంతసందడిలో నొకముదుసలి కైన నొకకందు కైన నిసుమంతయైన హాని కలిగెనా? లేదు. మఱి వారి యీదుండగమునకుఁ గారణమేమి? ఇది హైమవతీ లలితలవిషయ మైన భుక్తగారి దుర్న్యయవృక్షమునుండి పడిన దురంతఫలము. భుక్తగారి కుటుంబము మొదలుగా రెండువేలకుఁ దక్కువకాని విప్రజనము వర్ణమునుండి బహిష్కారము నందిరనుట దక్క నాటి ముసల్మానుల యుచ్చాటివ్యాపారము ఇటీవలి వారివలన ననేకవిధముల నూహ్యమెకాని నేటికిని లోకమునకు గూఢమె.

జాము రాత్రికి గుఱ్ఱపుదాడి యంతయు నదృశ్యమయ్యెను. మఱి యొకజాము నకు నచ్చటచ్చట దాగియు నక్కియు ముక్కియుఁ బాఱియు నదివఱకుఁ గానరాకుండిన వా రెల్ల నొక్కరొక్కరె తమతమ యిండ్లను జేరిరి. ఇట్లింతయల్లరి జరిగినను నొక్కని కైన నొకగాయము దగిలె ననికాని యొకఁడైన తెగటారె ననికాని యొకఁడైన నొక కాసయినఁ గోల్పోయె ననికాని యాగ్రామమున వాఁడు విచారించలేదు కాని యాశ్వి కులు పోయినవెంటనే కాంభుక్తమాత్ర మొకమాఱు తనయింటిలోపలి కరిగి గది గదిం దిరిగి పైకివచ్చి గ్రామ మంతట నీయాజాతివారిది యనక ప్రతిగృహమును ప్రతి కుటీరమును వెదకుచు గొందిగొందికి మిద్దెమిద్దెకును వీధివీధికిని తిరిగితిరిగి చూచి చూచి యంతటఁ దనివివోక యూరు విడిచి చుటును వెఱ్ఱి యెత్తినవానివలె తోటలను గళ్లములను గడ్డలను గుడ్డెలను శక్తికొలఁది నన్నిచోటులను రోయుచు తెల్లవారు వఱకును గ్రామమునకుఁ బ్రదక్షిణము నొనర్చి సూర్యోదయ సమయమునకుఁ దనవీధియరుఁగు మీఁద నుస్సురని యూర్పుచుఁ గూర్చుండెను. అంతవఱకును నతని మనోవ్యాకులమునకుఁ గారణము కేవలము గతదినమున మహమ్మదీయాశ్వికులయల్లరి యనియె యెల్లవారును నూహించిరి. ఆరో జెల్ల నతని మనోవ్యాకులత మారలేదు. దాని నిజమైనకారణ మతని యింటిలోనివారికిఁ దక్క తక్కిన యెవరికిని తెలియలేదు.

మఱునాటి యుదయమున కప్పుడె పొన్నాడలో జరిగిన మ్లేచ్ఛ వ్యాపార వార్త చుట్టుపట్ల నూరూర వ్యాపించినది. దానిఁగూర్చి పలువురు పలువిధములుగా గుసగుస లాడుచుండిరి. దగ్గిరదగ్గిర గ్రామములనున్న బంధువులును స్నేహితులును పొన్నాడ కేదో గొప్ప నష్టమును మహమ్మదీయాశ్వికులు గలుగఁజేసిరని పరామర్శిం చుటకు వచ్చుచుండిరి.


ఇంతవఱకు మనము తెలిసికొనిన యంత్రభాగములలోఁ గూజా యీరెండు పటములయందును కూ గుర్తుగాఁ గనుపఱుపఁబడినది. ప్రాథమికమండలమును 6 వ పటమున మ గుర్తుగాఁ గనుపఱుపఁబడినది. ఈపటమునందే ప్రథమ మండలపుకమ్మి ప గానుఁ బ్రక్కకప్ప క గాను ప్రక్కకప్పపెట్టె పె గాను ఆవిరిమార్గములు ఆఆ లుగాను కూజామూతలు ము ము ములుగాను గనుపఱుపఁబడినవి. ఇందు కూజా యేకఖండముగా బీటిత [illegible] త పోయఁబడియుండును. ఇయ్యది వెలుపలి చూపుల కెంతమిట్టి పల్లములుగా నున్నను దీనిలోపలఁ జేయఁబడిన రంధ్రముమాత్రము మిక్కిలి నున్ననిదిగాను నాద్యంతము సమమయినవ్యాసము గలదిగాను, నునుపుగలదిగాను, నుండును. ఈరంధ్రమునందు మ ప్రాథమికమండల మాడుచుండును. ఇది యొకప్రక్కనుండి యావలి రెండవప్రక్కకు పోనియ్యనంతటి బిగువుగను, తొనటునిటు ఆడుచుండునపు డెక్కడనుఁ బట్టుపడక తేలికగా నాడునంతటివదులుగనునుండును. ఈ ప్రాథమికమండలము యొక్క మధ్యభాగమున కనుపఱుపఁబడిన యాదోకరంధ్రమునందే ప్రథమ మండలపుకమ్మియొక్క ఆదోకగానుండు ఒకచివర చొప్పింపఁబడి వెనుకభాగమున నొకబలమయిన



5 వ బింబము.

మరదిమ్మను త్రిప్పుటమూలమున బిగియింపఁబడి యున్నది. కూజాయొక్క రెండు చివరలను అంచులు విడిచిపెట్టఁబడియుండును. ఇట్లువిడిచిపెట్టఁబడినకూజాయొక్క యెడమప్రక్క నందుఅంచునకు ముము కూజామూతయును, కుడిచివరనందు

అంచునకు మును కూజా మూతయును చన చక్రమును మరి మేకులమూలమున జతపరుపఁబడియుండును. ఈకూజామూతలు రెంటిలోను వెనుకటిదానియందుఁ బ్రథమమండలపుకమ్మిని బిగియించుచున్న దిమ్మ చొచ్చుటకుఁ బల్లమును, యెదుటిమూత మధ్యమునఁ బ్రథమమండలపుకమ్మి చొచ్చుట కొకరంధ్రమును చేర్పరుపఁబడియుండును. ఈ మండలపుకమ్మియొక్క రెండవచివర నీరంధ్రము గుండ వెలుపలకు తీసికొని రాఁబడి దానికి ఒక అడ్డుశిరము (Cross Head) ను స్థాపితముగా నుండునటుల (బిం 5,6) జతపరుపఁబడును. ఈయడ్డుశిరమున కిరుప్రక్కలను (బిం 5) లను చిమ్ములు విడిచిపెట్టఁబడియుండుటచే నీచిమ్ములు రెండును మామూ (బిం 6&5)లను మార్గదర్శకముల (GuideBars) మధ్య నున్న నిమార్గమున జాడుచుండును. ఇందువలనఁ బ్రాథమికమండలము కూజాలో నటునిటుఁ దిరుగుచుండునప్పుడు ప్రథమమండలపుకమ్మి వెనుకకుఁగాని పంగిపోవుటకుఁగాని వంకరమార్గమున నడచుటకుఁగాని యవకాశము లేక ఋజుమార్గమున ధారాళముగా రాకపోకలు చేయుచుండును. ఈప్రథమమండలపుకమ్మి కూజాయొక్క ముందరికప్పునుండి తీసికొని వచ్చునప్పు డచ్చట చేయఁబడిన రంధ్రము వెంబడిని కూజాలోని యావిరి వెలుపలకు రాకుండ నచ్చట అ (5 బిం) యను అడుముడు పెట్టె (Stuffing Box) యేర్పర్చఁబడి యుండును. ఈపెట్టె నమర్చువలసీవరీతి ముందుదానియుచితస్థానమున బాగుగాఁ జెప్పఁబడును.



6 వ బింబము.

అడ్డుశిరమునకు (5,6బిం. త) తగులుకమ్మి (Connecting Rod) యనునొకకమ్మికూడ జతపర్చఁబడి యుండును. ఈతగులుకమ్మి ప్రథమమండలపుకమ్మివలె అడ్డుశిరమునకు కదులుట కవకాశము లేనటుల స్థాపితముగా నమర్చఁబడక క్రిందికిని మీదికిని నూగులాడుట కవకాశ ముండునటుల జతపర్చఁబడి యుండును. ఇట్లీతగులు

కమ్మీయొక్క యొకచివర వర్తుళాకారముమూలమునఁ బ్రథమమండలపుకమ్మీకి జతపరుపఁబడియుండు, రెండవతుద (ఒ 5 బిం) క్రాంకుమేకు (Crank pin) మూలమున నొక బలమయిన ప్రధానపుఇరుసు (ఇ 5, 6 బిం) (Crank axle) నకు జతపరుపఁబడి యుండును. తగులుకమ్మీ నీక్రాంకుయిరుసుతో జతపరచునపుడు కూడ కదలుట కవకాశములేక స్థాపితముగా నుండునటుల మాత్రము జతపర్చక తగులుకమ్మీయొక్క కూర్పులో క్రాంకుమేకు ధారాళముగా ఆత్మప్రదక్షిణములు చేసికొను చుండుటకై యనఁగా గుండ్రముగా తిరుగుచుండుటకై యవకాశ ముండునటుల సమర్పఁబడి యుండును. ఈక్రాంకుయిరుసు 6 వ యాకారపటమునందు ఇఇ గాఁ బ్రదర్శింపఁ బడినది. ఇరుసుమధ్య నుండు క్రాంకు పటమునందు చక్కఁగ కానుపించకున్నను అది [] యీ విధముగా నుండునని యందుఁ జూపఁబడిన చుక్కలవలనఁ దెలిసికొనునది. ఈ క్రాంకువల్లనే యీయిరుసున కీపేరుగలిగినది. ఈక్రాంకు మూలముననే ప్రథమమండలపు కమ్మీయొక్క ముజాగమనమును నీయిరుసు వలయముగా మార్చఁగలుగుచున్నది. ఇయ్యది 5,6 వ పటములయందుఁ జూపఁబడిన ఎఎ లను రెండుఎత్తుదిమ్మల (Bearings) లోఁ దిరుగుచుండును. ఎత్తుదిమ్మ లిక్కడ రెండుమాత్రమే కనుపరుపఁబడినను సందర్భానుసారముగ నాలుగు, అయిదు, ఇంకను నెక్కువగనుగూడ చేర్పరుపఁబడుచుండును. వీనిఁ గూర్చియు వాని యుచితస్థలమునందే పూర్ణముగా వివరింపఁబడును.

క్రాంకుయొక్క పొడవును కనుఁగొనవలయు ననిన క్రాంకుమేకుయొక్క కేంద్రమునకును క్రాంకుయిరుసుయొక్క కేంద్రమునకును నుండుదూరమును మాత్రము తీసికొనవలసి యుండును. అనఁగా:—ఆరెండు కేంద్రములకును నుండుదూరమే క్రాంకుపొడవని తెలిసికొనవలయును. ప్రాథమికమండలము కూజాలో ఒకతుద నుండి రెండవతుదకు నడచెడుదూర మెప్పుడును సరిగా నిందుకు ద్విగుణమైయుండును.

ఇంతవఱకు మనముచేసినపని మొట్టమొదట నావిరిబావను నిర్మింపవలసిన విధమును జలమును పోయవలసిస్థానము చేర్పరుచుకొనుటయు నం దగ్నిజ్వాలలు రగుల్కొల్పి నీటిని కాచి యావిరిని గలిగించువిధమును పిమ్మట నాయావిరిని కూజాలోనికి తీసికొనిపోయి ప్రాథమికమండలముపైఁ బ్రయోగించుమార్గమును ప్రాథమిక
మండలపుకమ్ములకును, మండలపుకమ్మి తగులుకమ్ములు, తగులుకమ్మి క్రాంకుం
నుండుసంబంధమును గొంతవఱకుఁ దెలిసికొంటిమి. ఇప్పుడు మన
నొక్కసారి పరీక్షించి యాఫలితమును జూచుకొనినఁగాని ముందు
కార్యములయం దుత్సాహముగా నుండదు. కావున నిప్పుడు
త్రికభాగములను పనియందు పెట్టినట్టు తలంతము.

ఇందులో వావిరిఖానయందు నీళ్లుపోసి యగ్నిని ప్రజ్వరిల్లఁజేసినయెడల వావిరి పుట్టుట కేసందియము నుండదు. కావున నట్టియావిరి యావిరిగొట్టము(గొ 6 బిం) వెంబడిని దీసికొనివచ్చి ప్రాథమికమండలముయొక్క వెనుకభాగమునఁ బ్రయోగించితి మని తలంతము. అప్పుడు జరుగుపని యాయావిరి ప్రాథమికమండలమును కూజాలో ముందునకు గెంటివేయుటకై యుండును. అట్లు ప్రాథమికమండలము కూజాయొక్క మధ్యభాగమునకు గెంటఁబడునప్పటికి దాని నాశ్రయించుకొని యున్న మండలపుకమ్మికూడ ఋజుమార్గమున ముందుకు గెంటఁబడును. పిమ్మట నడ్డుశిరము మూలమున మండలపుకమ్మితో జతపరుపఁబడియున్న కొక్కెమేకుగూడ ముందుకు గెంటఁబడును. కాని దాని రెండవచివర కొక్కెమేకునకు జతపరుపఁబడియుండుటచే నది సరళమార్గమున నడుచుట కవకాశములేక వలయాకృతిగా మాత్రమే నడచుట కారంభించి 5 వ పటమున ఓ గుర్తుకడకుఁ జేరుకొనును. తదుపరి ప్రాథమికమండల మావిరివలనఁ గూజాయొక్క ముందుచివరవఱకును గూడ గెంటఁబడినయెడల నప్పుడు కొక్కెమేకు ఇంకను వలయముగనె తిరుగుచువచ్చి తన పూర్వపుస్థానమునకు వ్యాసమున తిన్నగా నెదుటిముఖమునకు వచ్చిన ([illegible] బిం) స్థానమునకుఁ జేరుకొనును. అనఁగా నిప్పుడు కొక్కె 6 వ పటమున చుక్కలుగాఁ గనుపరపఁబడిన స్థానమునకుఁ జేరుకొను ననుట. ఈతరుణమున మనము ప్రాథమికమండలముయొక్క వెనుకభాగమునకు వచ్చుచుండు వావిరినిఁ గట్టివేయుటయే గాక యదివఱకు దానివెనుక నుండు పని చేసిన చల్లయావిరిని బహిర్వాయువునకు విడిచిపెట్టుచు వెంటనే ఖానమండి క్రొత్తయావిరిని ప్రాథమికమండలముయొక్క ముందటివైపునకు విడిచిపెట్టవలయును. ఇప్పుడు ఆవిరిబలమువలనఁ ప్రాథమికమండలము వెనుకకు గెంటఁబడుచుండుటచే దానికిబిగియింపఁబడియున్న మండలపుకమ్మి యడ్డుశిరములు కూడ వెనుకముఖమునుబట్టి నడచుట కారంభించును. వెంటనే యీయడ్డుశిరముతో జోడింపఁబడియున్న తిగులుకమ్మియు, దాని కొనకు తగిలింపఁబడియున్న కొక్కెమేకును, గూడ మరలుముఖముఁబట్టి యదివఱకు తాము చేసియున్న వర్తులగమనమునందు కొడనయుండు మండలార్థమును బూర్తిఁ[illegible]టుట కారంభించును. ఇట్లు ప్రాథమికమండలము కూజాయొక్క వెనుకటిచివర [illegible]ప్పటికి కొక్కెమేకు కూడ తన యథాస్థానమునకుఁ జేరుకొని తన కేంద్ర [illegible]ంద్రవినిందునున్నను జట్టిన దాను. అప్పుడు కొక్కె యిరుసుయొక్క [illegible]నున్నయొక్క కేంద్రపై యుండును. ఈవిందునున్నయొక్క [illegible]లోఁ ప్రాథమికమండల మొకచివరనుండి రెండవచివరకు నడ[illegible]. అనఁగా:—కూజాలోఁ ప్రాథమికమండల మొకతడవ

ముందువకువచ్చి తిరిగి వెనుకకుఁ బోయినయెడల కొక్కెమేకుయొక్క మారుకొక్కె యిరుసుచుట్టుఁ బ్రదక్షిణము చేయునని తెలుచున్నది. ఈపైకార్యముయొక్క ఫలితార్థమునుబట్టి చూడ నింతవఱకు మనము చేసినపని యంతయుఁ దృప్తికరముగానే కానుపించు చున్నది.

ఇఁక మనయంత్రమునం దుండులోప మంతయు ఆవిరి ప్రాథమికమండలము యొక్క వెనుకభాగమునకు వచ్చి యామండలమును గూజాయొక్క ముందరిచివరకు పూర్ణముగాఁ ద్రోసివేయుటతోడనే వెనుకకు వచ్చుచుండెడు గ్రొత్తయావిరిని గట్టి వేయుచుఁ బ్రాతయావిరిని బహిర్వ్యయమునకు విడిచిపెట్టుటయును నాసమయముననే ప్రాథమికమండలముయొక్క ముందువైపునుండి బహిర్వ్యయమునకుఁ బోవుచుండిన యావిరి వ్యయపుమార్గమును గట్టిపెట్టుచుఁ గ్రొత్తయావిరిని లోపలకు రానిచ్చుటకుఁ గాను ద్వారమును దెరచుటకును దగినసాధనమును దెలిసికొనక పోవుటయే యై యున్నది. ఈలోపమును దొలఁగించుకొనిన యెడల నిఁక మనయంత్రముచే జయప్రదముగాఁ బనిఁ జేయింపవచ్చును. కావున ముం దందుల కయి ప్రయత్నింతము.

సామాన్యముగా నావిరియంత్రముల నిర్మించుటలో మిక్కిలి కష్టమైనభాగము ప్రక్కకప్పుల నేర్పరచుకొనుటయే యని చెప్పవచ్చును. ఈప్రక్కకప్పు లావిరిని నేయేసమయములయం దెంతెంత ప్రాథమికమండలముపైఁ బ్రయోగించు చుండవలెనో యట్టి తమవిధులను క్రమముగా నెరవేర్చుకొనుచున్ననే గాని మన యీయావిరి యంత్రము లాభప్రదమయినదిగను జయప్రదమయినదిగను బనిఁ జేయఁజాలదు. కావున నయ్యది మన మించుక యెక్కువశ్రద్ధతోఁ గమనించవలసిన విషయముగా నున్నది. ప్రక్కకప్పు యాడుచుండెడుగదిని ప్రక్కకప్పుపెట్టె (Side Valve Box) యని పిలుతురు. ఈపెట్టెను సామాన్యముగాఁ గూజాతోనే కలిపి యేక ఖండముగా పోతపోయు చుందురు. ఐనను కొన్ని పెద్ద యంత్రములయం దిప్పుడిప్పుడు వీనిని బ్రత్యేకముగనే పోతపోసి కూజాతో మరమేకుల మూలమున జతపర్చుచున్నారు. ఇయ్యది సులభ మయినమార్గమే యయినను ఇప్పుడు మన మాలోచించురీతి చిన్న యంత్రములయందుమాత్ర మిది యంతగా నుపయోగకారి కాదు. ఇప్పు డిచ్చట వివరించఁబోయెడు ప్రక్కకప్పుపెట్టె కూజాతోడనే కలిపి పోతపోయఁబడి యుండుటను 6, 7, 8, పటములవలన చక్కఁగా గ్రహింపవచ్చును. వీనియందు కనుపరుపఁబడిన అఅ లు ఆవిరిమార్గము లనియు నీయావిరిమార్గముల వెంబడిని గ్రొత్తయావిరి లోపలకుఁ బోనిచ్చుటకును లోపల నుండు ప్రాతయావిరిని వెలుపలకు విడిచిపెట్టుటకును (క 6 బిం 7, 8 బిం) యొకప్రక్క కప్పు ఏర్పరుపఁబడి యున్నదనియు నిది

వఱకే తెలిసికొని యున్నాము. ఆవిరి బావనుండి తీసికొని రాఁబడిన యావిరిగొట్టము (నొ 6 బి) ప్రక్కకప్పుపెట్టెకే జతపరుపఁబడి యుండును. కావున మనము బావనుండి యావిరిని విడిచిపెట్టినతోడనే యది తిన్నగా ప్రక్కకప్పుపెట్టెకు వచ్చి చేరును. ఆసమయమునఁ బ్రక్కకప్పు, ఆవిరిమార్గములను రెంటిని మూసివేసి యుంచిన యెడల నావిరి కూజాలోనికిఁ బోఁజాలక ప్రక్కకప్పుపెట్టెలోనే నిలిచిపోయి యేవిధమైనపనినిగూడఁ జేయఁజాల కుండును. ప్రక్కకప్పుయొక్క యీస్థితి 6వ పటమునఁ గనుపరుపఁబడినది గాని యంతకన్న 7వ పటమున స్పష్టముగాఁ జూడ వచ్చును.

ఈ7వ పటమునందుఁ బ్రాథమికమండలము కూజాయొక్క వెనుకటిచివరను గనుపరుపఁబడినది. ఇప్పు డీప్రాథమికమండలమును గూజాయొక్క ముందరి చివరకు తీసికొని రావలయునని మన మావిరిని ప్రాథమికమండలముయొక్క వెనుక తట్టునకు విడిచిపెట్టవలసి యుండును. అట్లు విడిచిపెట్టుటకు మనము ప్రక్కకప్పును 8వ పటమునందుఁ జూపినరీతిని కొంచెము ముందరికి జరుపవలసి యుండును. ఇట్లు ప్రక్కకప్పు కొంచెము ముందుభాగమునకు జరుపుటతోడనే వెనుకవైపున నుండు (S) ఆవిరిమార్గము తెరువఁబడి బావనుండి వచ్చుచుండు క్రొత్తయావిరి కూజాలోనికిఁ జొచ్చి ప్రాథమికమండలమును ముందరికిఁ ద్రోసివేయును. వెనుకటి యావిరిమార్గము (S) యెప్పుడు తెరువఁబడినదో ముందరి యావిరిమార్గముకూడ (S) ప్రక్కకప్పుయొక్క లోపలియంచువలనఁ దెరవఁబడియుండును. అందుచేతనే ప్రాథమికమండలముయొక్క ముందుభాగమున నేమయిన ప్రాతయావిరి యుండిన యెడల నయ్యది ముందరియావిరిమార్గముగుండ (S) ప్రక్కకప్పుయొక్క మధ్యభాగమున నుండుపల్లములోనికిఁబోయి యక్కడనుండి వ్యయపుమార్గము (Exhaust Passage) వెంబడిని బహిర్వాయువునకుఁ బోవును. ఈవిషయము లన్నియు 8వ పటమును ఇంచుక శ్రద్ధతో గమనించినయెడల సులభముగా గ్రహింపవచ్చును.

ఈవిధమున ప్రాథమికమండలముయొక్క వెనుకభాగమునకుఁ జాలినంత యావిరిని విడిచిపెట్టితిమేని ఆయావిరిబలమునలనఁ బ్రాథమికమండలము కూజాయొక్క ముందరిచివరకుఁ బూర్ణముగాఁ ద్రోసివేయఁబడుటయు నీమండలమునకు ముందుండు ప్రాతయావిరియంతయుఁ బూర్ణముగా బహిర్వాయువునకుఁ బంపివేయఁబడుటయుఁ దటస్థించును. ఈసమయమున మనము పూర్వపురీతినే ప్రక్కకప్పును కొంచెము వెనుకకుఁ ద్రోసివేసితిమేని ప్రక్కకప్పుయొక్క వెలుపలియంచువలన ముందరియావిరిమార్గమునుండి (S) క్రొత్తయావిరి లోనికిఁ బోవుటకును బ్రక్కకప్పు

యొక్క లోపలియంచువలన వెనుకటియావిరిమార్గము (S) నుండి ప్రాతయావిరి బహిర్వ్యయమునకుఁ బోవుటకును నాయావిరిమార్గములు రెండును తెరువఁబడును. అప్పుడు ప్రాథమికమండలము ముందువైపునుండి గెంటుచున్న క్రొత్తయావిరియొక్క బలముచే వెనుకకు గెంటఁబడుచు వెనుకవైపుననుండు ప్రాతయావిరిని బహిర్వ్యయమునకుఁ బంపివేయుచుండును. ఇట్లు కొంతసేపటికిఁ బ్రాథమికమండలము తనపూర్వస్థానమగు కూజాయొక్క వెనుకటి చివరకుఁ జేరుకొనును.

ఈవిధమున మనము ప్రాథమికమండలము కూజాయొక్క వెనుకటిచివర నుండునప్పుడు ప్రక్కకప్పును ముందునకును, ప్రాథమికమండలము ముందు చివర నుండునప్పుడు ప్రక్కకప్పును వెనుకకును జరుపుచున్నయెడల నా ప్రాథమిక మండలము కూజాలోని యీచివరనుండి యాచివరకును ఆచివరనుండి యీచివరకును నిరంతర సంచారము గావించుచు మండలపుకమ్మి తగులుకమ్ముల మూలమున కొక్కియిరుసును సుండ్రముగాఁ ద్రిప్పుచుండును. అనఁగా:—ప్రక్కకప్పును ముందుకు లాగిన దాని వెంటనే ప్రాథమికమండలముకూడ ముందునకు వచ్చుచుఁ బ్రక్కకప్పును వెనుకకుఁ దోసినప్పుడు దానివెంటనే ప్రాథమికమండలముకూడ వెనుకకుఁబోవుచు కొక్కియిరుసును సుండ్రముగా ద్రిప్పుచుండునని తెలిసికొనవలయును.

ఇఁక మనము ప్రక్కకప్పులను నడిపెడిసాధనమునుగూర్చి తెలిసికొనవలసియున్నది. ఇంతవరకు ప్రాథమికమండలమునకుఁ గలిగింపఁబడుచున్న బలమువలన కొక్కియిరుసు సుండ్రముగాఁ ద్రిప్పఁబడుచుండువిధమును దెలిసికొనియున్నారము. ఇప్పుడు ప్రాథమికమండలమున కేమియు బలము గలిగింపక బావనుండి వచ్చుచున్న యావిరిని కట్టివేసి కొక్కియిరుసునకు బలమును కలుగఁజేయుటవలనఁ బ్రాథమికమండలమును నడిపించుటకై ప్రయత్నింతము. మనదృష్టి నింకొకతడవ 7వ పటముమీఁదికి పోనిచ్చినయెడల నీవిషయమును జక్కగా గ్రహింపవచ్చును. 6వ పటమునందు ఇఇ గాఁ గనుపరుపఁబడిన కొక్కియిరుసే యీ 7వ పటమునందును ఇ గాఁ గనుపరుపఁబడినది. ఈ ఇ కొక్కియిరుసునకొకబావు నమర్చిగాని లేక యదివరకమర్పఁబడియున్న పెద్దచక్రముమూలమునఁగాని మనుష్యులచేత కొక్కియిరుసును సుండ్రముగాఁ ద్రిప్పించినయెడల యిరుసుమధ్యనున్న కొక్కిమేకును దానితోఁ జతపరుపఁబడియున్నతగులుకమ్మియుఁ గూడ కొక్కియిరుసుచుట్టును బ్రదక్షిణము చేయునని మనము సులభముగాఁ దెలిసికొనవచ్చును. అట్లు తగులుకమ్మియొక్క యొకచివర యెప్పుడు సుండ్రముగా తిరుగునో యప్పుడే దాని రెండవచివరను జతపరుపఁబడియున్న ప్రథమమండలపుకమ్మియు, ఆమండలపుకమ్మికి కూర్పఁబడియున్న ప్రాథమిక

మండలమును గూడ వెనుక ముందుల కాడవలసి యుండును. కావున నిందువలన సంగ్రహముగా నాడుచుండెడు కొక్కియిరుసునకు తిగులుకమ్మి ప్రథమమండలపుకమ్ములను, రెండుకమ్ములను జతపరచుటవలనఁ బ్రాథమికమండలమును వెనుక ముందుల కాడునట్లుఁ జేయవచ్చునని తేలుచున్నది.

ఈవిధముగనే ప్రక్కకప్పునుగూడ నొకకొక్కియు, రెండుకమ్ముల మూలమున కొక్కియిరుసునకు జతపరచిన యెడల నాయిరుసు తిరుగుచుండు నంతవరకును బ్రక్కకప్పు వెనుక ముందుల కాడుచుండునని సులభముగా గ్రహింపవచ్చును. ఇప్పు డిందుకై యేర్పరచెడు కొక్కి ప్రాథమికమండలమునిమిత్త మేర్పరుపఁబడిన కొక్కివలె నుండక దానితో సమానముగా పనిచేయఁ గలిగినట్టియు నీవిషయమున నంతకన్న నెక్కువప్రయోజనకారి యగునట్టియు (పఠ6 బొం) పరిశీమార్గప్రదర్శక (Excentric)యును, తిగులుకమ్మికి బదులు పరిశీమార్గప్రదర్శకకమ్మి(తో 6 బొం)యుఁ, బ్రథమమండలపుకమ్మికి మారుగా ప్రక్క-కప్పుకమ్మి (మి 6 బొం)యు నేర్పరుపఁబడును. పరిశీమార్గప్రదర్శకకమ్మిని తోపుడుకమ్మియనియుఁగూడ పిలుతురు. ఈతోపుడుచక్రమును ఇనుముతోఁగాని పీటితోఁగాని యేకఖండముగఁ జేసి, దానికొకరంధ్రము పొడిచి కొక్కియిరుసునకు జతపరుతురు. ఈతొల చక్రముయొక్క కేంద్రమునందు చేయఁబడక యొకమూలగాఁ జేయఁబడుటచేతనే యిది తోపుడుచక్రముగా నుపయోగపడుచున్నది. ఇంతవరకు ప్రథమాధ్యాయమున నావిరిబానను నావిరియంత్రములనుగూర్చి సర్వమును సంక్షేపముగాఁ దెలుపఁబడినది.

లాంఛనములో అట్టి మనము విగ్రహాదులఁ బూజించినను, పరమాత్మునిసేవనమును మొదలు పెట్టితిమేని, కాలక్రమమున నీదేవాలయములే మనయుపాసనామందిరము లయి, ప్రస్తుతమం దున్నవిగ్రహములు వానివానిభూతములలో సమ్మేళనము కాఁ గలవు. ఇట్టియుపాసనమును నెలకొల్పుటకే రామమోహనరాయలు, వివేకము గల కొందఱిని పోగు చేసి, బ్రహ్మసమాజమును స్థాపించెను. క్రొత్తసిద్ధాంతముల కల్పించి, నూత్నమతమును స్థాపింపవలెనని గాని, మహమ్మదు, క్రీస్తు, బుద్ధుఁడు, రామానుజుఁడు, మధ్వుఁడు, చైతన్యుఁడు లోనగువారివలె తనపేరిట రామమోహనరాయమత మని యొకటి భరతఖండమున నుండవలెనని గాని, అతఁ డెప్పుడు కలలోనైనఁ దలఁచలేదు. గ్రంథస్థధర్మములకు, ఆచారమునకు, వ్యత్యాస మలంఘ్యముగ నుండుటఁ జేసి, వానిసమీకరణముఁ జేసి, అద్వితీయబ్రహ్మమును హస్తములచేఁ గాక, మనఃపూర్వకముగను, బాహ్యపదార్థసమర్పణముచేఁ గాక, యాత్మనివేదనమువలనను, పూజించు విధానమును బోధించి, ఆర్షమతము నుద్ధరించెను. దీనిలో క్రైస్తవమతధర్మా
నము లేశము లేదు. అమూల్యము లగుతమమతగ్రంథపఠనముచే మాధ్యమున,
కొని, స్వేచ్ఛావిహారులై యుండులాగున స్త్రీపురుషుల నాతఁడు పురికొల్పెను.
బ్రహ్మసమాజముయొక్క ముఖ్యోద్దేశము. మనయాత్మలు పావనములుగ నుం
బ్రవర్తించుటయు, దానికి సాధనోపాయముగ జగదీశ్వరుని నిష్కల్మషహృదయముతోఁ గొల్చుటయు కర్తవ్యము. దీనిమహత్వమును గ్రహించి జనులందరు సంచరించిరేని, దేశ మప్పుడే దుర్గతినుండి పాసి, క్రైస్తవ మహమ్మదీయ మతస్థులవలె జాత్యభిమానులయి, సర్వదా పొరుగువారికీడు నేకోరుచు, మనస్థిమితము లేక బాధపడరు. అప్పుడుభూలోకమే స్వర్గతుల్యముగ నుండకమానదు.

ఇఁక నీమతమునకు ప్రధానాంగములైన భక్తి, ధ్యాన, ప్రార్థనలనుగూర్చి సంగ్రహముగఁ దెల్పెదను. బహిరంగముగ కీర్తనలను బాడుచు, కన్నులుమూసి, గద్యరూపకముగ ప్రార్థించుట చూడఁగా పలువుర కీమతమున క్రైస్తవసంపర్క మున్నట్టు సందేహము పుట్టక మానదు. కలకత్తాలో చిరకాలము నివసించి, మిషనేరీలతోఁ బ్రసంగములు చేసి వారిమతగ్రంథ మగుబైబిలును, మాతృభాషయగుహీబ్రూలోఁ జదివి క్రైస్తవుల కుటుంబప్రార్థనాదులఁ జూచియున్నవాఁ డగుటచేత రామమోహనరాయఁడు దానియుపయోగమును గ్రహించెను. గుణచింతనముచేతను, నామసంకీర్తనము వలనను, భగవంతుని మెప్పించి, యాతనిప్రేమను సంపాదించుకొనుటయే భక్తియొక్క యుపయోగము. ధ్యానమువలన భగవంతు డంతస్స్థితుఁ డగును. ప్రార్థనవలన భగవదిచ్ఛకు బద్ధులమై యాతనికృపకు పాత్రుల మగుదుము. బ్రాహ్మ లగువారాచరించు

ధ్యానము వేదాంతప్రతిపాదిత మైనదే. దీనిసామ్యమును క్రైస్తవులెఱుఁగరు. భగవంతుఁడు ప్రతివారిహృదయమున నివసించి యున్నాఁడని క్రైస్తవులంగీకరించుచున్నను, వారి నడుమ రాయబారి యొకఁ డుండుటవలన, స్వాత్మగతుఁడై యున్న సర్వేశ్వరుని స్వయముగ గ్రహింపవలె నను ప్రయత్నము వారియం దీవరకులేదు. ఈధ్యానమువలన నీశ్వరునందు విశ్వాసము హెచ్చి, మనసు మాటిమాటికి కలఁతనొందక, కామాద్యరివర్గపీడితము గాక, భగవత్సాన్నిధ్యసుఖమునే సదా వాంఛించు చుండును. నిష్కల్మషహృదయముతో గుణానుకీర్తనము చేసితి మేని, మన కీశ్వరవిషయకగౌరవము, ప్రేమ, ఆనందము, నమ్రత, పవిత్రత లభ్య మగును. భక్తిప్రధాన మైనచైతన్యవైష్ణవ మును చక్కఁగ శోధించినవాఁ డగుటచే నీధర్మమునుగూడ, నాతఁడును దేవేంద్రనాథఠాకురు కేశవచంద్రసేనులును, సాధారణబ్రహ్మసమాజికులును ప్రధానాంగముగ నెంచిరి. సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ। ఆనందరూప మమృతం యద్విభాతి। శాంతం శివ మద్వైతం। శుద్ధ మపాపవిద్ధం॥ అను వేదాంతవాక్యములచేతను, "శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం। అర్చనం వందనం దాస్యం సఖ్యం ఆత్మనివేదనం" లోనగు వైష్ణవసిద్ధాంతములను, హిందూమతధర్మముల పరిత్యజించుట సమాజికుల యభిప్రాయము కాదని స్పష్టమగును. ఇఁక మూడవదియగు ప్రార్థన తదంగములగు అనుతాపము నీతిప్రవర్తనప్రయత్నము క్రైస్తవమత సంబంధములేయని యొప్పుకొన వలెను. కేవల వేదాంత గ్రంథములలో ప్రార్థనావిధానమే లేదు. ధ్యానవిషయము పూర్ణముగ నిర్వచింపఁబడి యున్నను నీతిబోధకమత మందుఁ గానరాదు. ధ్యానసిద్ధికి మనఃపారిశుద్ధ్యమును విధించినను యైహిక సుఖజాలముపై విముఖతను బోధించినట్లే, దీని విషయమునను, నిర్ధారణముతో సరిపెట్టఁబడెను. కేవల వేదాంత సూత్రప్రతిపాదితమైన ధ్యానము వలనను, వైష్ణవ ధర్మమగు సంకీర్తనమువలనను మనదేశమునకు మేలు గలుగదు. వీని రెంటికిని ప్రార్థనను జత గూర్చినప్పుడే, జ్ఞానసంపన్నులైన మనపూర్వులనుండి లభించినయాస్తికమతమునకు మెఱుఁగు వచ్చును. కావున మనుష్యులకుఁ గల యన్యోన్యసంబంధములను, ప్రేమను, సంఘాభివృద్ధినిగోరి, యాత్మోజ్జీవనము గావింపఁ దలఁచిన ప్రార్థనను వదలఁజాలము. రామమోహనరాయలు, ఆతని వెనుకటివారు వీనిని మస్తాటికి శిరసావహించి ధన్యులైరి. ముందుతరములవా రాచొప్పుననే నడచిన క్షేమకరముగ నుండును.

ఇట్టిసద్ధర్మముల బోధించుబ్రహ్మసమాజమత మేల నీ డెబ్బది యేడులలో నొక్కట దేశమందంతట వ్యాపించి వర్ధిల్ల దయ్యెనని మీలో కొందఱు శంకింపవచ్చును. అది మెల్ల మెల్లఁగఁ బ్రాకుచున్నదిగాని యొక్కట వ్యాపించనిమాట వాస్తవము. ఇది మేళ

తాళములతోను వాహనములతోను మాఱేసుమత మైనను, ప్రసాదములు, పులిహోరలు, కొబ్బరికాయలు, అరటిపండ్లు రెండుడినిండ పదుదేవళము గల దైనను, పెండ్లికొడుకుల వలె పల్లకులలోనెక్కి యూరేగుమతగురువులు గల దైనను, చులుకనగ జనరంజక మై, శాఖోపశాఖలతో విస్తరిల్లియుండును. దేశమున ప్రవేశించిపాఱి యున్న ప్రజామౌఢ్యమును వదల్చి వారికి సత్యజ్ఞానము నుదయింపఁ జేయఁబూనెనుగాని, కపటముతో మూఢుల మరింత మూఢులఁ జేయుటకు, క్రొత్తయాచారములను కర్మలను నెలకొల్పఁదలఁచిన, నిదివరకే సర్వజనాహ్లాదకరముగ నుండియుండును. బ్రహ్మసమాజికులు, రామమోహనరాయుని సంకల్పముచొప్పున నీదేశీయులను దురాచారవిముక్తులనుగఁ జేయ నిశ్చయించుకొనిరి. భిక్షాటన ముత్తమవ్యాపార మని, కాషాయవస్త్రములఁ దాల్చిన సోమరిపోతు లెల్ల పుణ్యపురుషులని, కపటనర్తనము భక్తికి నిదర్శనమని, మనుష్యకోటిని విడనాడి ఘాతుకమృగమువలె నొంటరిగ నుండుట మోక్షసంపాదనమునకు సులభమార్గమని నమ్ము ప్రజలలో, సంఘోపాసనమును, జాతిమతభేద నివారణమును, నీతిప్రవర్తనము బోధించు బ్రహ్మమతము సర్వత్రవ్యాపించుటకు కొన్ని శతాబ్దములు పట్టును.

మతసంస్కరణముతోడ సంఘసంస్కరణ మావశ్యకమని బోధించుటవలన కూడ బ్రహ్మసమాజము జనరంజకము గాకున్నది. కేవల దైవోపాసనము నే బోధించి, అతిబాల్యవివాహనివారణమును, స్త్రీవిద్యావ్యాప్తిని, విధవావివాహములను, సర్వమతసమత్వమును తలపెట్టకుండిన నెవ్వరికి కోపము రాకపోవును. బాలవితంతువు కాలమునంతను జపము క్రింద వినియోగించి, యావజ్జీవము బ్రహ్మచారిణిగా నుండవచ్చునన్నంగాని, అట్టి స్త్రీ కెవ్వతెకైన మార్గాంతరమును జూపినను, బ్రాహ్మణులయాధిక్యమునకేమాత్రము భంగము దెచ్చినను విచ్చుకత్తులతో బయలు దేరుదురు. ఇట్టి వారితో పోరాడి నిర్వహించుకొనుచుండుటవలననే బ్రాహ్మలసంఖ్య స్వల్పముగనున్నది. అంతఃకలహములు, ఈర్ష్యలు, మత్సరములు, నాస్తికభావము, ధనకాంక్ష, లోనగువానికి దాసులై, బహుదేవతారాధనపరు లైనకోటానకోట్లహిందూప్రజలను, సముద్రములోని నీటిబొట్టులవలె నున్న బ్రాహ్మలేమి త్రిప్పఁగలరందురేమో? ప్రపంచము నంతను నించుమించుగ స్వాధీనపరచుకొని, పాలించుచున్న క్రైస్తవులమతము, తొలుత గాలిలీసముద్రతీరనివాసు లగుకొందరు పేదలభగవద్భక్తివలననే వర్ధిల్లినది. మతారంభదినములలోనే జనులు వేలకొలఁది వచ్చి కలియలేదు. సంఖ్యతో ప్రధానములేకుండ కొంచెముమందియైనను సరే, సత్కార్యధురీణత గల్గియుండిరేని, కొండలవంటియాపద లడ్డమైనను వాని నవలీలగ నివారింపఁ గల్గుదురు. మనోద్రఢిమ గల్గియుండుటవలననే గదా థర్మాపోలీకనుమలో మూఁడువందల గ్రీకులఁ సాహసముతో నిలిచి, పారసీకపు

రాజనుగ్సర్జిసుని లక్షలకొలఁది సైన్యమును నహాయాసముగ నోడింపఁజాలిరి! వారు కేవలకార్యవంతులే గాక, దేశమును కాపాడుటకు దీక్షవహించినసత్పురుషు లగుటచేత, కష్టములను లెక్క సేయక తుద నెగ్గించిరి. సత్యప్రతిపాదనముకొఱకు శ్రమపడువా రల్పసంఖ్యాకు లైనను, దరిద్రు లైనను, సామాన్యు లైనను, స్వార్థనాశనమునకు వెఱవ కుండిన తుదకు వారియుద్యమములు కొనసాగక మానవు.

సత్య మెప్పటి కైన జయము నొందక మానదు. కాని దానిని భగవంతుఁడు మన కప్పగించినందున దానిని క్రమముగ వర్ధిల్లఁజేయుటవిధి. మతమునం దైననుసరే వ్యవహారమునం దైననుసరే నీతిమంతుఁడై సత్యాభిలాషిగా నున్నవానికి దైవబలము తప్పక యుండును. మనలో ప్రముఖులు కొంద రన్యపంచనము చే విద్యయట్లు నేర్చి అసత్యబలముచే వర్ధమాను లగుచున్నవారిసఖ్యమున మసలి, లోకుల భ్రమింపఁజేయుచు సత్యప్రతిపాదకులవలె నటించు చుండుటవలన వా రవలంబించుమతము వారికార్యములకు విరుద్ధమై నిందాస్పద మగుచున్నది. పరిశుద్ధాస్తికమతావలంబకులలోన నట్టివారు లేకుండునటుల పరమేశ్వరుఁ డనుగ్రహించును గావుత. మనచుట్టును నిత్యము వేలకొలఁదిజనులు పలువిధముల పా డగుచున్నారు. ఒక్కరొక్క రొకభారమును పైనుంచుకొని శ్రమపడినదేవుఁడును లోకమును మెత్తురు. మన మిచ్చట గానధ్యానములతో ప్రొద్దులు పుచ్చుచుండ, నావల నొడలు దెలియక త్రాగి పడియున్నవాఁ డొక్కఁడు, జూదమాడి సర్వస్వమును గోల్పోయినవాఁ డొక్కఁడు, స్త్రీలోలుఁడై శరీరమును చెడగొట్టుకొని దారాపుత్రాదుల కన్నములేకుండఁ జేసినవాఁ డొక్కఁడు, అనాథలై కులమువారినిర్బంధనలచే గౌరవజీవనమార్గము లేని దొక్కతె, కేచియుందురు. వారి నొకదరిఁజేర్ప మనము ప్రత్యేకముగఁ బ్రయత్నింపవలెను. సర్వరక్షకుఁడగు దేవుని నమ్మి, ప్రజాబాధానివారణముకొరకుఁ బూనుకొనుటయే పరమధర్మ మని రామమోహనరాయలయభిప్రాయము. దానినే జ్ఞప్తియం దుంచుకొనవలెను.

లార్డువిల్లియంబెంటిక్కు కాలమునందు మనదేశమునకు లభించినస్వాతంత్ర్యముల కెల్ల కారణభూతుఁడును, దురాచారకాంతారదవానలుఁడును, ప్రహ్లాదాది భక్తాగ్రేసరసమానుఁడు నగు పురుషునిగూర్చియు, అతనిచే స్థాపింపఁబడినమతధర్మములను గూర్చియు సంగ్రహముగఁ జెప్పితిని. ప్రతిపత్తు లపరిమితముగ నున్నను సత్కార్యనిర్వహణశీలుఁడు వారిని లక్ష్యపెట్టఁడనుదానికి రామమోహనరాయలే నిదర్శనము. మనకాలమున సంస్కరణముల కభిమానము గలవా రైనకొందరు కనఁబడుదురు. అతనికాలమున సమస్తమున కతఁ డొక్కఁడే. అయినను దేనికి జంకక పోరాడుటచే, మనదేశమున కుపకారియై కీర్తిశేషుఁడయ్యెను. ధర్మముల బోధించుట సుకరమేగాని

వాని నాచరించుట ప్రతివానికి కష్టమైనను, రామమోహనరాయలు, అతని యనుచరులగు ద్వారకనాథ దేవేంద్రనాథ ఠాకురులు, వారినిబట్టి మిగతవారు, త్రికరణశుద్ధిగ నుండిరి గాని వాగ్జృంభణముతో సరిపెట్టలేదు. అతఁడు సహగమన నిరోధమునకు కంకణము గట్టుకొనఁ బట్టియే, విద్యాసాగరుఁడు వితంతూద్వాహము శాస్త్రిసమ్మతమని బోధించి చట్టముపుట్టింపఁగల్గెను. అతఁడు వార్తాపత్రికలకుస్వాతంత్ర్యముండవలెనని పోరాడుటచేతనే, దేశమం దిన్నివార్తాపత్రికలు ప్రబలి, భిన్నదేశీయులకు సోదరభావ మంకురించుచున్నది. అతఁడు హూణభాషను మనప్రజలకు కరపినఁగాని నాగరీకత రాదని చెప్పినందుననే, ఆంగ్లేయవిద్యానిలయములు దేశమం దంతట వ్యాపించి, యవర్ణనీయలాభమును గలిగించుచున్నవి. అట్టివాని యుపదేశబలమున, కేశవచంద్రసేన, శివనాథశాస్త్రి, రామతనులాహిరి, దుర్గామోహనదాసు, ద్వారకనాథగంగూలీ, హేరంబచంద్రమైత్రి, ఠాకురురాయి, ఆనందమోహనబోసు, రజనీనాథరాయి, సురేంద్రనాథబెనర్జీ, గురుదాసుబెనర్జీ, సీతానాథదత్తు లోనగుప్రముఖులు బంగాళమునను, మేర్స్వారు మీవాండు, పీవారుకోటలు యుద్ధములలో 1879వ సంవత్సరమున ప్రసిద్ధికెంది, దొరతనమువారిచే బిరుదుల నందియు, బ్రహ్మధర్మమును బోధింపఁ దలఁచి సేనలోనియుద్యోగమును చాలించుకొనినలక్ష్మణప్రసా దయోధ్యారాజ్యమందును, కాయస్థకాలేజి ప్రధానోపాధ్యాయుఁ డగు రామానందఛటర్జీ ప్రయాగలోను, రుచిరాంసింగు, అవినాశచంద్రమజుందారు లోనగువారు పాంచాలమునను, మే॥ జస్టిసు మహాదేవగోవిందరానడే, హావరేబిలు చందవార్కరు, డాక్టరు రామకృష్ణగోపాలభండార్కరు, వామనమోదకఅంబాజీ లోనగువారు బొంబాయిలోను, రాయబహద్దరు కందుకూరి వీరేశలింగముపంతులు, శ్రీధరులునాయఁడు, రఘుపతి వెంకటరత్నమునాయఁడు లోనగువారు మన రాజధానియందును, పవిత్రులై యీశ్వరరాజ్యమును నెలకొల్పఁ బాటుపడిరి. అసాధారణమేధాశాలులగువారినందరి నాకర్షించినమతమునుగూర్చి జనసామాన్యమతసంరక్షణదక్షులు కొంచెము శ్రమ చేసి గ్రహింప యత్నించుట యుచితము.

ఈబ్రహ్మమతమునుగూర్చి యానడుమ కాస్మాపొలీసు (Cosmopolis) పత్రికలో మాక్సుముల్లరీచొప్పున వ్రాసినాఁడు. "వార్బర్గుకోటలో బైబిలును భాషాంతరీకరించునప్పుడు, తాను దానిమూలమున జర్మనీలోను, ఇతర ట్యూటోనిక్కు దేశములలోను నూత్నమతమును స్థాపించుచున్నానని కలలోనైన తలపోసి యుండఁడు. అచొప్పున రామమోహనరాయలును తాను బ్రిస్టలు నగరములో చనిపోవునప్పుడు చెప్పినకొన్నివాక్యములవలన భరతఖండమున పురాతనమత ముద్ధారణమై సంస్కార

ణము జరుగునని యెఱిఁగి యుండఁడు. కాని దేవేంద్రనాథ, కేశవ చంద్రసేను లాతని వెంబడించిరి. వారు వెలిగించినదీపము చక్కఁగ వెలిగి ప్రకాశింప కున్నను, చల్లారదు. అనువ్యవహారులు చూపినమార్గమునే పోయిన, పూర్వకాలమునుండి భవిష్యత్తును, అజ్ఞానదశనుండి జ్ఞానదశను, కష్టములేకుండ పొందుదురు. కలకత్తా బొంబాయి నగరములలో కాపురముండి, హిందూదేశస్థితి యంతయు నెఱుఁగుదుమని విఱ్ఱవీగువారు, కోట్లకొలఁదిజనుల నిజమైనమతమునకుఁ ద్రిప్పి తరింపఁజేతుమని పాటు పడువారిని చూచి మతావేశులని నమ్మి జాలిపడుదురు. రామమోహనరాయఁడు కేశవచంద్రసేనుఁడు సంకల్పించిన దంతయు నెరవేరుట మనము చూడక పోవచ్చును. తూర్పున సూర్యుఁడుదయించుట నిశ్చయ మగునంత కాలము, తమయవసానదశయం దాజ్ఞానసంపన్నులు వచించిననూత్నమతజ్ఞానము తూర్పున నే యుదయించుట నిశ్చయము''

దుగ్గిరాల ప్రకాశరావు.

A WOMAN IN DISTRESS.

'దుర్దశ నున్న యొక స్త్రీ'

మహాజనులారా! వేదవిదులారా! ప్రకృతిశాస్త్రకోవిదులారా! పూర్వాచారపరాయణులారా! సంస్కారకర్తలారా! అబల నగు నా మొఱ నాలకింపుఁడు. నేను కృష్ణామండలమునం దొక గొప్పబ్రాహ్మణకులమునందు జన్మించినాను. నా జననీజనకులు నా కయిదవయేట నే యామండలమునం దే యుండు నా మేనత్తకుమారునకు వివాహము చేసిరి. నాకుఁ బదునొకండవయేఁడు గడిచి పండ్రెండవయేఁడు రాకముందే నా యత్తమామలతొందరచే మా నాయనగారు పునస్సంధానముహూర్తము నిశ్చయించినారు; కాని యదృష్టవశమునఁ గొన్ని కారణములచే నది యాగిపోయినది. తరువాతి పండ్రెండవయేట మూఁడుమాసముల పదునాల్గుదినములకు నేను రజస్వల నైతిని. ఈ శుభవార్త వినినతోడనే నామామగారు తరువాతి పదిదినములలో నున్నముహూర్తము మంచి దని వ్రాసి నాకు పండ్రెండుసంవత్సరముల మూఁడుమాసముల యిరువదినాలుగు దినములవయ స్సున్నప్పుడు పునస్సంధానము కావించిరి. తరువాత కొద్దికాలములోనే నే నత్తవారియింటికిఁ గాపురమునకుఁ బోతిని. నాదురదృష్టవశమున నాసంవత్సరమునందే నాభర్త యయిదవక్లాసుపరీక్ష పోయినది. అప్పుడు ,,అమ్మాయి పాదము పెట్టింది; అయ్యపరీక్షలు పోతున్నాయి. ఇదివర కెన్నడూ పరీక్ష పోయి యెరగడమ్మా'' అని నన్ను దూషింపనివారు లేరు. అవన్నియు నాకు ములుకులవలె నాటుకొనుచున్నను, నే నేమియుఁ ననఁజాలక యూరకుంటిని. ఇవన్నియు మీ కెఱుఁగనివి కావు. స్త్రీలు యౌవనావస్థయందు పొందుసుఖ మిట్టి దని తెలుపుట కయి స్వానుభవముచే నిట్లు వ్రాయుచున్నాను. నేను విస్తారముగాఁ జదువుకొన్నదానను గాకపోవుటచేత నివి వివరించి, వర్ణించి, వ్రాయఁజాల కున్నాను. సమర్థులు దీనికిఁ బూనుకొన్నయెడల నొకగ్రంథము వ్రాయవచ్చును. ఇంక దీనిసంగతియేల? ముందువృత్తాంతము వినుఁడు. తరువాత, అనఁగా పదుమూఁడేండ్ల 2 మాసములకు, నేను గర్భవతి నగుటచే మా నాయనగారు నన్ను పుట్టినింటికిఁ దీసికొనిపోయిరి. నాకు కడుపు వచ్చె నని నావదినెగారు, మరదలు, అత్తగారు, తోడికోడలు, వీ రంతసంతోషించినను మాయమ్మగారుమాత్రము

„ఇంత చిన్నతనములోనె కడుపు వచ్చెఁగదా" యని కొంచెము మనస్సునందైన దుఃఖ పడుట మానినారు కారు. కాని యాదుఃఖము నే నప్పుడు గ్రహింపఁజాల నైతిని. పిమ్మట తొమ్మిదవమాసమందు మూడహోరాత్రములు ప్రసవవేదన పడి యొకమగశిశువును గంటిని. అప్పుడు నేను పడినప్రయాస యంతయు వ్రాయ నలవికాదు. మృత్యుదేవత నిజస్వరూపముతో నాకు ప్రత్యక్ష మయినయెడల నే నధికసంతోషముతో కౌగిలించుకొనుటయే నాకు వేయిమడుంగులు సుఖమని తోఁచినది. తల్లిబాధ చూచి సహింపఁజాలక పిల్లకూడ పరమపదమున కేగెను. నాకు జబ్బును నీరసమును 18 మాసములవఱకును కుదుర లేదు. ఈరోగములోనె భర్త చనిపోయె నను పిడుగువంటిదుఃఖవార్తకూడ వినవలసినదాన నైతిని. ఆవార్త వినినతరువాత నే నింక బ్రదుకుట దుస్తర[illegible] రెండుసారులు భూశయనము చేయించినారు. ఐనను నాప్రాణము పోదయ్యె. [illegible]ను చేసికొన్నది నే ననుభవింపక తీరదుకదా? జబ్బు కుదిరి నేను పూర్ణ మయినయా[రో]గ్యస్థితియం దుండునప్పటికి నాకు 15 సంవత్సరముల 6 మాసములు వయస్సు. మా నాయనగారు యజ్ఞాదిక్రతువులు చేసినవా రగుటచే నాహితాగ్నులు, శిష్టాచారపరాయణులు గాన నాకేశఖండమునం దుపేక్ష కనపరచుట యాచారవిరుద్ధ మగుననియు, పెద్దలయాక్షేపణలకు పాత్రులు కావలసివచ్చు ననియు నెరింగి యుండియు పుత్రికావాత్సల్యముచేఁ గొంత యూరకుండఁ దలఁచినను నింకొకమాసములో మాయూరికి స్వాములవారు వచ్చెద రనువార్త వినినతరువాత నాకు ముండనముగూడ గావించిరి. కనుక పదునారవసంవత్సరమునుండి నావిధవరికము పూర్ణ మాయెను. నా కిప్పుడు 18వ యేఁడు. వారముదినములక్రిందట రాత్రి పరుండుట కయి తుంగచాపకడకుఁ బోయి కూర్చుండఁగా నాపూర్వావస్థయంతయు జ్ఞప్తికి వచ్చెను. అప్పుడు నాకు చిన్నతనము నుండియుఁ జదువు చెప్పుచు నాయోగక్షేమము నారయుచు నాదుస్స్థితికి జాలిపడుచు వచ్చిన నాతమ్ముఁడుకూడ సెలవుదినము లగుటచే నాదగ్గర నే యుండెను. ఇతఁడే నాకు విద్యగరపి, ప్రకృతిశాస్త్రములోఁ దాను చదువుకొనుచున్న కొన్నికొన్నిసంగతులు బోధించినాఁడు. ఇతఁడే చెన్నపట్టణమునందు వీరేశలింగముపంతులుగారు విధవలకయి యొకమేడ కొన్నా రనియు మిక్కిలి బీద లగువితంతువులకు భోజనముకూడ, పెట్టి చదువు చెప్పించుచున్నా రనియు చెప్పినాఁడు. అప్పుడు నాలో నే నిట్లను కొంటిని. „ఇంత భాగ్యవంతులయింటఁ బుట్టి ముద్దులొలుకుమాటలచే వారిని సంతోషపరచిన నే నిప్పుడు వారి కందరికి నసహ్యపాత్ర మయినదాన నైతినిగదా! పరుపులును, దిండులును పోయి దర్భశయ్య వచ్చె. ఈభూశయనము చావు నెదురుచూచుచున్న కొలఁది నది వెనుకకుఁ బోవుచుండెను. నల్లనికాటుకకొనలును, కుంకుమబొట్టును,

చక్కనిశిఖయును. గలుగల్లనుకడియములు, అందెలు, గొలుసులును, బంగారువడ్డాణమును, జరీకోకలును, పట్టురవికలును, గాజులును, కలలోనివార్త లయ్యె! బలవంతపు సన్యాసము వచ్చె! నా కీపైనుపంచె తప్పదు. విభూతిబొట్టు తప్పదు. రాగిపట్టీలు, ఒంటిపూటభోజనము రాత్రి రొట్టె తప్పవు. తెల్లవారుజామున 4 గంటలకు లేచి రాత్రి 10 గంటలవరకు బానిసవలె పని చేయవలెనుగదా! ఎవరియుపయోగమునకయి నేనిట్లుబ్రతికియుండుట! నాకొరకా! నా కిప్పు డేమిసౌఖ్య మున్నది! ముందేమి రానైయున్నది? కాదు. ఇతరులకొరకా! తప్పక వారికొరకే. ఓతల్లిదండ్రులారా! చిన్నప్పటినుండియు నింతప్రేమతో నన్నుఁ బెంచి నాసంసారము నట్టేటఁ గలిపి మీదాసినిగఁ జేసికొనుటకయి నా కీవికారరూప మొసంగుటకు మీకు చేతులెట్టులాడెను! పురుషులు చేయవలసినకార్యములలో సగమువంతు నేను చేయుచుంటిని. వారివలె క్షౌరమునకు సిద్ధ మయితిని. వారివలె విభూతి పెట్టుకొనుచుంటిని. వారివలె తులసిపూసలు, రుద్రాక్షలు ధరించుచుంటిని. వారివలె ప్రాతస్స్నానములు చేయుచుంటిని. ఐనను నాకు స్త్రీధర్మములు తప్పవయ్యె. స్త్రీలలో మెలఁగుచుంటిని. నేను స్త్రీనా? పురుషుఁడనా! రెండును గాదు. మధ్యస్థ మయినమరియొకఅవతార మిది. నా కీయవతార మెవరు గల్పించినారు. ఓదైవమా! ఇది నీయిచ్ఛయా! అయ్యో! ని న్నెట్లునిందింతును! ఇట్లుండుట నీకోరికయే యైనయెడల నీమహాప్రపంచములో శతాంశ మైనను లేనిమాహిందూదేశములో నీభాగమందున మాయగ్రజాతులలో నిదియేలయుండును! మాకుమాసమానమునకు స్త్రీధర్మ మేలగల్పింతువు! ఓమహాపండితులారా! „ఋతుమతి యగుట" యనఁగా నేమో, దానిఫలిత మేమో, అదియేలగల్గునో మీ రెరిగియే యిట్లునిద్రపోవుచుంటిరా! ఎంతకాల మీనిద్ర! అదిమాకుండుటచే నీవిధవరికము భగవదుద్దేశము కాదనియు, తోడివారికి వెరచి మీరీయాచారమును జరుపుచుండుట భగవదాజ్ఞోల్లంఘన మగు ననియు, తోడివారికంటె నెక్కువగా వెరవవలసినది భగవంతునకనియు మీయంతరాత్మ బోధించుటలేదా! కష్టసుఖములను సమముగా భాగించుకొనుటకును, ఉన్నజ్ఞానము నభివృద్ధిపరచుకొని సుఖించుటకును, ప్రజాభివృద్ధికిని స్త్రీ పురుషులను భగవంతుఁడు సృజించియుండఁగా మాకు విద్య నియ్యక యిట్లేల నణఁగఁద్రొక్కెదరు? „మెత్తనివారిని మొత్తబుద్ధి" యని మేమబలల మగుటచేతనా? అయ్యో! ఇట్లు నావలెనే దుఃఖించు నాయక్క చెల్లెండ్రెందరుందురో! ఇది యంతయు జననీజనకుల పనిగదా! అమ్మా! న న్నిట్లు చాపమీదపడవైచి నీ వెట్లు గదిలోనికిఁ బోయి సుఖముగాఁ బరుపులమీద నిద్రింపఁగలుగుదువు! పదునెనిమిదవ యేటనే నాకు కామాదులు పోయిన వనుకొంటివా! 38 సంవత్సరముల కైనను నీకు పోనప్పుడు నాకు

పోవునా! మనుష్యునకుఁ గామాదులు సహజములు. ఇందుకై పురుషులకు 2, 3, నాలుగు పాళులుకూడ వివాహ ముండవచ్చు ననున్యాయము స్త్రీల నేల విడఁదీయవలెను. పురుషులకంటె స్త్రీలకే కామ మెనిమిదిరెట్లెక్కువని శాస్త్రము చెప్పుచున్నదిగదా! ఇల్లు కాలిపోయినయెడల చెట్లక్రిందనే వాసము చేయవలెఁగాని క్రొత్తయిల్లు కట్టుకొనఁగూడదని కొరతనమువా రెవ్వరైన శాసనము చేసినయెడల మన మేమిచేయుదుము? ఒక్కసారిగా కొరతనమువారిపై నెదురొక్కనమా! ఇప్పుడు మా యవస్థయునట్టిదే. కాని మే మబలల మగుటచే సాహసింపఁ జాలకున్నాము. ఇతరదేశములయం దుండునో యక్కలారా! మేముకూడ స్త్రీలమే యని మాయం దభిమాన ముంచి మా కొరకై పోరాడి మాకష్టములను దీర్పుఁడు. కన్నకూతు లిట్లు కష్టపడుచుండుట చూచినను తల్లిదండ్రుల శిలాహృదయములు కరుగకున్నవిగదా! ఛీ! మమ్మింత కష్టసముద్రమునందు ముంచుమీరు నిజమైన తల్లిదండ్రులా? నాపక్ష మవలంబించి న్యాయముగా మా పునర్వివాహమునకై వాదించి, దురాచారముచే నంధులగువారిని బహిష్కరించి మాకొరకు మేడనుగొని తిండిపెట్టి చదువు చెప్పించు నామహానుభావుఁడే మాతండ్రి. ఆయనభార్యయే మాతల్లి. ఓనిజమైన తల్లిదండ్రులారా! మీ కొకనమస్కారము. మీవలన నాకేమియు సుఖము లేకపోయినను, నావలెనే భర్తృవిహీన లగువారు కొందరు సుఖింతురని సంతోషించుచున్నాను. మాకష్టములను దీర్చుటకై మీరు చిరకాలము జీవించియుండి యాచంద్రతారకముగఁ గీర్తిసంపన్ను లగుదురుగాక! అట్టి యిండ్లును, పాఠశాలలును మాప్రాంతములయం దున్నయెడల మే మెంతసుఖింతుము! అన్నియు మీదగ్గరనుండి యెదురుచూచుట వెర్రితనము. ఆబుద్ధి యిక్కడిధనికుల కుండవలెను. జన్మమువలనిఫలము నొంది కీర్తిసంపన్నులఁ గాఁదలంచిన ప్రతిమనుష్యున కుండవలసినదే. వారు వీరన నేల! మాతండ్రిగా రేలచేయరాదు? ఇదివఱకు మూడేండ్లనుండి క్రతువుల కని మూడువేలు వెచ్చించినారుగదా! ఇప్పుడు తాము వాజపేయము చేయుచు దానియందుఁ దమతమ్మునిచే యజ్ఞము చేయించుటకు నిశ్చయించినారు. నాతమ్మునిచదువే నిజమై వాఁడు నాకుఁ జెప్పుటలోఁ దప్పకున్నయెడల డబ్బును నిరుపయోగముగా ఖర్చుచేయుటకు యజ్ఞాదు లంతటి మంచి సాధనములు లేవు. వాఁడు నాకు క్రియనగా నేమొ దానియం దేమియుండునో, వేడియనఁగా నేమొ, మంట యెట్లుగలుగునో, గడ్డి, కొవ్వు మొద లగువానియం దేమి యుండునో బోధించినాఁడు. అవి మతిసంబంధమందు వచ్చినయెడల వానిలక్షణములు మారునా? అందులోని మోదుగుసమిధలు సాధారణపుకర్రలకంటె నెట్లు భేదించును? ఆయగ్నిహోత్రమునకు మామూలునిప్పుకంటె నతిశయ మేమి? హోమా

దులు జరిపినపుడు సాధారణముగా నేనైన తగులఁబడునపుడు జరుగుకార్యముకన్న విపరీతమైన దేమైనకలదా? దర్భ, గడ్డికంటె నెట్లు వేరగును? ఎంత నెయ్యిపోసి నను అగ్నిహోత్రదేవుఁడు యాజులుగారిచేతిని, మనచేతిని సమముగానే యాచుకొనును. అందులో పక్షపాతబుద్ధి లేదు. తాకిన నిద్దరికిని సమముగానే కాలును. గార్హ పత్యమునందు నిప్పు రగులకుండ నేనైన కప్పుకున్న మొదల భర్తనియిల్లే ముందు పరకు రామప్రీతి కావలసివచ్చును." అని తలంచుచునే, నిద్రించితిని. నాతమ్ముఁడు నా కష్టదప్పుడు తనకు తెలిసినవి బోధించుచుండుటచేతఁగదా నా కీసంగతులు తెలిసి నవి! నాదుఃఖమును నే నిట్లు తెలియఁజేసికొనుట కదియేగదా కారణము? నావలె నే కష్టపడుచున్నను, విద్య రాకపోవుటచే నితరులకు తమదుర్దశను దెలియఁ జేయలేని నాయక్కచెల్లెండ్రెందరుందురో! తండ్రుల మనుకొను నోప్రభువు లారా! స్త్రీలు వంటచేయుటకును మీతుచ్ఛసౌఖ్యములను దీర్చుటకే జన్మించినా రని తలచుటకు మీ కధికార మెక్కడిది? విద్యయంతయు మీరె నేర్చుకొనవలె నని మీకు పట్టా యెవ్వ రిచ్చినారు! ఇట్లు స్వలాభమును గోరుట మీవిద్యవలని లాభము! మంచిదియు లాభకరము నైనదాని నవలంబింపక పూర్వాచారమని కష్టముల నిచ్చుదానినే యవలంబించుటా, మీపాండిత్యమువలని ఫలము? ఇట్లు పూర్వాచార గౌరవ మన్నిటియం దేల చూపరు? మనపూర్వులు మేడలను, పరుపులను, మంచముల నుపయోగింపలేదు. ఇట్టిసాగ సైనవియు, మృదు వైనవియు నుపయోగకర మైనవియు నగు బట్టల నుపయోగింపలేదు. రైలుబండ్లు, టెలిగ్రాఫులు, టెలిఫోనులు మొదలగునవి నా రెరుగరు. అనేకులు చర్మములను ధరించి కందమూలముల భక్షించియుండిరి. మీరు కూడ నట్లేలయుండరు? వీనియన్నిటియందును కాలానుగుణముగ మీకు సంస్కారము కావలసివచ్చెనా? మధురాహారముల భుజించుచు, కాలమునకుఁ దగినవస్త్రముల ధరిం చుచు, మీపూర్వు లెవ్వరు నెరుగనిసుఖముల గనుచుండుట మీ కాచారవిరుద్ధము కాలేదుగాని మేము పునర్వివాహము చేసికొని సుఖించుట మతదోష మయ్యెనా? మేము చదువుకొనుట తప్పయ్యెనా? భగవంతుఁడు మీకువలెనే మాకును బుద్ధి యేలగల్పించి నాఁడు! దాని నభివృద్ధిపరచుకొని దానివలనిలాభముల నొందుట పరిహాసాస్పద మైన కార్య మయ్యెనా! ఓమహాజనులారా! నా మొర యరణ్యరోదనము కాకుండ, మాదుస్థి తిని నిష్పాక్షికబుద్ధితో నించుక విచారింపుఁడు. అట్లరణ్యరోదనమే యైనయెడల మీ రాయడవియందలి తరువులేయని తలంచెదను. అయ్యో! ఆతరువులతో మిమ్మెట్లు పోల్చుదును! జ్ఞానములేక పోయినను, పరోపకారబుద్ధిచే నితరులకుఁ దమఫలముల నొసంగుచు, ననేకజంతువులకు నిలువ స్థల మిచ్చి, తన్నునరకవచ్చిన కట్టెలవానికి

నయితము తనకు ప్రాణ మున్నంతవరకు నీడ నిచ్చి సూర్యరశ్మి నుండి కాపాడుచు, తను యందు భ్రాతృభావము కలిగియుండును. కనుక యీ చెట్లకంటెను హీనులగుదురు. ఓపండితులారా! నా మొర యున్మత్తప్రలాపము గానీకుఁడు. ఆడదానిమాటలని త్రోసివేయకుఁడు. దయామయుఁ డైనయాభగవంతుఁడు మి మ్మీవిపత్సముద్రము నుండి దాటించి మీసహచరులఁగను సమభాగినులఁగను జేసి సుఖం బొసంగుఁగాత!

గీ. అన్నలార! విజ్ఞానసంపన్నులార!
వ్యాకరణశాస్త్రి మెరుఁగని యబలవ్రాత
లందు శబ్దదోషంబులకై వెదకక
"యెంతదుఃఖంబు గలిగిన నిట్లు వ్రాయ
సాహసించునో" యని మీరు నూహ గనుఁడి.

ప్ర క ట న.

ఇప్పుడు సంపుటములుగా ముద్రింపఁబడుచున్న రావుబహాదూరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి పుస్తకములలో నైదుసంపుటములు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. ఆఱవసంపుట మీనెల ముగియులోపల సిద్ధమగును. దళమైనకాగితములమీఁద ముద్రింపఁబడి, గిల్టక్షరములు వేసి కాలికోగుడ్డతో బైండుచేయఁబడినవి అంచెకూలిగాక ఒకటి, రెండు, నాలుగుసంపుటములు ఒక్కొక్కటి వెల రు 3-0-0 లు; మూడు, ఐదు, ఆఱు సంపుటములు ఒకొక్కటి వెల రు 3-8-0 లు. కాలికో గుడ్డతో బైండుచేయఁబడిన పలుచని కాగితములవి ఒకటి, రెండు, నాలుగుసంపుటములు ఒక్కొక్కటి వెల రు 2-8-0 లు; మూడు, ఐదు, ఆఱు సంపుటములు ఒక్కొక్కటి వెల రు 3-0-0 లు. ఈపుస్తకము లన్నియు పదిసంపుటములలో ముగియును. ఏయేసంపుటములయం దేయేపుస్తకము లుండునో యీపట్టికవలననే తెలియవచ్చును. ఆఱేడు నెలలకు తక్కినసంపుటము లన్నియు ముగియవచ్చును.

IMPORTANT NOTICE.

వి జ్ఞా ప న ము.

ఆంధ్రభాషాభిమానులగు సుహృదులారా !

నాపుస్తకముల నన్నిటిని క్రొత్తయక్షరములతో మంచికాగితములమీఁద సంపుటములుగా నచ్చు వేయించుచున్నాను. ఇట్టిపనిని నిర్వహించుటవిశేషధన సాధ్యమన్నయంశ మెల్లవారికిని విశదమయియున్నది.

ఇప్పు డున్నప్రకారముగా నాపుస్తకము లన్నిటియొక్కయు వెలలు దాదాపుగా ముప్పదిరూపాయల వఱకు నగునని యీపుస్తకముల పట్టికను జూచువారి కెల్లరకు స్పష్టమగును. ఇప్పు డొక్కసారిగా నిరువది రూపాయలను దయచేయువారికి మంచిదళమైన నునుపుకాకితముల మీఁద నచ్చువేయఁబడి, గిల్టు అక్షరములు వేసి కాలికోగుడ్డతో పూర్ణముగా బైండుచేయఁబడినసంపుటము లన్నియు నియ్యఁబడును. ఈసంపుటములలో నిప్పు డున్నపుస్తకములు మాత్రమే కాక యీపనిముగియులోపలఁ జేయఁబడు నూతనపుస్తకములును జేరియుండును. పూర్తిగా ముద్రింపఁబడిన తరువాత నీసంపుటముల వెల ముప్పదిరూపాయ లుండును. ఈదళమైనకాగితములతో వేయఁబడు ప్రతులుగాక పలుచనికాగితములతో సహితము వేఱుగా సంపుటములు వేయఁబడుచున్నవి. ఇప్పు డొక్కసారిగా పదునేనురూపాయల నిచ్చువారికి పలుచని కాగితములమీఁద ముద్రింపఁబడి కాలికోగుడ్డతో బైండుచేయఁబడిన యీసంపుటము లన్నియు నియ్యఁబడును. పూర్ణముగా ముద్రింపఁబడినతరువాత నీసంపుటముల వెల యిరువదిరూపాయ లుండును. టపాకర్చులను పుస్తకములను గొనువారే భరింపవలయును. ఈప్రకారముగా ముందుగా సొమ్మిచ్చు భాషాభిమానులు తాము లాభమును బొందుటయే కాక నాకును సహాయముచేసినవా రగుదురు. కాఁబట్టి దేశాభిమానమాననీయులగు మహానీయు లందఱును నాకీవిధముగా తోడ్పడుదురని వారిని వినయపూర్వకముగాఁ బ్రార్థించుచున్నాను. ఇప్పుడు విడివిడిగానున్న పుస్తకముల నన్నిటి నొక్కసారిగా మొత్తముగాఁ గొనువారి కించుకూలిగాక పదునేనురూపాయలకే యన్నిపుస్తకములు నియ్యఁబడును. నాచే రచియింపఁబడినవిగాక నాచే ముద్రింపఁబడి యీపట్టికలోఁ జేరియున్న యితరపుస్తకములనుగూడ నపేక్షించువా రిరువదియైదురూపాయలను బంపవలెను. పయిని వివరింపఁబడిన తక్కువవెలలకు పుస్తకములు ౧౮౯౯ వ సంవత్సరము జనేవరు నెల ముగియు లోపల సొమ్ము

పంపువారికిమాత్రమే యియ్యఁబడును. ఈవఱ కాగస్టునెల కడపటి వఱకుమాత్రమే సంపుటములను తక్కువవెలల కిచ్చుట కేర్పాటు చేయఁబడినను, కొందఱు ఆ కాలములోపలఁ దమకుఁ బ్రకటనపత్రికలే చేరలేదనియు గడువు హెచ్చింపవలయుననియుఁ గోరుచున్నందున జనేవరునెల కడవఱకును కాలము పెంపుచేయఁబడినది. అప్పటికించుమించుగా నేనూఱేసి పుటలుగలయాఱు వాల్యూములు సిద్ధమగును. ఇప్పుడయినసంపుటములు విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఒక్కొక్క వాల్యూము సిద్ధము కాఁగానే చందాదారుల కెప్పటికప్పుడా వాల్యూము పంపఁబడుచుండును. ఇష్టమున్నవారు ముందుగాఁ దెలిపినచో నయినవాల్యూములను (V.P.P.) వాల్యూ పేయేబిలుగాఁ బంపి సొమ్ము వసూలు చేయఁబడును. ఇందలి విడిపుస్తకములలో పెద్దవాని నొకటి రెంటి మూఁటినిగాని, చిన్నపుస్తకములను పెక్కింటినిగాని, చేర్చి కాలికోగుడ్డతో బైండుచేయించి పంపఁగోరెడుపక్షమున నాలుగేసి యణా లధికముగాఁ బంపవలయును.

పుస్తకములను గోరువారు చెన్నపట్టణము, పరశువాకము, ఆదియప్ప మొదలివీధి ౪ నెం. గృహమునస్థాపింపఁబడియున్న శ్రీ చింతామణి ముద్రాక్షరశాల మేనేజరుగారికి వ్రాసి పుస్తకములను దెప్పించుకొనవలెను.

రు ౧-౮-౦ లోపు వెలగల పుస్తకములు కోరువారు వీ.పీ. గాఁ గోరక టపాబిళ్లలను బంపుట మంచిది.

20, వెల్లాలవీధి,
పరశువాకము, చెన్నపురి.
౫ జనేవరు ౧౮౯౯ వ సం.

ఇట్లు,
విన్నవించువిధేయుఁడు,
కందుకూరి-వీరేశలింగము.

శ్రీచింతామణీ ముద్రాక్షరశాలలో వెలకుదొరకు పుస్తకములు.

రావుబహదూరు కందుకూరి-వీరేశలింగముగారిచే రచియింపఁబడినవి.

మొదటి సంపుటము.—VOL. I.

రు. 3-0-0.] ప్రహసనములు. [రు. 2-8-0.

(అంచెకూలితో)	రు.	అ.	పై.
౧. అపూర్వబ్రహ్మచర్య ప్రహసనము.	౦	౨	౬
౨. విచిత్రవివాహ ప్రహసనము.	౦	౨	౬
౩. మహాబధిర ప్రహసనము.	౦	౨	౬
౪. పునర్మరణ ప్రహసనము.	౦	౨	౬
౫. బలాత్కార గానవినోద ప్రహసనము. ...	౦	౨	౬
౬. కలహప్రియా ప్రహసనము.	౦	౨	౬
౭. మహామహోపాధ్యాయ ప్రహసనము.	౦	౨	౬
౮. యోగనిద్రా ప్రహసనము. ...	౦	౨	౬
౯. మహానంధక ప్రహసనము.	౦	౨	౬
౧౦. అసహాయశూర ప్రహసనము.	౦	౨	౬
౧౧. కలిపురుష శనైశ్చరవిలాసము.	౦	౨	౦
౧౨. వేశ్యాప్రియ ప్రహసనము.	౦	౩	౬
౧౩. కౌతుకవర్ధని- (హాస్యప్రధానమయిన చిన్ననాటకము). ...	౦	౨	౬
౧౪. వినోదతరంగిణి	౦	౨	౦
౧౫. హాస్యసంజీవని, మొదటిభాగము.	౦	౪	౬
౧౬. హాస్యసంజీవని. రెండవభాగము	౦	౪	౬
౧౭. హాస్యసంజీవని, మూడవభాగము...	౦	౪	౬

రెండవ సంపుటము.—VOL. II.

రు. 3-0-0.] నాటకములు. [రు. 2-8-0.

౧౮. బ్రాహ్మవివాహము.	౦	౩	౬
౧౯. వ్యవహారధర్మబోధిని.	౦	౩	౬
౨౦. తిర్యగ్విద్వన్మహాసభ, మూషకాసురవిజయము-బొమ్మలతోనున్నది	౦	౨	౬
౨౧. మహారణ్యపురాధిపత్యము-(బొమ్మలతోనున్నది). ..	౦	౩	౬
౨౨. ప్రహ్లాదనాటకము-(భక్తిప్రధానమైన వచనరూప నాటకము)	౦	౪	౬
౨౩. సత్యహరిశ్చంద్రనాటకము.	౦	౮	౬
౨౪. దక్షిణగోగ్రహణ నాటకము.	౦	౬	౬
౨౫. వివేకదీపిక-(స్త్రీపునర్వివాహనాటకము మొదటిమూడంకములు.)	౦	౪	౬

మూడవ సంపుటము.—VOL. III.

రు. 3-8-0.] భాషాంతరీకృత నాటకములు. [రు. 3-0-0.

౨౬. చమత్కారరత్నావళి నాటకము.	౦	౪	౬
౨౭. రాగమంజరి-(ఇంగ్లీషుననుసరించి తెలిఁగింపఁబడిన నాటకము)	౦	౮	౬
౨౮. కళ్యాణకల్పవల్లి-(96 పుటలుగల మిక్కిలిరమ్యమైన నాటకము)	౦	౮	౬
౨౯. అభిజ్ఞాన శాకుంతలము-(కాళిదాసుని నాటకమునకు తెలుఁగు)	౦	౧౩	౦
౩౦. రత్నావళి (శ్రీహర్ష దేవవిరచిత సంస్కృత నాటకమునకు తెలుఁగు)	౦	౬	౬
౩౧. మాళవికాగ్నిమిత్రము-(కాళిదాసప్రణీత నాటకమునకు తెలుఁగు)	౦	౬	౬
౩౨. ప్రబోధచంద్రోదయము-(కృష్ణమిశ్రుని నాటకమునకు తెలుఁగు)	౦	౮	౬
౩౩. వెనీసువర్తక చరిత్రము (ద్విపద ప్రథమ ద్వితీయాంకములు)	౧	౪	౬

నాల్గవ సంపుటము.—VOL. IV.

రు. 3-0-0.] వచనప్రబంధములు, పద్యకావ్యములు. [రు. 2-8-0.

౩౪. సత్యరాజాపూర్వ దేశయాత్రలు మొదటిభాగము.	౦	౬	౬
౩౫. సత్యరాజాపూర్వ దేశయాత్రలు రెండవభాగము.	౦	౬	౬
౩౬. రాజశేఖర చరిత్రము.	౧	౨	౦
౩౭. శుద్ధాంధ్రనిరోష్ఠ్య నిర్వచన నైషధము (అచ్చ తెలుఁగు)	౦	౪	౬
౩౮. రసికజనమనోరంజనము- (అచ్చ తెలుఁగు శృంగారప్రబంధము.)	౦	౬	౬
౩౯. శుద్ధాంధ్ర భారతసంగ్రహము.	౦	౬	౬
౪౦. అభాగ్యోపాఖ్యానము-(పద్యరూపమునమున్న హాస్యప్రబంధము)	౦	౨	౦
౪౧. పథిక విలాసము.	౦	౪	౬
౪౨. జాన్ గిల్పిన్ తేటగీతములు.	౦	౧	౬
౪౩. నీతిదీపిక-(బాలురనిమిత్తము చేయఁబడిన నీతిపద్యముల పుస్తకము)	౦	౨	౬

అయిదవ సంపుటము.—VOL. V.

రు. 3-8-0.] స్త్రీలకుపయోగించుకథలు. [రు. 3-0-0.

౪౪. సత్యవతీచరిత్ర-(స్త్రీలకావశ్యకమయినచరిత్ర)	౦	౪	౬
౪౫. చంద్రమతీచరిత్ర-(స్త్రీలకుపయుక్తమయిననీతిబోధక పుస్తకము)	౦	౪	౬
౪౬. సత్యసంజీవని-(స్త్రీలకుపయోగించెడు నీతిబోధకమయినకథ).	౦	౪	౬
౪౭. చమత్కార రత్నావళి.	౦	౨	౬
౪౮. సతీమణీ విజయము.	౦	౨	౦
౪౯. సుమిత్ర చరిత్రము.	౦	౨	౦
౫౦. రఘుదేవరాజీయము.	౦	౩	౦
౫౧. కురంగేశ్వరవర్తక చరిత్రము.	౦	౨	౬
౫౨. కళావతీ పరిణయము.	౦	౨	౬
౫౩. గయ్యాళిని సాదుచేయుట.	౦	౨	౬

౫౪. చిత్రకేతుచరిత్రము.	౦	౨	౦
౫౫. దానకేసరి విలాసము.	౦	౨	౬
౫౬. వైదర్భీ విలాసము.	౦	౨	౬
౫౭. భానుమతీ కళ్యాణము	౦	౨	౬
౫౮. సరసజన మనోభిరామము.	౦	౨	౬
౫౯. ధర్మకవచోపాఖ్యానము.	౦	౨	౬
౬౦. కుమారద్వయ విలాసము.	౦	౨	౬
౬౧. పద్మినీ ప్రభాకరము.	౦	౨	౬
౬౨ మాలతీమధుకరము.	౦	౨	౬

ఆఱవ సంపుటము.—VOL. VI.

రు. 3-8-0.] స్త్రీలకుపయోగించు పుస్తకములు. [రు. 3-0-0.

౬౩. శ్రీ విక్టోరియా మహారాజ్ఞిగారి చరిత్రము. ...	౦	౬	౬
౬౪. పత్నీహితసూచని.	౦	౬	౬
౬౫. సతీహిత బోధిని.	౦	౬	౬
౬౬. స్త్రీనీతిదీపిక-(బాలికలనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములు).	౦	౨	౬
౬౭. సత్యాద్రౌపదీ సంవాదము, మాతృపూజ, పితృపూజ. ...	౦	౧	౬
౬౮. నీతికథామంజరి-ప్రథమభాగము (పటములతో) ...	౦	౯	౦
౬౯. నీతికథామంజరి- ద్వితీయభాగము (పటములతో) ...	౦	౯	౦
౭౦. దేహారోగ్య ధర్మబోధిని-శరీరారోగ్యధర్మములబోధించుపుస్తకము.	౦	౪	౬

ఏడవ సంపుటము.—VOL. VII.

౭౧. జన్మాంతరము.	౦	౨	౬
౭౨. అతిబాల్య వివాహము.	౦	౨	౦
౭౩. విగ్రహారాధనము.	౦	౨	౦
౭౪. ఈశ్వరదత్త పుస్తకములు.	౦	౨	౦
౭౫. ఈశ్వరోపాసనము.	౦	౨	౬
౭౬. ప్రార్థన.	౦	౧	౬
౭౭. మానుషధర్మము.	౦	౨	౦
౭౮. విద్యార్థులధర్మములు.	౦	౨	౦
౭౯. మనుష్యజీవితముయొక్క పరమార్థము, దానినిపొందుమార్గము.	౦	౨	౬
౮౦. వైరాగ్యము.	౦	౨	౦
౮౧. విద్యాధురీణుల యర్హకృత్యములు.	౦	౨	౬
౮౨. వర్ణము.	౦	౨	౬
౮౩. హిందూమతములు.	౦	౧	౬
౮౪. స్వయంకృషి.	౦	౨	౬
౮౫. సకాయకష్టకర్మలు.	౦	౨	౦

౮౬. వేశ్యాకాంతల యుపన్యాసము	౦	౨	౦
౮౭. ఐకమత్యము.	౦	౧	౬
౮౮. దానములు.	౦	౧	౬
౮౯. స్త్రీపునర్వివాహచరిత్ర	౦	౨	౦
౯౦. స్త్రీపునర్వివాహవిషయకోపన్యాసము.	౦	౨	౬
౯౧. స్త్రీపునర్వివాహవిషయక ప్రథమవిజ్ఞాపనము. ...	౦	౨	౬
౯౨. స్త్రీపునర్వివాహవిషయక ద్వితీయవిజ్ఞాపనము. ...	౦	౨	౬
౯౩. స్త్రీపునర్వివాహ శాస్త్రసంగ్రహము.	౦	౩	౬
౯౪. స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమాన స్థితులు.	౦	౧	౬

ఎనిమిదవ సంపుటము.—VOL. VIII.

౯౫. దేశీయమహాసభయు దానియుద్దేశములును.	౦	౪	౬
౯౬. శంకరాచార్యులు.	౦	౧	౬
౯౭. బసవరాజు గవర్రాజుగారి జీవచరిత్రము.	౦	౨	౬
౯౮. జీసస్ చరిత్రము.			
౯౯. స్వదేశసంస్థాన చరిత్రాదులు.	౦	౬	౬
౧౦౦. విగ్రహతంత్ర విమర్శనము.			
౧౦౧. ఉపన్యాసమంజరి.	౦	౬	౬
౧౦౨. వివేకవర్ధని, మొదటిభాగము.	౦	౬	౬
౧౦౩. వివేకవర్ధని, రెండవభాగము.	౦	౬	౬
౧౦౪. వివేకవర్ధని, మూడవభాగము.	౦	౯	౦

తొమ్మిదవ సంపుటము.—VOL. IX.

౧౦౫. శారీరశాస్త్రసంగ్రహము పటములతోనున్నది.	౧	౨	౦
౧౦౬. జ్యోతిశ్శాస్త్రసంగ్రహము. ,, ,, ...	౧	౨	౦
౧౦౭. జంతుస్వభావచరిత్రము. ,, ,, ...	౦	౧౧	౦
౧౦౮. సంగ్రహవ్యాకరణము.	౦	౫	౬
౧౦౯. కావ్యసంగ్రహము.	౦	౨	౦
౧౧౦. నీతిచంద్రిక విగ్రహము.	౦	౧౨	౬
౧౧౧. నీతిచంద్రిక సంధి.	౦	౬	౬
౧౧౨. ఆంధ్రోతర్క సంగ్రహము.	౦	౧	౬

పదియవ సంపుటము.—VOL. X.

౧౧౩. ఆంధ్రకవులచరిత్రము, మొదటిభాగము-౧౫౦ పుటలుగలది. ...	౧	౨	౦
౧౧౪. ఆంధ్రకవులచరిత్రము, ద్వితీయభాగము-౧౬౪ పుటలుగలది. ...	౧	౨	౦
౧౧౫. ఆంధ్రకవులచరిత్రము, తృతీయభాగము. ౨౧౬ పుటలుగలది	౧	౬	౦